

11,11,111

రుస్తుంబాదలో కొత్తపల్లి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని బుధవారం కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.11 లక్షల 11 వేల 111 రూపాయల నోట్లు ఉన్నాయి. ఈ అలంక రణలో 1 నుంచి రూ. 2 వేలు నోట్లు వరకు ఉన్నాయి. - నరసాపురం టౌన్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పశ్చిమగోదావరి

16

గురువారం 31 ఆగస్టు 2017



20 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నా..

20 సంవత్సరాలుగా కుక్కునూరులో వెల్డింగ్ పనిచేసుకుంటూ ఉంటున్నాను. సొంత ఇల్లు ఉంది. రేషన్, ఓటరు, ఆధార్ కార్డులు ఉన్నాయి. తొలి జాబితాలో పేరు ఉంది. ఇప్పుడు గల్లంతైంది.

- మహ్మద్ కరీమ్, కుక్కునూరు



పెళ్లికాకపోయినా.. పెళ్లయినట్టు చూపారు..

నాకు 19 ఏళ్లు నిండాయి. స్థానికంగానే ఉంటున్నా...లేనట్టు చూపారు. అలాగే నాకు పెళ్లయినట్టు చూపి జాబితాలో తిరస్కరించారు. దీంతో నాకు పరిహారం అందకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. నా లాంటి వాళ్లు చాలా మంది ఉన్నారు..

- దాసరి సంధ్య, కుక్కునూరు

అన్ని అర్హతలున్నా.. పేరు తొలగించేశారు..

నా భర్త విడిచిపెట్టడంతో 20 ఏళ్లగా ముత్యాలంపాడు గ్రామంలోనే ఉంటూ కూలి పనులకు వెళుతూ బతుకుతున్నా. జాబితాలో పేరు రాలేదు. ఈ రోజు కెఆర్‌పురం వెళ్లి మళ్లీ దరఖాస్తు చేసుకున్నా..అన్ని అర్హతలున్నా పేరు తొలగించారు.

- పిడిగాల సుధ, ముత్యాలంపాడు



ఎందుకీ గందరగోళం

- తప్పులతడకకు బాధ్యులెవరు
- ఉన్నది లేనట్టుగా ఎలా చూపారు
- పరిహారం చివరిలోనూ ఇలాంటి పొరపాట్లే
- అర్హుల జాబితా నిగ్గు తేలాల్సిందే
- బజారున పడిన నిర్వాసిత కుటుంబాలు

పరిహారం జాబితాలో పేరు లేదని మనస్థాపం

గుండెపోటుతో వివాహిత మృతి ▪15లో



కుక్కునూరులో బుధవారం రోడ్డెక్కిన రాజీవ్‌నగర్ వాసులు

పరిహార..ఆగ్రహం ▪16లో

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పోలవరం భూసేకరణ కింద వందల కోట్లు చెల్లింపు. రికార్డు సమయంలో భూసేకరణ. తప్పొప్పులు దొర్లినా వెంటనే సర్దుబాటు. నిర్వాసితులకు సంతృప్తి కలిగేలా చర్యలు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసితులను గుర్తించడంలో క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పటడుగులు వేశారు. ఇప్పుడు అదికాస్తా ముంపు మండలాల్లో వివాదంగా ముంచుకొచ్చింది. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో భూసేకరణ, పరిహారం చెల్లింపు విషయంలో మొదటి నుంచి నిక్కచ్చిగానే వ్యవహరిస్తూ వచ్చారు. కాని క్షేత్ర స్థాయిలో నిర్లక్ష్యం కాస్తా ఇప్పుడు ప్రభుత్వానికే సవాల్‌గా మారేలా చేసింది. కుటుంబ సభ్యులను గుర్తించడం, ఎవరెవరు ఎక్కడ ఉంటున్నారో నిగ్గు తేల్చడం, వివాహితులు,

▪ మిగతా 15వ పేజీలో..



సరదాగా : వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలో “సంకల్ప సిద్ధి” కార్యక్రమంలో భాగంగా బుధవారం ట్రాక్టర్‌పై మంత్రులు , ఎంపీ, ఎమ్మెల్యేలు

రైతుల అవసరాలకు ఎన్ని కోట్లయినా వెచ్చిస్తాం

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకట్రామన్నగూడెంలో “సంకల్ప సిద్ధి” కార్యక్రమం

▪ మధ్య పేజీల్లో..



మళ్లీ హైవే చెంతకు..

జాతీయ రహదారుల పక్కనే మద్యం దుకాణాలు

ప్రభుత్వ ఉత్తర్వులు

పట్టణ ప్రాంతాల్లోనే అనుమతి ▪ 7లో...

నీటి విడుదల

ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు	
బుధవారం నాటి వివరాలు..	క్యూసెక్కుల్లో..
పశ్చిమ డెల్టాకు	5000
సెంట్రల్ డెల్టాకు	2300
తూర్పు డెల్టాకు	3600
సముద్రంలోకి విడుదల చేసిన నీరు :	
రెండు లక్షల 59వేల 932 క్యూసెక్కులు	

పశ్చిమ డెల్టాలోని ప్రధాన కాల్వలు	
	క్యూసెక్కుల్లో..
జీఎన్వీ కెనాల్‌కు	653
నరసాపురం కెనాల్‌కు	1567
ఉండి కెనాల్‌కు	1408
ఏలూరు కెనాల్‌కు	820
అత్తిలి కెనాల్‌కు	299

ప్రాజెక్టు సమాచారం



- నిడదవోలు

8,150 క్యూసెక్కుల విడుదల

పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి బుధవారం 8,150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తం 24 పంపుల ద్వారా నీరు విడుదల చేయాల్సి ఉన్నా సాంకేతిక సమస్య కారణంగా ఒక పంపు నిలిచిపోయింది. దాంతో 23 పంపుల ద్వారా గోదావరి నీటిని కుడి కాల్వల్లోకి ఎత్తిపోస్తున్నారు.

- పోలవరం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

అందుబాటులో దూర విద్య..

ఏపీవోఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పుష్పావతి



అందరికీ అందుబాటులో విద్య.. లక్ష్యంతో దూరవిద్యా విధానంలో టెన్త్,ఇంటర్ విద్యార్హతలు సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఏపీవోఎస్‌ఎస్)అనువుగా ఉంటోంది. ఎటువంటి విద్యార్హతలు లేని వారికి, పాఠశాల విద్యను మధ్యలో నిలిపి వేసిన డ్రాపవుట్స్‌కు కనీస నిర్ణీత వయస్సు ఆధారంగా ఓపెన్ స్కూల్స్ విద్యావిధానం అండగా నిలుస్తోంది. వీరితో పాటు ఉద్యోగాల్లో పదోన్నతులకు వ్యాపారులకు, గృహిణులకు వారివారి దినచర్యలకు ఆటంకం లేకుండా విద్య, ఉద్యోగ, పదోన్నతి ప్రయోజనాలు పొందేందుకు భరోసా ఇస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఓపెన్‌స్కూల్స్ టెన్త్, ఇంటర్‌లో 2017-18 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయి. మరోవైపు ఇప్పటికే దూరవిద్య పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు సెప్టెంబరు 20 నుంచి సప్లిమెంటరీ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో దూరవిద్య ప్రవేశాలు, సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లపై ఏపీవోఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పుష్పావతి తెలిపిన ముఖ్యాంశాలు..

దూరవిద్య టెన్త్, ఇంటర్ ప్రవేశాల పురోగతి ఎలా ఉంది?

పదోతరగతి ప్రవేశాలకు ఇప్పటి వరకు 415 మంది, ఇంటర్ ప్రవేశాలకు 746 మంది అభ్యాసకులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్నారు. అపరాధ రుసుం లేకుండా గురువారం వరకు, అపరాధ రుసుంతో సెప్టెంబరు 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉంది.

కాంటాక్ట్ క్లాసులు వివరాలు ఏమిటి?

వారాంతపు తరగతులు జిల్లాలో 84 అక్రిడిటేషన్(ఏఐ) సెంటర్లలో జరుగుతాయి. సెప్టెంబరు 3 నుంచి ఈ తరగతులు ఉంటాయి. శని, ఆదివారాలు, పండుగ సెలవుదినాల్లో మాత్రమే తరగతులు ఉంటాయి. పర్సనల్ కాంటాక్ట్ ప్రోగ్రామ్(పీసీపీ) కింద 30వారాంతపు తరగతులు (థియరీ) జరుగుతాయి. వీటిలో 24 తరగతులకు అభ్యాసకులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. ప్రాక్టికల్స్‌కు సంబంధించి 48 తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది.

వారాంతపు తరగతులు ఎవరు నిర్వహిస్తారు?

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఏఐ సెంటర్లలో సంబంధిత పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న ఏఐ సెంటర్లలో ప్రైవేటు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధిస్తారు.

సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయా?

సెప్టెంబరు 20 నుంచి అక్టోబరు 3వ తేదీ వరకు దూరవిద్య టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ థియరీ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి. అక్టోబరు 4 నుంచి 6వ తేదీ వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు బ్యాచ్‌ల వారీగా నిర్వహిస్తారు.ఈ పరీక్షలు భీమవరం, జంగారెడ్డిగూడెం, ఏలూరు, తాడేపల్లిగూడెంలలో ఏర్పాటు చేసిన 19 పరీక్షా కేంద్రాల్లో జరుగుతాయి.

సప్లిమెంటరీ పరీక్షలకు ఎంతమంది హాజరవుతున్నారు?

ఇంటర్ పరీక్షలకు 2477 మంది, టెన్త్ పరీక్షలకు 2490 మంది అభ్యాసకులు హాజరవుతున్నారు.

- ఏలూరు అర్బన్

రేపే విజయవాడలో మిలీనియం మార్చ్

ఏలూరు అర్బన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని నిలిపివేసే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు, కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జేఏసీ)జిల్లా చైర్మన్ ఆర్ఎస్ హరనాథ్, కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జరిగిన జేఏసీ కార్యవర్గ సమావేశంలో వారిరువురు మాట్లాడుతూ 2004 సెప్టెంబరు ఒకటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా అమలు చేస్తున్న సీపీఎస్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలు దుర్భరమయ్యాయన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబరు ఒకటిన విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నుంచి ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే మిలీనియం మార్చ్‌కు జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

నిజంగా కష్టపడేవారు అవార్డుల కోసం వెంపర్లాడరు.. అలా అని అటువంటి వారికి గుర్తింపునివ్వకపోతే కష్టానికి ఫలితమూ ఉండదు.. ఇప్పుడు కలెక్టర్ ఈ విషయంపైనే దృష్టిపెట్టారు.. ఇచ్చిన అవార్డుకు గౌరవం దక్కాలంటే నిజంగా కష్టపడే వారినే గుర్తించాలి.. వారినే అవార్డులతో సత్కరించాలి.. ఏటా 80,90 మందికి అవార్డులు ఇచ్చే కంటే నిజంగా సేవలందించే 30 మందిని గుర్తించడం మంచిదని కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు.. రాజకీయ ఒత్తిళ్లు, సిఫారస్సులకు చెక్ చెప్పి ఉత్తమ సేవకులకు అవార్డు ఇవ్వాలనే నిర్ణయం సర్వత్రా హర్షణీయమే..

- ఏలూరు అర్బన్

ప్రక్షాళన!



ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ పురస్కారాలు
ఉత్తముల ఎంపికలో పారదర్శకతకు కలెక్టర్ సంచలన నిర్ణయం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఎంపిక ప్రక్రి య స్వరూప స్వభావాలు ఏడాది పూర్తిగా మారిపోనున్నాయి. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, ప్రధానోపాధ్యాయులు.. తదితర కేటగిరిల వారీగా ప్రతి ఏటా ఇచ్చే ఉత్తమ పురస్కారాలను ఈ దఫా కేడర్లతో నిమిత్తం లేకుండా భారీగా కుదించారు. ఈ మేరకు అవార్డుల ఎంపిక ప్రక్రియను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ కలెక్టర్ కె.భాస్కర్ బుధవారం నిర్ణయం తీసుకుని జిల్లా విద్యాశాఖకు తెలియజేశారు. దీంతో అన్ని కేడర్ల నుంచి డివిజన్‌కు ఆరుగురు టీచర్లకు మాత్రమే అవార్డులు ఇచ్చేలా శుక్రవారం నాటికల్లా ప్రతిపాదనలు పంపాలని విద్యాశాఖ మౌఖిక ఆదేశాలను డీవైఈవోలకు జారీచేసింది. తాజా నిర్ణయం ప్రకారం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న టీచర్లను కూడా అవార్డులకు ఎంపిక చేస్తారు. ఆ ప్రకారం డివిజన్‌కు ఆరుచొప్పున ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు చెరిసగం పురస్కారాలు (మూడేసి చొప్పున) లభించనున్నాయి. ఈ నేపథ్యంలో మొత్తం 30 మంది మాత్రమే జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలకు ఎంపిక కానున్నారు.

తొలిసారిగా సంస్కరణలు..

మండలానికి ఒక ఎస్‌జీటీ, డివిజన్‌కు ఆరుగురు స్కూల్ అసిస్టెంట్‌లు చొప్పున మొత్తం సుమారు 85-90 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఏటా ఉత్తమ పురస్కారాలు అందజేయడం జిల్లాలో సాంప్రదాయంగా వస్తోంది. వీరుగాక పలువురు విద్యాధికారులకు కూడా అవార్డులు లభించాయి. ఇదిలా ఉండగా అవార్డులకు టీచర్ల ఎంపికలో మార్గదర్శకాలు పాటించకపోవడం, పైరవీలు, రికమండేషన్‌లు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నిజాయితీగా స్కూలు, విద్యా భివృద్ధికి కష్టపడి పనిచేసే పలువురు టీచర్లు అవార్డుల కోసం వెంపర్లాడడంగాని, కనీసం దరఖాస్తు చేసుకోవడంగాని లేదన్న విషయాలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చింది. ఇటువంటి ఉపాధ్యాయులు పురస్కారాలకు దూరంగా ఉండిపోతుండగా, మరికొందరు మాత్రం రాజకీయ ఒత్తిళ్లు, పేపర్ కటింగ్‌లతోనే ఉత్తమ టీచర్లుగా గుర్తింపు పొందుతున్నారు. ఈ దుస్థితికి చెక్‌పెట్టే దిశగా కలెక్టర్ కె.భాస్కర్ తీసుకున్న నిర్ణయం శుభపరిణామమని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్న ప్రైవేటు పాఠశాలల టీచర్లకు కూడా ఉత్తమ పురస్కారాలు అందజేయాలన్న కలెక్టర్ నిర్ణయం ఆహ్వానించదగ్గ పరిణామమని పలువురి భావన.

ఎంపికకు 11 పాయింట్ల ఫార్ములా..

ఉద్యోగ విధులకు 98 శాతం హాజరు, స్థానికంగానే నివాసం ఉండడం, తదితర 11 పాయింట్ల ఫార్ములాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు మార్గదర్శకాలుగా కలెక్టర్ నిర్ణయించారు. దీనికి అనుగుణంగానే క్షేత్రస్థాయి నుంచి ప్రతిపాదనలు స్వీకరించి వాటిని పరిశీలించడానికి ఒక కమిటీని నియమించనున్నారు. ప్రతిపాదనలపై ఆయా ప్రాధాన్యతా అంశాల్లో మార్కులు వేసి ఈ కమిటీ సిఫార్సులు చేస్తుంది. ముఖ్యంగా ఉద్యోగి హాజరు, స్థానికంగా నివాసం ఉండటం వంటి అంశాలపై కలెక్టర్ నేరుగానే దృష్టిపెట్టే అవకాశం ఉంది. కమిటీ సిఫార్సులపై కలెక్టర్ మరో దఫా తన నెట్‌వర్క్ ద్వారా పరిశీలన చేయిస్తారు.. కలెక్టర్ ఇచ్చిన మార్గదర్శకాలకు భిన్నంగా ఎంపికలున్నట్టు రుజువైతే సంబంధిత కమిటీ బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగనుందని ఈ నిర్ణయంతో అర్థమవుతోంది..

తొమ్మిది మంది ఎస్‌ఐలకు
తాత్కాలిక పోస్టింగ్‌లు

ఏలూరు క్రైం :జిల్లాలో వీఆర్‌లో ఉన్న తొమ్మిది మంది ఎస్‌ఐలకు తాత్కాలిక ఎటాచ్‌మెంట్ పోస్టింగ్‌లు ఇస్తూ జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్‌ఐ ఎస్.సత్యసాయిని భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు, వీఆర్ ఎస్‌ఐ కె.రామకృష్ణను దేవరపల్లి పోలీస్ స్టేషన్‌కు, వీఆర్ ఎస్‌ఐ ఆర్.సత్యనారాయణను జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు.ఎస్‌ఐ ఎం.డి. రిజ్వాన్‌ను డీసీఆర్‌బీకి, ఎస్‌ఐ హెచ్.రెహ్మాన్‌ను పాలకొల్లు టౌన్‌కు, ఎస్‌ఐ ఆర్.వి.రమణను ఏలూరు సీసీఎస్‌కు, ఎస్‌ఐ జి.ప్రభువరంను తణుకు టౌన్‌కు పోస్టింగ్ ఇచ్చారు. ఎస్‌ఐ డి.దానమ్మను ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌కు, ఎస్‌ఐ కె.నరసింహమూర్తిని ఏలూరు త్రీటౌన్‌కు రెండో ఎస్‌ఐగా తాత్కాలికంగా పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నానాజీకి ఉత్తమ అవార్డు



ఏలూరు క్రైం : రైల్వే శాఖ ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాల్లో ఏలూరు రైల్వే స్టేషన్ చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ మామిళ్ళపల్లి నానాజీ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డును బుధవారం సికింద్రాబాదులోని రైల్వే శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జాన్ థామస్ నుంచి నానాజీ అందుకున్నారు. రైల్వే శాఖ నిర్వహించిన స్వ చ్ఛత పక్వాడ కార్యక్రమాల్లో భాగంగా రైల్వే స్టేషన్లలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించినందుకు నానాజీకి అవార్డు వచ్చింది.. అవార్డు కింద ప్రశంసా పత్రం, నగదు పురస్కారాన్ని ఆయనకు అందించారు. నానాజీ గతంలో కూడా అనేక అవార్డులు, రివార్డులను అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.

ఆశ కార్యకర్తలకు 6 వేలు ఇవ్వాలి

ఏలూరు టూటౌన్ : ఆశ కార్యకర్తలకు నెలకు ఆరు వేల రూపాయల వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు టి.సుభాషిణి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 5, 6, 7 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టనున్నామని సీఐటీయూ నాయకులు పి.కిషోర్, కోశాధికారి వి. సాయిబాబు తెలిపారు. రాష్ట్రంలో 60 వేల మంది ఆశ కార్యకర్తల చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. కేరళలో రూ.7 వేల 500, తెలంగాణలో రూ.ఆరు వేలు జీతాలు ఇస్తున్నారన్నారు.సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆశ కార్యకర్తలు కోరారు. కార్యక్రమంలో గీతాభవాని, లోకేశ్వరి, దుర్గ, సాయిబాబు పాల్గొన్నారు.

నీటి సంరక్షణలో అధికారుల అలసత్వం : కలెక్టర్ ఆగ్రహం




జల సంరక్షణ, ఎన్‌టిఆర్ జలసిరిపై సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

ఏలూరు రూరల్: జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయని, అధికారుల అలసత్వమే కారణమని కలెక్టర్ కె.భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో బుధవారం ఎన్‌టిఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-చెట్టు కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు వర్షపునీటి పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కాల్వలు పూడికతీత, చెక్‌డ్యాంల నిర్మాణం, పంట కుంటలు, తదితర కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో ప్రగతి అనుకున్నంత స్థాయిలో లేదన్నారు. భూగర్భ జలాల స్థాయి తక్కువగా ఉందని, నీటి సంరక్షణపై అధికారుల తీరే కారణమన్నారు. నీటి సంరక్షణ చర్యల్లో అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయకపోవడం వలనే ఇతర జిల్లాలతో పోలిస్తే దిగువన ఉండడం శోచనీయమన్నారు. జల వనరుల శాఖ ద్వారా జరిగిన పనులు సున్న అని, అధికారుల పనితీరుకు ఇటువంటి ప్రగతే నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. ఇకనైనా అధికారులు తమ పనితీరును మార్చుకోవాలన్నారు.

డివైడర్‌పై మొక్కలు పెంచాలి

జిల్లాలోని జాతీయ రహదారి డివైడర్‌పై హనుమాన్‌జంక్షన్ నుం,ఇ రావులపాలెం వరకు మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ భాస్కర్ డ్వామా అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిపై ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కారణంగా ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. డివైడర్‌పై మొక్కలు నాటడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చన్నారు. విజయవాడ నుంచి గన్నవరం వరకు డివైడర్, రహదారికి ఇరువైపులా ఏవిధంగా మొక్కలు నాటారో అదేవిధంగా నాటాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ వెంకటరమణ, ట్రాన్స్‌కో, ఇరిగేషన్ ఎస్‌ఈలు సత్యనారాయణరెడ్డి, ఇ.శ్రీనివాస్, అటవీశాఖ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు

సంక్షోభంలో గీత వృత్తి

ఏలూరు టూటౌన్: గీత కార్మిక వ్యతిరేక విధానాల వలన సంప్రదాయ కల్లుగీత వృత్తిని ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి ఆరోపించారు. యూటీఎఫ్ భవనంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిందని విమర్శించారు. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న గీత వృత్తిని మద్యం ఆదాయానికి ఆటంకంగా ఉందని ఉద్దేశ్యపూర్వకంగానే సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను మద్యం మత్తులో ఊగిస్తూ కార్పొరేట్ కంపెనీల లిక్కర్ సిండికేట్ల సేవలో ప్రభుత్వం తరిస్తుందని ఎద్దేవా చేశారు. మద్యం ఆదాయం కోసం వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన గీత వృత్తిని ధ్వంసం చేస్తుంటే చేతులు ముడుచుకు కూర్చోబోమని హెచ్చరించారు. మూడేళ్ల పాలనలో గీత కార్మికులు ఎంతో అసంతృప్తితో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత వృత్తిదారులు ఉపాధి లేక పట్టణాలకు వలస పోతున్నారన్నారు. తక్షణ మే గీత వృత్తిపై అధ్యయన కమిషన్ వేయాలన్నారు. గీత కార్మికులకు ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ వద్ద గీతగర్జన నిర్వహిస్తామని, విజయవంతం చేయాలని కోరారు.



బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలతకు వినతిపత్రం ఇస్తున్న రజక సంఘం నాయకులు

రజకుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు రూరల్: రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలతకు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య మాట్లాడుతూ జిల్లాలో రజకులు గ్రూపు రుణాలకు సుమారు 250 సొసైటీలు చేసుకుని సంవత్సరాలు గడుపుతున్నా బ్యాంకు అనుమతి పత్రాలు ఇవ్వడంలేదని ఆమె దృష్టికి తీసుకువెళ్ళారు. సుమారు మూడు, నాలుగేళ్ల క్రితం రజకుల విశ్రాంతి భవనాలకు దరఖాస్తు చేసుకున్న గ్రామాలకు నిధులు మంజూరుకాలేదని తెలిపారు. విశ్రాంతి భవనాల నిర్మాణానికి రూ.5.4లక్షల ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని ఆమె హామీ ఇచ్చారు. ఈడీని కలిసినవారిలో కె.నాగన్న, తూటిగుంట దుర్గారావు, టి.రాము, పొన్నాడ సత్యనారాయణ, వేములపూడి నాగరాజు, వి.శ్రీహరిరావు ఉన్నారు.

జిల్లాలో ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

ఏలూరు క్రైం: జిల్లాలో ఎక్సైజ్‌శాఖ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్టు చేశారు. బెల్టు షాపులను నిర్మూలించడానికి ఇప్పటికే మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీలు కూడా సమాచారం సేకరించడానికి ఏర్పాటు చేశారు. బుధవారం అందుకున్న సమాచారంతో ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కూచింపూడి గ్రామానికి చెందిన ఈడా వీరమ్మ, ఏలూరుకు చెందిన గుజ్జుల రామదాసు, బండారు సత్యనారాయణ, బండారు నాగేంద్రబాబు, సత్రంపాడుకు చెందిన మిట్టా ప్రసాద్‌బాబు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా వారిని అరెస్టు చేసి 96 మద్యం బాటిళ్ళు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఇసుక మాఫియాపై ఉక్కుపాదం

ఏలూరు సిటీ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వం నిర్ణయించిన రువాణా చార్జీలు కంటే తమ ఇష్టంవచ్చినట్లు రేట్లకు ఇసుక అమ్మకాలు జరిపే ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని భూగర్భగనులు, పోలీస్ అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఇసుక విధానంపై అధికారులతో కలెక్టర్ భాస్కర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారా కాకుకూడదనే ఉద్దేశ్యంతో ఇసుకను ఉచితం చేసి ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిందని, అయితే కొందరు స్వార్థపరులు ఇసుకరీచ్‌లను తమ ఆధీనంలోకి తీసుకుని సామాన్య ప్రజలకు ఇసుక అందనంత ధరలకు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకంటే అధిక ధరలకు విక్రయిస్తోందదని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయమై తీవ్రస్థాయిలో పరిగణించి ఇసుక అక్రమరవాణా, అధికధరలకు అమ్మకాలను నిరోధించాలని నిర్ణయించిందని కలెక్టర్ చెప్పారు. ఏలూరు, పరిసర ప్రాంతాలలో ఇసుకను అమ్మేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో మైన్స్ ఏడి సి.మోహనరావు, ఏజి జి.కృష్ణవర్తి, నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, ఏలూరు ఆర్‌డివో జి.చక్రధరరావు, కొవ్వూరు ఆర్‌డివో శ్రీనివాసరావు, ఉపరవాణా కమిషనరు సత్యనారాయణవర్తి, జిల్లాలోని డిఎస్పీలు, మున్సిపల్ కమిషనర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

జిల్లా అధ్యక్షురాలు జి.శ్యామల

ఏలూరు ఫైర్‌స్టేషన్: సాంఘిక సంక్షేమశాఖలో నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు జి.శ్యామల డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్‌ను ఏలూరులో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులకు దసరా, వేసవి సెలవుల్లో కమాటి, కుక్, వాచ్‌మెన్‌లు డ్యూటీలు నిర్వహిస్తున్నారన్నారు. వీరికి సరెండర్ లీవ్‌లు మంజూరు చేయాలన్నారు. మూసివేసిన హాస్టల్‌ను తెరిపించాలన్నారు. వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగులకు అర్హత గల వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అనంతం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో హెచ్.శ్రీనునాయక్, ఉపాధ్యక్షులు ఎ.సోమరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుదర్శనరావు, దాసి అనీల్, మెంటే షద్రక్, రాజశేఖర్, పి.ప్రకాష్, చిరంజీవి, బాపినీడు, విక్టర్‌బాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.



ప్రిన్సిపల్ సెక్రటరీ రావత్‌కు స్వాగతం పలుకుతున్న విప్ చింతమనేని

నాణ్యమైన సరుకులు అందించాలి

ప్రిన్సిపల్ సెక్రటరీ రావత్‌కు చింతమనేని వినతి

ఏలూరు ఫైర్‌స్టేషన్: వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన తాజా సరుకుల అందించాలని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్‌ఎస్.రావత్‌ను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన రావత్‌కు ప్రభాకర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని రావత్‌ను కోరారు. జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో హాస్టల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో నిత్యావసర సరుకులు అందచేసేందుకు పటిష్ట ప్రణాళికలను అమలు చేస్తున్నట్టు రావత్ చింతమనేనికి వివరించారు. కార్యక్రమంలో జెసి కోటేశ్వరరావు, సోషల్‌వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ రామారావు, అడిషినల్ జెసి ఎం.హెచ్.షరీఫ్ పాల్గొన్నారు.

పోషకాల సమతుల్యత పాటించాలి

ఏలూరు రూరల్: అనువైన సమయంలో ఎరువుల వినియోగంతో పోషకాల సమతుల్యత పాటించి సార్వా సాగులో అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి కె.కుసుమ అన్నారు. చాటపర్రులో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రైతులకు పది హెక్టార్లకు జింక్, తదితర ఎరువులను ఉచితంగా అందించారు. వరిలో జింక్‌లోపం సకాలంలో గుర్తించాలన్నారు. భూసార పరీక్షల్లో లక్ష్యాలు నిర్ణయించిన పోషక మోతాదులు సాధారణ సిఫార్సులకన్నా మేలైనవి, కచ్చితమైనవన్నారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏపీవోలు, ఎంపీవోలు, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఈ పనులు ఇంతేనా..

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అసంపూర్తి పనులు

ఏలూరు రూరల్: శనివారపుపేట సెంటర్ నుంచి ఏటిగట్టు వరకు నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. డ్రెయినేజీ నిర్మాణం నిమిత్తం రోడ్డుకిరువైపులా తవ్వారు. నెల రోజులు దాటినా కిలోమీటరు పనులు మాత్రమే కొనసాగాయి. దీనితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్టు పనులు నిర్వహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. శనివారపుపేట మీదుగా పినకడిమి, కొప్పాక మీదుగా నూజివీడు వరకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ పనులతో చుట్టూ తిరిగి వెళ్ళాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు కాల్వ కోసం మట్టి తవ్వారు. ప్రస్తుతం వర్షం కురిసి ఆ కాల్వలో నీరు చేరి రోడ్డుపైకి ప్రవహిస్తుంది. డ్రెయినేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



అసంపూర్తిగా తూరల ఏర్పాటు, ముందే తవ్విన గోతులు

విజయదశమి నాటికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుజ్జి

ఏలూరు రూరల్: ఏలూరులో అర్హులైన జర్నలిస్టులందరికీ దసరా కానుకగా ఇళ్ల స్థలాలు అందిస్తామని ఎమ్మెల్యే బడేటి బుజ్జి చెప్పారు. పవరుపేట క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. కనీసం గజం స్థలం కూడా లేక బాధపడుతున్న ప్రతీ జర్నలిస్టుకు సొంత సొమ్ముతో స్థలం కొనుగోలు చేసి అందించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. సొంత ఇల్లుకావాలని జర్నలిస్టులు కోరుతున్నారని, ప్రభుత్వపరంగా కాకుండా ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసి తక్కువ ధరకే జర్నలిస్టులకు పక్కా స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని తాను, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబుతో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. ఏలూరులోనే ప్రైవేటు భూమిని డీటీసీపీ లేఅవుట్ అప్రూవల్ చేయించి అర్హత గల ప్రతీ జర్నలిస్టుకు విజయదశమి పర్వదినం నాడు స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తామన్నారు. జర్నలిస్టులు సహకరించి ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా తనకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.మాణిక్యాలరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ఎన్.రాజు, నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

పవన్ అభిమానుల సేవా కార్యక్రమాలు

ఏలూరు రూరల్: జనసేన పార్టీ అధ్యక్షుడు, సినీ నటుడు పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బుధవారం తంగెళ్ళమూడి జెఎంజె పాఠశాల విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పవన్‌కళ్యాణ్ అభిమానుల సంఘం నాయకుడు కొప్పిశెట్టి వీరబాబు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆశయ సాధన కోసం అభిమానులు కృషి చేస్తున్నారన్నారు. నారా శేషు మాట్లాడుతూ ఉన్నత స్థితిలో ఉన్నవారు పేదలకు సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో శానం శ్రీరామకృష్ణ, సాగర్‌బాబు, బొత్స మధు, ఎం.దేవీ ప్రసాద్, దేవబత్తుల అరవింద్, మత్తే బాబి, సీసీ సత్యనారాయణ, నిమ్మల జ్యోతికుమార్, అభిమానులు పాల్గొన్నారు.

3 నుంచి వేంకటేశ్వరుడి పవిత్రోత్సవాలు

రామచంద్రరావుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో సెప్టెంబర్ 3 నుండి 6 వరకు జరిగే పవిత్రోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ శలా మాణిక్యాలరావు(రాజాబాబు) తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిళాంబి మారుతి శ్రీనివాస రామానుజాచార్యులు ధర్మకర్తల సమక్షంలో పవిత్రోత్సవాల కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. మాణిక్యాలరావు మాట్లాడుతూ పవిత్రోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 3న అంకురార్పణం, 4న సప్తవింశతి కలశాభిషేకం, 5న అష్టపంచాదశ కలశాభిషేకం, 6న 108 కలశాలతో కలశాభిషేకం, ఉత్సవ పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఈవో బీహెచ్‌వీఎస్ఎన్.కిషోర్‌కుమార్, ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాసరావు, ఉంగరాల వీర వెంకట సత్యనారాయణ, జంపా సూర్యనారాయణ, పోకూరి కిషన్, అర్చకులు కిళాంబి మారుతి శ్రీనివాస రామానుజాచార్యులు, భక్త బృందం పాల్గొన్నారు.

ఉద్యోగి స్వరం



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి

వీరవల్లి వెంకటేశ్వరరావు,
జిల్లా అధ్యక్షుడు, ఏపీసీపీఎస్ఈఏ

"ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి. ఈ సీపీఎస్ రద్దు చేసేవరకు పోరాటం చేస్తాం. ఉద్యోగుల సామాజిక భద్రత కల్పించే పెన్షన్ రద్దు చేయడం దురదృష్టకరం. సీపీఎస్‌పై నిరంతరం పోరాటం చేస్తాం. దీనిపై సెప్టెంబర్ 1న మిలియన్ మార్చ్ విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తాం. సీపీఎస్ వలన ఉద్యోగులకు జరిగే నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం."

● ఏలూరు రూరల్

శాంతి, సహనంతో మెలగాలి

మానవత శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న మానవత ప్రతినిధులు

ఏలూరు రూరల్: ప్రతీ ఒక్కరూ శాంతి, సహనంతో మెలగాలని మానవత సభ్యులు కోరారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ శాంతి ర్యాలీ నిర్వహించారు. వట్లూరు ఐటీఐ కళాశాల నుంచి సత్రంపాడు వరకు ర్యాలీ సాగింది. అనంతరం సత్రంపాడు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. విద్యార్థులతో శాంతి ప్రతిజ్ఞ చేయించారు. అధ్యక్షుడు యార్లగడ్డ రామకృష్ణప్రసాద్, సెక్రటరీ అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ దేశంలో శాంతి వర్ధిల్లాలంటే ప్రతీ ఒక్కరూ అహింస విడనాడి శాంతియుత మార్గంలో పయనించాలని కోరారు.

కార్యక్రమంలో ట్రెజరర్ కె.కె.నాగేశ్వరరావు, మానవత విద్యానిధి అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు, ఏలూరు రీజనల్ చైర్మన్ డి.భాస్కరరావు, సభ్యులు రత్నాకరరావు, వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, కృష్ణారావు, సింహాచలం, ఐటీఐ విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్టీపై విద్యార్థినులకు అవగాహన

ఏలూరు అర్బన్: ఒకే దేశం-ఒకే పన్ను లక్ష్యంతో గూడ్స్ అండ్ సర్వీస్‌ట్యాక్స్ (జీఎస్టీ)ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆడిటర్లు డీవీ.సుబ్బారావు, డి.రమణచైతన్య అన్నారు. సీఆర్ఆర్ మహిళా కళాశాలలో బుధవారం జీఎస్టీపై నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ ఇటీవల వరకు ఉన్న పన్ను విధానంలోని లోపాలను జీఎస్టీ ఏవిధంగా తొలగిస్తుందో వివరించారు. ప్రభుత్వానికి, ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు జీఎస్టీ ఉపకరిస్తుందన్నారు. జీఎస్టీ ఫలితాలు సాంకేతిక, సమాచార రంగాల అభివృద్ధితోనే ముడిపడి ఉంటాయన్నారు. కార్యక్రమంలో కొమ్మారెడ్డి రాంబాబు, చలసాని విశ్వనాథరావు, ప్రిన్సిపాల్ పి.శైలజ పాల్గొన్నారు.

ప్రభుత్వ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు రూరల్: ప్రభుత్వ రుణాలు పొందినవారు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం బుధవారం జరిగింది. 2017-18 సంవత్సరానికి రుణాలు అందజేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు మాణిక్యాలరావు అన్నారు. నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరుకావడంతో సమావేశ మందిరం కిక్కిరిసిపోయింది.



అన్న సమారాధన

ఏలూరు రూరల్: న్యూఅశోక్‌నగర్ శాతవాహననగర్ సెంటర్‌లో గ్రేట్ ఇండియా ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీగణపతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా బుధవారం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు టి.రాంబాబు, సెక్రటరి టి.అప్పారావు, జె.నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఫణీంద్రగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ గణపతి హోమం



లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్న పండితులు

ఏలూరు రూరల్: ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సత్రంపాడులో శ్రీలక్ష్మీగణపతి ఆలయం వద్ద నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీలక్ష్మీగణపతి హోమం బుధవారం నిర్వహించారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నగరంలో గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్ళి గణపతి విగ్రహాలను దర్శించుకుని పూజల్లో పాల్గొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు బుధవారం సాయంత్రం నిమజ్జనానికి తరలివెళ్ళాయి. పవరుపేట విఘ్నేశ్వర ఆలయంలో స్వామిని హంస వాహనంపై అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. వినాయక విగ్రహాలతోపాటు వేషధారణలు, తీన్‌మార్ డప్పుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. వినాయక లడ్డూలకు వేలం నిర్వహించారు. వినాయకనిమజ్జన కార్యక్రమాలు కోలాహలంగా జరిగాయి. పెద్ద పోస్టాఫీసు వద్ద కుండీ సెంటర్‌లో 24 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. తూర్పువీధిలోని ఓం గోషాయి సిద్ధలింగ దేవరస్వామి తృతీయ గణపతి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పేరయ్య కోనేరులో 22 అడుగుల గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేపల మార్కెట్‌లో గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఏటిగట్టు సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావుపేటలో వేద పాఠశాల వద్ద గణనాథుడికి విశేష అలంకారం, ప్రత్యేక పూజలు చేశారు. వన్ టౌన్ ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

రూరల్ మండలంలో..

శాంతినగర్‌లోని శ్రీలక్ష్మీగణపతి స్వామి ప్రథమ చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి ఐశ్వర్య గణపతిగా అలంకారం చేశారు. రేగి ఆకులు, గరిక, కనకాంబరాలతో పూజలు చేశారు. సత్రంపాడులోని శివాలయం వద్ద శ్రీలక్ష్మీగణపతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామికి పుష్పార్చన నిర్వహించారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
బుధవారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	32-00
వంగ	24-00
బెండ	20-00
మిర్చి	18-00
కాకర	14-00
బీర	18-00
క్యాబేజి	20-00
క్యారెట్	34-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	10-00
అరటి	4-00
చిక్కుడు	30-00
గోరుచిక్కుడు	22-00
చామదుంపలు	28-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	30-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	74-00
పెసరపప్పు	76-00
చింతపండు	110-00
ఆయిల్	62-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జున్‌రెడ్డి
క్రాంతి	వివిపి - 2



డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ రామారావు

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

ఏలూరు క్రైం: తంగెళ్ళమూడి ప్రాంతంలో టూటౌన్ ఎస్ఐ కె.రామారావు తన సిబ్బందితో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్లతో తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు పట్టుపడ్డారు. వారిని అరెస్టు చేయడమే కాకుండా వారి మోటరు సైకిళ్లను సీజ్ చేశారు. నిందితులను కోర్టుకు హాజరుపర్చనున్నట్టు చెప్పారు.

డిగ్రీ కళాశాల భవనాలు నిర్మించాలి : ఏబీవీపీ



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఏలూరు అర్బన్: కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ఏబీవీపీ నాయకులు తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. సంఘ నగర కార్యదర్శి ఎ.శ్రీకాంత్, భవానీశంకర్, షేక్ సుభాని మాట్లాడుతూ దశాబ్దకాలంగా ఒకే భవనంలో జూనియర్, డిగ్రీ కళాశాల నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకపూట మాత్రమే తరగతులు తరగతులు జరుగుతున్నాయని, ప్రాక్టికల్స్‌కు పరికరాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్ళి ప్రయోగ పరీక్షలు చేయాల్సి వస్తోందని వివరించారు. డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సత్రంపాడులో డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి 1.92 ఎకరాల భూములు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ భూముల కేటాయింపునకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డి.గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఔషధ నియంత్రణశాఖ ఏడీ విజయ్‌శేఖర్

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

ఏలూరు అర్బన్: ఔషధాల వినియోగం, మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వాడకంపై బుధవారం సీఆర్‌ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఔషధ నియంత్రణ, పరిపాలనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.విజయ్‌శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ సలహాల మేరకే ఔషధాలను వినియోగించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో చట్టాల పాత్రను వివరించారు. కరస్పాండెంట్ యుఎస్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల నిర్వీర్యమవుతున్నారని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రరావు, రసాయనశాఖ హెచ్‌వోడి జి.రాంబాబు, డాక్టర్ ఇమ్మానియేల్, ఎస్.సోమసుందరం, డాక్టర్ ప్రసాద్, రమేష్‌రాజు, రామరాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వెంకటలక్ష్మి

మత్స్యకారులకు చేయూతనిస్తాం

ఏలూరు రూరల్: మత్స్యకారులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందిస్తామని జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఘంటశాల వెంకటలక్ష్మి అన్నారు. సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రత్తికోళ్ళలంక గ్రామంలో సంఘం సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి సంఘం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా మత్స్యకార కుటుంబాల్లోని చిన్నారులకు వారి యొక్క విద్య, ఉజ్వల భవిష్యత్ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ ఘంటశాల రాణి, ఇందేటి మార్తమ్మ, ఘంటశాల తులసీ పుష్పావతి, ముంగర జయమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

ఏలూరు అర్బన్: ఇందిరాకాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి మృతి చెందిన మందపాటి ఏసుబాబు జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు సుమారు రూ.20 వేలు విలువైన సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి సామగ్రి వినియోగిస్తామని స్కూలు హెచ్‌ఎం టి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్-1938 జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కృష్ణ, టీచర్లు సంఘమిత్ర, ఎ.వెంకటేశ్వరరావు, షకీలా, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న దాతలు

భార్య కాపురానికి రాలేదని..

భర్త ఆత్మహత్యాయత్నం

ఏలూరు క్రైం: భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపానికి గురైన భర్త పెట్రోలు పోసుకుని అగ్గిపుల్ల గీచి అంటించుకున్నాడు. తీవ్రగాయాలైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏలూరు సమీపంలోని వట్లూరుకు చెందిన పెద్దా రామకృష్ణ(32)కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. రెండు నెలల క్రితం అతడి భార్య అదే ప్రాంతంలో ఉన్న ఆమె పుట్టింటికి వెళ్ళింది. తిరిగి కాపురానికి రావడంలేదు. ఒకసారి తన కుమార్తెను చూడడానికి రామకృష్ణ వెళ్ళగా అతడి మామ కొట్టాడు. బుధవారం తన కుమార్తె, భార్యను చూడడానికి వెళ్ళి కాపురానికి రమ్మని కోరాడు. ఆమె నిరాకరించడంతో మనస్తాపానికి గురై మోటరు సైకిల్‌లో పెట్రోల్‌ను తీసి తనపై పోసుకుని అగ్గిపుల్ల గీచి అంటించుకున్నాడు. మంటల్లో చిక్కుకున్న అతడు బాధ భరించలేక పక్కనే ఉన్న బురదగుంటలో దూకేశాడు. తీవ్రగాయాలైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సిగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

నేడు చేనేత కార్మిక సంఘ సమావేశం

ఏలూరు టూటౌన్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం, చేనేత సహకార సంఘం పాలక మండలి జిల్లా సంయుక్త సమావేశం గురువారం జరగనుంది. పాలకొల్లు మండలం దగ్గులూరు చేనేత సహకార సంఘ కార్యాలయంలో సమావేశం జరుగుతుందని జిల్లా కార్యదర్శి పి.ఆదిశేషు, అధ్యక్షుడు టి.వీరభద్రుడు తెలిపారు. చేనేతపై జీఎస్టీని మినహాయించాలని కోరుతూ త్వరలో దేశవ్యాప్త ఆందోళన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఆందోళన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామన్నారు.

వినియోగదారులకు బీఎస్ఎన్ఎల్ ఆఫర్

ఏలూరు టూటౌన్: బీఎస్ఎన్ఎల్ ప్రమోషనల్ వెల్‌కం ఆఫర్‌గా కొత్తగా ప్రీపెయిడ్ మొబైల్ కనెక్షన్‌ను తీసుకునే వారికి ఉచిత డేటా ఇస్తున్నట్టు జనరల్ మేనేజర్ కె.ఎస్.వరప్రసాద్ తెలిపారు. కొత్త ప్రీపెయిడ్ కనెక్షన్ తీసుకున్న వారికి 350 ఎంబి ఉచిత డేటాను ఇస్తున్నామన్నారు. ఈ డేటాను 30 రోజుల్లోగా వాడుకోవచ్చన్నారు. ఈ ఆఫర్ ఇతర నెట్‌వర్క్‌ల నుండి ఎంఎన్‌పి ద్వారా బిఎస్ఎన్ఎల్‌కు మారే వినియోగదారులు కూడా పొందవచ్చన్నారు. పరిమిత కాలం మాత్రమే ఈ ఆఫర్ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు సమీప కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు.

మోదీ సంకల్పంతో చైనా వెనకడుగు

ఏలూరు ఫైర్‌స్టేషన్: ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ సంకల్పంతోనే చైనా వెనుకడుగు వేసిందని బీజేపీ రాష్ట్ర సమితి సభ్యుడు చలమల సత్యనారాయణ అన్నారు. డోక్లాంలో 73 రోజుల తరువాత చైనా సైనిక బలగాలను వెనక్కి తీసుకుందన్నారు. సరిహద్దుల్లో రోడ్డు నిర్మాణం ఆపివేసిందన్నారు. సంపూర్ణ యుద్ధం చేయకుండా మోదీ నాయకత్వంలో భారత్ ఆత్మవిశ్వాసంతో దౌత్యపరమైన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా మోదీ ప్రభుత్వం భారతీయుల ఆకాంక్షలకు అనుగుణంగా చైనాను వెనక్కి తరిమి కొట్టిందన్నారు. ప్రజలందరూ చైనా వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువుల వాడకాన్ని మొదలు పెట్టాలని కోరారు. చైనా ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించి మన దేశ భద్రతను కాపాడుకోవాలన్నారు.

వాగ్దానాల అమలులో టీడీపీ, బీజేపీ వైఫల్యం

ఏలూరు ఫైర్‌స్టేషన్: టీడీపీ, బీజేపీ ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పి.శివశంకర్ ఆరోపించారు. 17వ జిల్లా మహాసభలను పురస్కరించుకుని ఏలూరులో గోడ పత్రిక ఆవిష్కరించారు. శివకుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, నెలకు రెండు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే మహాసభల్లో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో కె.సుధీర్, సీహెచ్.భరత్, ఆర్.రాజీవ్, జి.సతీష్ పాల్గొన్నారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	35	25
భీమవరం	35	26
తణుకు	35	25
తాడేపల్లిగూడెం	36	25
నరసాపురం	33	27
పాలకొల్లు	35	26
నిడదవోలు	35	25
కొవ్వూరు	35	25
జంగారెడ్డిగూడెం	36	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	13
రాణి చిన్నయమ్మారావు సదనం	26
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	4
ఆండాళ్ సదనం	1
పద్మావతి సదనం	2
ధర్మ అప్పరాయ సదనం	103
కాటేజీలు	14

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	92.00
లైవ్ రిటైల్	107.00
విత్ స్కిన్	150.00
స్కిన్ లెస్	177.00
గుడ్డు ధర ఒక్కంటికి	రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	30,690
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	28,234
వెండి (కేజీ)	40,970

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

రెండు రోజుల్లో కార్మికులకు వేతనాలు

సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకారం.. దీక్షా శిబిరాన్ని సందర్శించిన మంత్రి జవహర్

చాగల్లు : జైపూర్ సుగర్స్ కార్మికులకు తక్షణం రెండు నెలల వేతనాలు విడుదల చేయడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకరించినట్టు మంత్రి కేఎస్.జవహర్ తెలిపారు. బుధవారం కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన కార్మికులతో మాట్లాడారు. యాజమాన్యంతో మాట్లాడితే రెండు నెలల వేతనాలు రెండు రోజుల్లో చెల్లించడానికి అంగీకరించినట్టు చెప్పారు. అయితే రెండు నెలల వేతనాలు బ్యాంకు ఖాతాల్లో పడిన వెంటనే కార్మికులు దీక్షలు విరమించాలని యాజమాన్యం కోరిందని చెప్పారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు మాట్లాడుతూ కార్మికులకు రాజకీయాలు వద్దని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడాలన్నారు. రెండు నెలల వేతనాలు చెల్లించడంతో పాటుగా మిగిలిన బకాయిలు చెల్లించడానికి స్పష్టమైన కాలపరిమితి విధించేలా యాజమాన్యంతో ఒప్పించాలని అన్నారు. కార్మిక సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరావు, చిన్నారావు మాట్లాడుతూ ఉద్యమం కార్మికుల చేతుల్లో ఉందని నాయకులు చేసేది ఏమీ లేదన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్మిక కుటుంబాల మహిళలు మాట్లాడుతూ ఫ్యాక్టరీ తాళాలు తీయించి ఫ్యాక్టరీ నడిపేలా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు వేతనాలు చెల్లించి వారి ఆకలి బాధలు తీర్చాలని మంత్రిని వేడుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్, మాజీ ఎంపీపీ వేగి చిన్న, టీడీపీ నాయకులు ముళ్ళపూడి ఉదయ భాస్కర్, తాళ్లూరి హరిశ్చంద్ర ప్రసాద్, యండపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న మంత్రి కేఎస్ జవహర్

సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం..

సీఐటీయూ మండల నాయకుల ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎం.మెరికమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు వెంటనే వేతనాలు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కే.దుర్గారావు, కే.పోశమ్మ, కౌలు రైతు సంఘం నాయకులు కంకటాల బుద్ధుడు, గారపాటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ ఉత్సవం

కాళ్ళ : ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలకు అధికారులు రంగం సిద్ధం చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టడానికి స్వచ్ఛ ఉత్సవాలు నిర్వహించనున్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ పక్వాడా అమలులో భాగంగా విద్యాశాఖాధికారులు స్వచ్ఛ ఉత్సవాలు సెప్టెంబర్ 1నుంచి 15వరకు నిర్వహించనున్నారు. జిల్లాలో 2,640ప్రాథమిక పాఠశాలలు, 279ప్రాథమికోన్నత పాఠశాలలు, 422ఉన్నత పాఠశాలలు, 273ఎయిడెడ్ పాఠశాలల్లో స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్య పరిశోధనా శిక్షణ సంస్థ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు ప్రతీ పాఠశాలలో ఈ ఉత్సవాలు నిర్వహించేలా క్షేత్రస్థాయిలో ఆదేశాలు జారీ చేశారు.

నిర్వహించే కార్యక్రమాలివే..

- సెప్టెంబర్ 1న స్వచ్ఛ విద్యాలయంపై మండలస్థాయిలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, కాంప్లెక్స్ హెచ్ఎంలు, పాఠశాల హెచ్ఎంలతో అవగాహన సదస్సు నిర్వహించాలి.
- 4న పాఠశాల స్థాయిలో ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ చైర్మన్, ఎస్ఎంసీ సభ్యులు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ, మహిళా సభ్యుల అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహిస్తారు.

● సెప్టెంబర్ 1 నుంచి 15వరకు నిర్వహణ

- 5న వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటడం, మొక్కల వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించడం, నాటిన మొక్కల దత్తత కార్యక్రమం నిర్వహించనున్నారు.
- 6న పాఠశాలల్లో ఉపయోగపడని ఫైల్స్, ఫర్నీచర్, ఇతర సామగ్రిని పాఠశాలల నుంచి తొలగించడం.
- 7న పాఠశాలను, తరగతి గదులను అలంకరించడం, పాఠశాల రికార్డులు, పిల్లల పుస్తకాలకు అట్టలు వేయడం.
- 8న పాఠశాల స్థాయిలో పిల్లలకు స్వచ్ఛ విద్యాలయంపై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, వక్తృత్వం, ఆటలు, పాటల పోటీలు, ఉత్తమ ప్రదర్శనలకు బహుమతుల ప్రదానం.
- 11న పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు కాంప్లెక్స్‌స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు.
- 12న విద్యాలయం ప్రాంగణంలోని మరుగుదొడ్లను అందుబాటులోకి తెచ్చుకోవడం, రన్నింగ్ వాటర్ సదుపాయం లేకుంటే దాతల సహకారంతో ఏర్పాటు చేయడం,
- 13న కాంప్లెక్స్‌స్థాయిలో విజేతలకు మండలస్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రదానం.
- 14న విద్యాలయాల్లో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాల ఫొటోల ప్రదర్శన.
- 15న మండలస్థాయి పోటీల్లో విజేతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం.

అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం

- దండు సీతారామరాజు, ఎంఈవో, కాళ్ళ

ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో స్వచ్ఛ విద్యాలయం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. పాఠశాలల్లో వనమహోత్సవం, పరిశుభ్రత, దాతల సహకారంతో నీటి సదుపాయం కల్పించే చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండలస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తాం. హెచ్ఎంలు, ఎంఈవోలు ప్రతీ పాఠశాలల్లో ఉత్సవాలు నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై నివేదికలు, ఫొటోలను సర్వశిక్ష అభియాన్ అధికారికి అందజేయాలి. అనంతరం ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన స్వచ్ఛ విద్యాలయంపై తయారు చేసిన ప్రేరణాత్మకమైన వీడియోలు, ప్రతిజ్ఞ, ఆరు రకాల పాటలు, పాఠశాలలు నిర్వహించవలసిన రోజు వారీ కార్యక్రమాలను ఆయన విడుదల చేశారు.

6 నుంచి బీసీలు మహా పాదయాత్ర

పాలకొల్లు అర్బన్ : బీసీలకు రాజ్యాధికారం కోసం జిల్లాలో సెప్టెంబర్ 6వ తేదీ నుంచి మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం నరసాపురం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బిహెచ్.వెంకటేష్ వడయార్, సిహెచ్ గణపతిరావు తెలిపారు. స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం జరిగిన బీసీల సమావేశానికి వెంకటేష్ వడయార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకుడు ముద్దాడ గణేష్‌భవాని మాట్లాడుతూ పాదయాత్రను మొగల్తూరులో ప్రారంభించి వివిధ మండలాల మీదుగా చిన్న తిరుపతి వరకు నిర్వహిస్తామన్నారు. ఈ పాదయాత్రకు బీసీ నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరణ చేయడం నామినెటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు, తదితర అంశాలపై ఈ పాదయాత్ర చేపడుతున్నామన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చెరువులో పడి మూర్ఛరోగి మృతి


వెంకటేశ్వరరావు మృతదేహం

టి.నర్సాపురం : మండలంలోని రాజుపోతేపల్లి వెంకటపతిరాజు చెరువులో బుధవారం ప్రమాదవశాత్తూ పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కంటిపూడి వెంకటేశ్వరరావు (42)కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మంగళవారం సా యంత్రం బహిర్భూమికి వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి వచ్చిన వెంకటేశ్వరరావు చీకటి పడినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో వెతకసాగారు. చెరువులో మృతదేహం ఉన్నట్టు తెలిసి కుటుంబసభ్యులు వెళ్ళి చూడగా వెంకటేశ్వరరావు విగతజీవుడై కన్పించాడు. అతను కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడని మృతుడి భార్య లక్ష్మి తెలిపింది. భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కె.నాగేంద్ర ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పేకాటలో ఎనిమిది మంది అరెస్ట్

● లక్షా 2 వేలు స్వాధీనం

ఏలూరుక్రైం : ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని జేకే ప్యాలెస్ లాడ్జిలో బుధవారం రాత్రి పేకాట ఆడుతున్నట్టు టూటౌన్ సీఐ జి.మధుబాబుకు సమాచారం అందడంతో టూటౌన్ ఎస్‌ఐ కె.రామారావు తన సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న పెదవేగి మండలం దిబ్బగూడెం గ్రామానికి చెందిన మేకా లక్ష్మీనారాయణ, కవ్వగుంటకు చెందిన శెట్టి శ్రీనివాసరావు, ఏలూరుపవరుపేటకు చెందిన గుడివాడ ప్రసాద్, పెదవేగినకు చెందిన తాళ్ళగూడెం నాగబాబు, అంగలోతుల రాజు, పలివెల రాంబాబు, తోట శ్రీనివాసరావు, భీమడోలుకు చెందిన కాకర్ల శివరామ్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.లక్షా 2,100 నగదు, ఎనిమిది సెల్‌ఫోన్లు, మూడు మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లైన్ క్లియర్..

జాతీయ రహదారుల పక్కన మద్యం షాపులు, బార్లు

ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

పురపాలక, కార్పొరేషన్లకు మాత్రమే వర్తింపు

భీమవరంక్రైం : రెండు రోజుల క్రితం నుంచి జాతీయ రహదారుల వెంబడి దుకాణాలను ఏర్పాటు చేసుకోవచ్చని కొంత సమాచారం అందడంతో దుకాణాలు ఏర్పాటు చేయని వ్యాపారస్తులు, బార్‌ల యజమానులు ఆనందాలను వ్యక్తం చేస్తున్నారు. వారి ఆనందానికి తగ్గట్టుగానే బుధవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇందులో కార్పొరేషన్, మునిసిపాలిటీల పరిధిల్లో ఉన్న జాతీయ రహదారుల వెంబడి మద్యం దుకాణాలను, బార్‌లను ఏర్పాటు చేసుకోవచ్చనని ఆదేశాలు రావడంతో వ్యాపారుల్లో ఉత్సాహం చెప్పలేనంత మొదలైంది. ఎవరికి వారు ఎక్సైజ్ కార్యాలయం చుట్టూ బుధవారం తిరగడం కనిపించింది. కొంతమంది అయితే దుకాణాలను రంగులతో తీర్చిదిద్దడం, మరమ్మతులు చేయించుకోవడం ప్రారంభించారు. త్వరలోనే ఆయా దుకాణాలు, బార్‌లు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ముందుగా ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు మాత్రం ఎటూ వెళ్ళలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి దుకాణాలను ఏర్పాటు చేసుకుంటే మళ్ళీ ఇలాంటి ప్రభుత్వ ఆదేశాల వల్ల తాము నష్టాల్లో ఇరుక్కుపోతామని సందిగ్ధంలో పడ్డారు. కొందరైతే పెట్టిన దుకాణాల వద్ద వ్యాపారం జరగకపోవడంతో మళ్ళీ పాత దుకాణాలకు మార్చేందుకు సన్నద్ధమవుతున్నారు.

ఉత్తర్వులు జారీ.. దుకాణాలకు లైసెన్సులు...


కె.బలరామరాజు, ఎక్సైజ్ సీఐ

జాతీయ రహదారి వెంబడి దుకాణాలు ఏర్పాటు చేయొద్దని గతంలో ఆదేశాలు ఉన్న ప్పటికీ బుధవారం కొత్త ఉత్తర్వుల్లో అక్కడ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చునని ఆదేశాలు వచ్చాయి. దీంతో ఆయా బార్‌లు, దుకాణదారులకు లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించాం. ఇప్పటికే మిగిలిపోయిన దుకాణదారులు కూడా ముందుకు వచ్చి లైసెన్సులు తీసుకుంటున్నారు. త్వరలోనే మొత్తం షాపులన్నీ ప్రారంభమవుతాయి. అయితే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎమ్మార్పీ ధరలే కొనసాగుతాయి. సమయం కూడా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే దుకాణాలను తెరిచి ఉంచేలా ఆదేశాలు కూడా వచ్చాయి.

ఎట్టకేలకు దొరికాడు..

● చిన్నాన్నను చంపిన హంతకుడి అరెస్టు

● చేతబడి అనుమానమే కారణం..


నిందితుడు బంగారు బాబు

వేలేరుపాడు : చేతబడి అనుమానంతో సొంత చిన్నాన్ననే కడతేర్చిన కేసులో ఎట్టకేలకు హంతకుడిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పర్చారు. కన్నాయిగుట్టలో జరిగిన ఈ హత్య సంచలనం కలిగించిన విషయం విదితమే. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కన్నాయిగుట్ట గ్రామానికి చెందిన కారం చిన్నముత్యాలు అనే వృద్ధుడిని ఈనెల 15వ తేదీన తల నరికి హత్య చేసి పరారీలో ఉన్న అదే గ్రామానికి చెందిన మృతుడి అన్న కుమారుడు బంగారు బాబును ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. గడిచిన 15 రోజులుగా పోలీసులు ఎంతగా ప్రయత్నించినా వారికి చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న అతని వల పన్ని గ్రామంలోనే పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి పూర్తి వివరాలు సేకరించి నిందితుడిని జంగారెడ్డిగూడెం కోర్టులో హాజరుపర్చగా 15 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఈ కేసులో కుక్కునూరు సీఐ చిరంజీవి, వేలేరుపాడు ఎస్‌ఐ మధు వెంకటరాజా, పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

దోపిడీ యత్నం కేసులో ఇద్దరికి జైలు

తణుకు : పెనుమంట్ర మండలం పొలమూరులో గతేడాది జరిగిన దోపిడీ యత్నం కేసులో ఇద్దరికి ఆర్నెల్లు చొప్పున జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పెనుమంట్ర ఎస్‌ఐ జీజే ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సపాటి వెంకట నర్సింహమూర్తి పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో గతేడాది జూన్ 17న రాత్రి బాకీ చెల్లించే నిమిత్తం గ్రామం సెంటర్‌కు వెళ్లి డబ్బులు చెల్లించి తిరిగి వెళ్తుండగా ఇద్దరు మోటారు సైకిళ్లపై వెంబడించి నర్సింహమూర్తి వద్ద క్యాష్ బ్యాగ్ ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన స్థానికులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అప్పటి ఎస్‌ఐ కె. వీరబాబు తాడేపల్లిగూడెంకు చెందిన నిందితులు కంబాల సుబ్బారావు, చినమర్తి వెంకటేష్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణ అనంతరం బుధవారం తణుకు రెండో అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ జి.దినా ఇద్దరికి ఆర్నెల్లు చొప్పున శిక్ష ఖరారు చేస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రవిప్రసాద్ వాదించగా ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ ప్రసాద్, కోర్టు హెడ్‌కానిస్టేబుల్ డి. వెంకటేశ్వరరావు సహకరించారు.

బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు


ప్రమాదంలో గాయపడిన దాలియ్య

వీరవాసరం : జాతీయ రహదారి 214పై వీరవాసరం జూనియర్ కళాశాల వద్ద బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలపై ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. భీమవరం వైపు ద్విచక్రవాహనం వైపు వెళ్తున్న రొంగల దాలియ్య వాహనాన్ని జూనియర్ కళాశాల వైపు వస్తున్న వాహనం అతివేగంగా ఢీకొందని చెబుతున్నారు. ఈ బైక్ పై వస్తున్న ఇద్దరు యువకులు తోలేరు గ్రామానికి చెందిన సురేష్, వీరవాసరం పెదపేటకు చెందిన రాజేంద్ర గాయాలు పాలయ్యారు. 108లో గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం భీమవరం తరలించారు.

అతివేగంతోనే ప్రమాదం...

వీరవాసరం జూనియర్ కళాశాల, హైస్కూల్ వద్ద వేగనిరోధకాలు లేకపోవటంతో నిత్యం విద్యార్థులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. హైస్కూల్, కళాశాలలు వదిలే సమయానికి ఈ ప్రాంతంలో పోలీస్‌లను ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ ఆ దిశగా ఎటువంటి చర్యలే లేవని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. కళాశాల వదిలే సరికి కొందరు యువకులు ఈ ప్రాంతంలో వాహనాలతో హల్‌చల్ చేస్తున్నారని, ప్రశ్నిస్తే వివాదాలకు దిగుతున్నారని ఆప్రాంతంలోని వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. గురువారం నాటి ప్రమాదం కూడా కళాశాలలు వదిలే సమయంలోనే యువకుల వాహనం అతివేగం వలనే జరిగిందని పేర్కొన్నారు.

అదృశ్యమైన విద్యార్థి

శవమై కన్పించాడు

తెనాలిలో రైల్వేట్రాక్‌పై మృతదేహం లభ్యం

మొగల్తూరు : కళాశాల యాజమాన్యం మందలించిందనే కారణంతో మనస్తాపం చెంది అదృశ్యమయిన విద్యార్థి తెనాలిలో రైల్వేట్రాక్‌పై శవమై కన్పించాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని రామన్నపాలెంకు చెందిన అడపా మణికంఠ (17) సీతారాంపురంలోని ఓ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల యాజమాన్యం మణికంఠను మందలించిందని దీంతో తమ కుమారుడు 25వ తేదీ శుక్రవారం నుంచి అదృశ్యమైనట్లు తండ్రి అడపా వెంకటేశ్వరరావు మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్.ఐ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం తెనాలి రైల్వేట్రాక్‌పై మణికంఠ శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు దుంఖఃసాగరంలో మునిగిపోయారు. మొగల్తూరు పోలీసులు ఈ సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఇద్దరికి ఆరునెలల జైలు

తాడేపల్లిగూడెం రూరల్ : సరిహద్దు గొడవల్లో ఎదుటి వ్యక్తిని కొట్టి గాయపరిచిన ఇద్దరు నిందితులకు నేర నిరూపణ కావడంతో తాడేపల్లిగూడెం ఫస్ట్ అడిషినల్ జ్యుడీషియల్ జడ్జి ఫాతిమా ఆరు నెలల జైలు శిక్ష విధించినట్టు రూరల్ పోలీసులు బుధవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. 2015వ సంవత్సరం జూన్ 20న కృష్ణాపురానికి చెందిన మద్దుకూరి వీర్రాజు ఇంటి సరిహద్దులో చెట్టు కొమ్మ గురించి వివాదం తలెత్తింది. వీర్రాజును పక్కింటి ఉలుసు బాబూరావు, శ్రీనులు తీవ్రంగా కొట్టి గాయపరిచారు. అప్పటి హెచ్‌సీ రామారావు కేసు నమోదు చేయగా దర్యాప్తునకు ఎస్‌ఐ బాదం శ్రీనివాస్ సహకరించారు. బాధితుల తరపున ఏపీపీ జి.కమలకుమారి వాదించారు. వాదోపవాదనల అనంతరం బుధవారం నిందితులిద్దరికీ ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

వీక్లీ ఆఫ్‌లు ఓకే..కాని..!



పోలీస్ స్టేషన్లలో వీక్లీ ఆఫ్‌లు అమలు

అత్యవసర సమయాల్లో మాత్రం మినహాయింపు

పోలీసు సిబ్బందిలో భిన్నస్వరం

భీమవరంక్రైం : ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోలీసుల కల ఇప్పటికి నెరవేరింది. కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ పోలీసు సిబ్బందికి వీక్లీ ఆఫ్‌లను మంజూరు చేయడంతో వారిలో హర్షం వ్యక్తమైంది. అయితే వీక్లీ ఆఫ్‌లు మంజూరై సుమారు నెలరోజులు గడిచినప్పటికీ అమలులో మాత్రం కొంత జాప్యం జరిగింది. ఈ మధ్యకాలంలో రాస్తారోకోలు, ఆందోళనలు, ధర్నాలు చోటు చేసుకోవడంతో వీక్లీ ఆఫ్‌లను కొద్దిరోజులు వాయిదా వేయాలని అధికారులు నిర్ణయం తీసుకోవడంతో ఆలస్యమయింది. జిల్లాలో ఉన్న ఆయా పోలీస్ స్టేషన్లలో సిబ్బందికి వీక్లీ ఆఫ్‌లు ఇవ్వడంతో వారు వారానికి ఒకరోజు సెలవు తీసుకుంటున్నారు. దీంతో వారిలో హర్షం వ్యక్తమవుతోంది. పోలీస్ అధికారులు మాత్రం వీక్లీ ఆఫ్‌లు మంజూరైనప్పటికీ ఏదైనా అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే మాత్రం ఆ రోజు వీక్లీ ఆఫ్‌లో ఉన్న వారు తప్పనిసరిగా విధులకు హాజరు అవ్వాలని, లేని పక్షంలో ఆప్‌సెంట్ వేస్తామని ఆదేశించడం కొంత నిరసన వ్యక్తం అవుతోంది. జిల్లాలో ఎప్పుడూ ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంటుందని, ఇక వీక్లీ ఆఫ్‌లు ఇచ్చినా గుసగుసలాడటం వినిస్తోంది. గతంలో పనిచేసిన ఎస్పీ రఘురామిరెడ్డి వీక్లీఆఫ్‌లను ఇవ్వాలని అధికారుల వద్ద విన్నవించి సిబ్బందికి వీక్లీ ఆఫ్‌లు ఇప్పించినప్పటికీ అవి రానురాను అమలుకు నోచుకోలేదు. అనంతరం వచ్చిన ఎస్పీ భాస్కర్‌భూషణ్ వీక్లీఆఫ్‌లు ప్రకటించకపోవడంతో ఇప్పటి వరకు సిబ్బందికి ఎటువంటి వీక్లీఆఫ్‌లు మంజూరు కాలేదు. రెండు నెలల క్రితం విధుల్లోకి చేరిన ఎస్పీ ఎం. రవిప్రకాష్ మాత్రం సిబ్బందిని దృష్టిలో పెట్టుకుని వీక్లీ ఆఫ్‌లు మంజూరు చేయించడంతో సిబ్బందిలో హర్షం వ్యక్తమైంది. ఏదిఏమైనా ఒక వారం కాకపోయినా మరొక వారమైనా వీక్లీఆఫ్ వస్తుందిలే అన్న భావనతో పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.

కొనమెరుపు : వీక్లీ ఆఫ్‌లు తీసుకున్న సిబ్బంది ఆ రోజు ఎంతో ఆనందంగా కుటుంబాలతో సహ ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. అయితే ఏ సమయంలో ఏం జరుగుతుందో, మళ్ళీ పిలుస్తారేమోనన్న ఆలోచనతో సెల్‌ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేయడం విశేషం.

అచ్చతెలుగు సినిమాకు చిరునామా బాపు

తెలుగు నేల ఉన్నంతకాలం


బాపు పేరు చిరస్మరణీయం

తెలుగు వెలుగుల రేడు బాపు...

తెలుగు వారికి పరిచయం అక్కరలేని పేరు బాపు. తేనెలాంటి తీయని తెలుగు ఆయన సినిమాల్లో ఉట్టి పడుతుంది. గోదావరి అందాలు, పల్లెటూరి సోయగాలు, పల్లెపడుచు నాజూకుతనం, వయ్యారాలను బాపు చూపించే తీరుకు మరెవరూ సాటిరారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను వెండితెరకు పరిచయం చేసి తెలుగు వారి ఔన్నత్యాన్ని నలుదిశలా వ్యాపింపచేసి బహుముఖ ప్రజ్ఞాశాలి బాపు.పదహారణాల తెలుగు అమ్మాయి సౌందర్యాన్ని వెండితెరపై ఆవిష్కరించిన ఖ్యాతి బాపుది. అందుకే ఆయన సినిమా అంటే తెలుగు వాళ్ళు చెవి కోసుకుంటారు. బాపు సినిమాలో హీరోయిన్ తన కుంచె నుంచి జాలువారిన బొమ్మలా ఉంటుంది. అందుకే అందమైన అమ్మాయి కనిపిస్తే బాపు బొమ్మలా ఉందని వర్ణిస్తారు. అందాల పడుచుకు బాపు బొమ్మ పర్యాయపదంగా మారిపోయింది. చిట్టిపొట్టి పదాలతో వాడుక భాషను సినిమా రంగానికి పరిచయం చేసిన ఘనత బాపు సొంతం. నేడు బాపు వర్ధంతి.. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం...

(భీమవరం) :

ఆయన తొలి సినిమా దగ్గర నుంచి గోదారి అందాలను ఒడిసి పట్టుకుని తన కెమెరాలో బంధించారు ఆయన. తొలి సినిమా సాక్షి దగ్గర నుంచి ఎక్కడా గోదావరి అందాలను వదిలి పెట్టలేదు. అందాల రాముడు సినిమా అయితే ఏకంగా గోదావరి ఇతివృత్తంగా తెరకెక్కించారు.భద్రాచలం నుంచి రాజమండ్రి వరకు సాగే యాత్రను కథ ఎంచుకున్నారు బాపు. టెక్నాలజీ పెద్దగా అభివృద్ధి చెందని రోజుల్లో ప్రతి ఫ్రేమ్‌ను కనులకింపుగా తెరకెక్కించారు. గోదావరి ప్రకృతి అందాలు, పల్లెటూరి ముఖచిత్రం, గ్రామాల్లో ఉండే పాత్రలు, వివిధ రకాల వ్యక్తిత్వాలు, అలవోకగా చూపించిన గొప్ప దర్శకుడు బాపు. అంతే కాదు ఆయన సినిమాకు స్టోరీబోర్డు ఉండదు. మొత్తం చిత్రంలోని ప్రతి పార్ట్‌ను ముందుగా బొమ్మల రూపంలో వేసుకుని తెరకెక్కించిన ఏకైక దర్శకుడు బాపు మాత్రమే. అచ్చతెలుగు పదహారణాల తెలుగు అమ్మాయిని చూపించాలంటే అది బాపుకే సాధ్యం. ఇంటి ముంగిట్లో ముత్యాల ముగ్గు వేసి పడుచు అయిన, వంటింట్లో దోసెల వేసే భంగిమైనా ఎంతో సౌందర్యంతో కూడి ఉంటుంది. చక్కగా కుటుంబసభ్యులతో ఆరోగ్యకరమైన వాతావరణంలో సినిమా చూసి ఆస్వాదించాలంటే బాపు సినిమా అయి ఉండాలి. అందుకే ప్రతీ తెలుగువాడి గుండెల్లో బాపు కుంచె నుంచి జాలువారిన చిత్రాలు, వెండితెరపై ఆవిష్కృతమైన సినిమాలు తెలుగు నేల ఉన్నంతా కాలం చిరస్థాయిగా ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. బాపు తెలుగు నాట పేరెన్నికగన్న బహుముఖ ప్రజ్ఞాశాలి. బాపు గీత, బాపు రాత తెలుగు వారి సంస్కృతిలో భాగమయ్యాయి. బాపు చిత్రం ప్రచురించని తెలుగు పత్రికలు అరుదు. ఆయన వేసిన కార్టూన్‌లు, పుస్తకాల ముఖచిత్రాలు లెక్క కట్టడం కష్టం.



చేతి గీతలతో చిత్రాలెన్నో...

బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుంచి బాపు చిత్రాలను, వ్యంగ్యచిత్రాలనూ, పుస్తకాల ముఖచిత్రాలనూ, పత్రికల ముఖచిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా సృష్టించారు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలు, జీవితమూ, సంస్కృతి, రాజకీయాలు, భక్తి, సినిమాలూ అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి. ఆయన చిత్రాలతో ఉన్న శుభాకాంక్ష పత్రికలు (గ్రీటింగ్ కార్డులు), పెళ్ళి శుభలేఖలూ కళాప్రియులు కోరి ఏరుకుంటారు.

ఎంత చెప్పినా తక్కువే...

బొమ్మలే కాదు, బాపు చేతిలో తెలుగు అక్షరాలు కూడా హొయలు పోయాయి. ఇప్పుడు ఈయన చేతిరాత కూడా బాపు ఫాంటుగా అలరిస్తోంది. అందమైన చేతి రాతకి అందరికి గుర్తొచ్చే ఫాంటు ఇదే అనడం అతిశయోక్తి కాదు.ఇక ఈయన దర్శకత్వంలో వచ్చిన తెలుగు, హిందీ సినిమాలు అవార్డులు, రివార్డులు పొందడంతో పాటు అచ్చతెలుగు సినిమాకి ఉదాహరణలుగా చరిత్రలో నిలిచిపోయాయి. నవరసాలు, అష్టవిధనాయికలు, జనార్ధనాష్టకము, అన్నమయ్య పాటలు, రామాయణము, భారతీయ నృత్యాలు,తిరుప్పావై-ఇలా ఎన్నో విషయాలపై బాపు ప్రత్యేక చిత్రావళిని అందించారు.

నరసాపురం..ఆయన ఊరు..

బాపు అసలు పేరు సత్తిరాజు వెంకటలక్ష్మినారాయణ. బాపు డిసెంబర్ 15, 1933వ సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురంలో వేణుగోపాలరావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. 1955వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి లాయర్ పట్టా పుచ్చుకున్నారు. అదే సంవత్సరం ఆంధ్ర పత్రికలో దినపత్రికలో వ్యంగ్య చిత్రకారుడిగా చేరారు. 2014 ఆగస్టు 31న చెన్నైలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.



నరసాపురంలో బాపు కాంస్య విగ్రహావిష్కరణ (ఫైల్‌ఫోటో)

త్వరలో బాపు కళాక్షేత్రం పనులు
- ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురంలో బాపు పుట్టడం ఈ ప్రాంతానికే గర్వకారణం. దర్శకుడిగా , చిత్రకారుడిగా తెలుగువారి గుండెల్లో బాపు చెరగని ముద్ర వేశారు. ఆయన గొప్పతనాన్ని తెలుగువారి మనసుల్లో పదిలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఆయనకు ఇష్టమైన గోదావరి తీరంలో ఘాట్‌ను ఏర్పాటు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించాం. త్వరలో బాపు పేరిట కళాక్షేత్రాన్ని కూడా నిర్మిస్తున్నాం. దీనికి ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసింది.

చెరగని ముద్ర బాపు బొమ్మలు

నేడు నాల్గవ వర్ధంతి

నరసాపురం టౌన్:

అందాలు చిందే పారిజాతం కొమ్మలు బాపు గీసిన బొమ్మలు, తీసిన చిత్రాలు. అయన మనలో లేకపోయినా... ఇవి మాత్రం అందరి మనసుల్లో చెరగని ముద్రగా నిలిచిపోయాయి. నరసాపురం స్టీమర్ రోడ్‌లోని నిడమోలు వారి నివాసంలో జన్మించిన బాపు ప్రాథమిక విద్య టేలర్ హైస్కూల్‌లోనే అభ్యసించారు. ఆ తరువాత మద్రాసు వెళ్లిన బాపు ఉన్నత విద్యను అభ్యసించి సినీరంగంలో దర్శకుడిగా ప్రఖ్యాత గాంచారు.అయితే ప్రతి ఏటా ఆయన పుట్టిన ఊరుకు వచ్చి బంధువులతో ఒకరోజు ఉల్లాసంగా గడిపేవారు. గోదావరిపై ఉన్న మమకారాన్ని తన ప్రతి చిత్రంలో అందంగా చూపించేవారు. సినీరంగంలో, చిత్రకారుడిగా బాపు ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచి పుట్టిన ఊరుకు వన్నెతెచ్చారు. అందుకే బాపు భావితరాలకు చెరగని ముద్రగా నిలవాలని భావించిన ఎమ్మెల్యే మాధవనాయుడు ఆయన విగ్రహాన్ని గోదావరి తీరంలో ఏర్పాటు చేయాలని యోచించారు. ఈ ఆలోచనకు అమెరికాలోని తెలుగు అసోసియేషన్ తానా అండగా నిలిచింది. కాంస్య విగ్రహానికి తమవంతు సాయంగా రూ.10 లక్షలు అందించారు. ఇక ప్లాట్‌పారం, ఇతర పనులకు ఎంపీ తోట సీతారామలక్ష్మి మరో రూ.5 లక్షలు ఇచ్చారు. ఈ నిధులతో 2014లో లలితాంబ రేవు వద్ద ఏడు అడుగుల బాపు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తాడేపల్లిగూడేనికి శిల్పి దేవయాని దీన్ని రూపొందించారు. ఇదే ఏడాది బాపు జయంతి రోజు డిసెంబర్ 15న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం బాపు ఘాట్‌గా ప్రసిద్ధిగాంచింది. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఘాట్‌కు సమీపంలోనే రెస్టారెంట్, బోట్ షికారు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పనులు చివరి దశలో ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం బాపు కళాక్షేత్రానికి రూ.40 లక్షలు కూడా కేటాయించింది. ఇంకా పనులు ప్రారంభం కావాల్సి ఉంది. డిసెంబర్ 15న బాపు జయంతి వేడుకల్ని ప్రభుత్వం అధికారికంగా ఇక్కడే నిర్వహిస్తున్నది.





లలితాంబ ఘాట్‌లో బాపు కాంస్య విగ్రహం



తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే యాలి వెంకట మధుసూదనరావు (నాని) 57వ జన్మదిన వేడుకలు తాడేపల్లిగూడెం కొబ్బరితోటలోని ఆయన స్వగృహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాల రావు కేక్ కట్‌చేశారు. నాని తమిళనాడులోని దేవాలయానికి కుటుంబ సభ్యులతో వెళ్లడంతో పార్టీ నాయకులు, నాని మిత్రబృందం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు..



కొబ్బరి బొండాల ప్రదర్శన

రైతు అవసరాలకు ఎన్ని కోట్లైనా వెచ్చిస్తాం

బడ్జెట్‌ను పూర్తిగా వినియోగించుకోండి

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలో సంకల్పసిద్ధి కార్యక్రమం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

రైతు అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్లైనా వెచ్చిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే ప్రత్యేకంగా రూ.18వేల కోట్లతో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించామని తెలిపారు. ఆమొత్తాన్ని వినియోగించుకుంటే అదనంగా మరో రూ. 1000 కోట్లు కేటాయించేందుకు సిద్ధమని మంత్రి ప్రకటించారు. వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం సంకల్పసిద్ధి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి విచ్చేశారు. ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. తొలుత మంత్రి సోమిరెడ్డి కృషి విజ్ఞాన కేంద్రం పరిపాలనా విభాగం అదనపు భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సంకల్పసిద్ధి కార్యక్రమంలో మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ 2022 నాటికి వ్యవసాయ ఆదాయాన్ని పెంచేలా యాంత్రీకరణ విధానాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. రైతులు ఏ పని ముట్టు కొన్నాసరే ప్రభుత్వం రాయితీ ఇస్తుందని స్పష్టం చేశారు. ఉద్యానశాఖకు ఈ ఏడాది రూ.1460 కోట్లు నిధులు కేటాయించామని చెప్పారు. తుంపర, బిందు సేద్యం పెంపొందించడానికి రూ. 450 కోట్లు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టల కింద అధిక నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు 850 ట్రాక్టర్‌లను రైతు క్షేత్రం ద్వారా మంజూరు చేస్తున్నాం. అవసరమైతే మరింతగా పెంచుతాం. రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలవైపు వెళ్లాలి. దానికోసం ప్రభుత్వం ఆర్థికంగా సహకారం అందిస్తుది. శూన్యబడ్జెట్‌లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రేమ్‌జీ సంస్థ రూ. 100 కోట్లు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని సందర్శించేందుకు ఇతర దేశాల నుంచి పెద్దపెద్ద శాస్త్రవేత్తలే వస్తున్నారు. సేంద్రియ సాగుపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ లోటును భర్తీ చేయాలని మంత్రి కోరారు.



సంకల్ప ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రులు, ఎంపీలు, నాయకులు



సంకల్పంతో సిద్ధి కరపత్రాల విడుదల



కృషి విజ్ఞాన కేంద్రం భవనం రెండో అంతస్థును ప్రారంభిస్తున్న మంత్రులు



సంకల్పసిద్ధి ప్రతిజ్ఞను ఎల్ఈడీపై తిలకిస్తున్న నాయకులు, రైతులు

పెట్టుబడులు తగ్గించుకోవాలి
- మంత్రి మాణిక్యాలరావు



రైతులు పెట్టుబడులు తగ్గించుకుని వ్యవసాయ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సూచించారు. ఆరోగ్యవంతమైన పంటలను సాగు చేయాలని తెలిపారు. మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఇజ్రాయిల్ టెక్నాలజీ ఉపయోగించి విత్తనాలు, ఉద్యాన పంటలు ఉత్పత్తి చేసే ప్రతిభ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాలు అభివృద్ధి చేపడుతున్నట్టు మంత్రి తెలిపారు. జిల్లాకు అదనంగా 350 యాంత్రీకరణ పరికరాలు మంజూరుకు మంత్రి సోమిరెడ్డి ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

నకిలీ విత్తనాలు వద్దు



ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు లేకుండా చూడాలని ఎంపీ మాగంటి బాబు తెలిపారు. పట్టిసీమ ద్వారా సాగునీరందించడంతో రూ.10 వేల కోట్లు ఆదాయం లభిస్తుందన్నారు. ఎంపీ తోట సీతరామలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున బడ్జెట్‌ను కేటాయిస్తుండడంతో రాష్ట్రంలో వ్యవసాయ, ఆక్వా వంటి రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. డిమాండ్‌కు తగ్గట్టుగా పంటలను మాత్రమే రైతులు ఉత్పత్తి చేయాలని ఎంపీ గోకరాజు గంగరాజు తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం దృశ్యం



ప్రదర్శనలో మొక్కలు, పండ్లు, కూరగాయలు

సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ




సంకల్పసిద్ధి ప్రతిజ్ఞను ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు చేయించారు. ఉద్యానవన విశ్వవిద్యాలయంలో చేస్తున్న పరిశోధనలు రైతులకు అందేలా చూడాలని సూచించారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతిరైతు వ్యవసాయ రంగంలో రాణించాలన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు కృషి చేసిన మంత్రి సోమిరెడ్డికి జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు కృతజ్ఞతలు తెలిపారు, రెండింతలు ఆదాయం పెంచడమే ధ్యేయంగా ఉద్యానశాఖ కృషి చేస్తోందని వైస్‌చాన్సలర్ చిరంజీవి చౌదరి తెలిపారు. దీర్ఘకాలిక రుణాలకు 6 శాతం వడ్డీ రాయితీ కొనసాగించాలని డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల రత్నం మంత్రి సోమిరెడ్డిని కోరారు. సమావేశంలో రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, ఆర్‌వీఎస్‌కెరెడ్డి, కరుణశ్రీ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సంకల్పసిద్ధి బ్రోచర్‌ను సమావేశంలో మంత్రి ఆవిష్కరించారు.



మంత్రులకు జ్ఞాపికలు అందిస్తున్న మాగంటి తనయుడు

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ ఆక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హర్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'సంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అస్సాం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?



ఎ) షై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తలాల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ బంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణబీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ స్మార్ట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కోరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్తుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అస్సాం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్


28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలేజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జోహాన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. 'జాట్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టులకు కంప్యూటర్ మీద నిమిషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్తోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారిసిస్
సి) స్టైనోసిస్ డి) ఆస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనుగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపొడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సుల్లో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) బి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.
విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజీలు ఉంటాయి. మొదటి స్టేజిని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఎ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్ఒ, ఐఎన్‌జెఎస్ఒ, ఐఎన్‌పిహెచ్ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
• **పీజీ డిప్లొమా**
విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు
• **బిగ్ డేటా అనలిటిక్స్**
కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
• **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**
కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఆంధ్రజ్యోతి 12
చింతలపూడి
గురువారం 31 ఆగస్టు 2017
చింతలపూడి । కామవరపుకోట । లింగపాలెం

ముగిసిన స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

లింగపాలెం : లింగపాలెం మండలంలో స్వయం సోపానం ఉపాధి ఇంటర్వ్యూలు బుధవారంతో ముగిశాయి. ఎంపీడీవో కృష్ణకుమారి విలేకరులతో మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ, బీసీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించామని, బుధవారం లింగపాలెం గ్రామీణ గోదావరి బ్యాంక్ అధికారులు, కార్యాలయం సిబ్బందితో అభ్యర్థులకు ముఖాముఖీ నిర్వహించామని అన్నారు. మండల వ్యాప్తంగా 980 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 480 మంది అర్హులను ఎంపిక చేశామని ఆమె తెలిపారు.

ఉద్యోగి స్వరం



వీఆర్వోలకు ప్రమోషన్ కల్పించాలి

కొండపల్లి శ్రీనివాసరావు, వీఆర్వోల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి, చింతలపూడి

2008లో ఎంపికైన వీఆర్వోలకు అర్హతను బట్టి ప్రమోషన్‌ను కల్పించాలి. గతంలో జారీ చేసిన జీవో ద్వారా జూనియర్ అసిస్టెంట్ స్కేలు పొందే వారికి సీనియర్ అసిస్టెంట్ల స్కేల్ పొందేలా 40 శాతం వీఆర్వోలకు ప్రమోషన్లు ఇచ్చారు. 2008 నుంచి స్కేల్‌ను నిలుపుదల చేశారు. దీని వలన పదేళ్లుగా న్యాయం జరగడం లేదని అర్హత గల వారికి ఆవేదనగా ఉంది. దీనిని సవరించి 2008లో ఎంపికై పనిచేస్తున్న వీఆర్వోలకు అర్హులైన వారికి జీవోలు అమలు చేస్తూ సీనియర్ అసిస్టెంట్‌లుగా, ఆర్ఐలుగా ప్రమోషన్లు కల్పించాలి.

● చింతలపూడి



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ గురువారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

బోయగూడెం, బట్టువారిగూడెం, నాగిరెడ్డిగూడెం, మారుతినగర్, నందమూరికాలనీ, గాంధీనగర్, పాతచింతలపూడి, సమ్మిటవారిగూడెం, మోడల్‌కాలనీ, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	వీఐపీ-2
శ్రీరత్న	వివేకం
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక



వైయస్ఆర్ కాలనీలో ఊరేగుతున్న వినాయకుడు



గాంధీనగర్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం

గణేశ్ మహరాజ్‌కీ జై

● వాడవాడలా వినాయక నిమజ్జనాలు ● ఉత్సాహంగా పాల్గొన్న యువత

చింతలపూడి : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతలపూడిలో పలు శిబిరాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహాలకు శిబిరాల నిర్వాహకులు ఉదయమే పత్రితో పూజలు జరిపి ట్రాక్టర్ల ద్వారా గ్రామోత్సవం నిర్వహించారు. తీన్‌మార్ డప్పులు, డ్యాన్స్‌లు, చిత్రవిచిత్ర వేషాధారణలతో నిర్వహించిన ఊరేగింపులు గ్రామస్థులను అలరించాయి. ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించిన అనంతరం తమ్మిలేరు రిజర్వాయరులో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

గణనాథునికి పంచ హారతులు

కామవరపుకోట : కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రహ దారిలో నెలకొల్పిన వినాయక ఉత్సవమూర్తికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా స్వామివారికి ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించి అనంతరం గోదావరి అమ్మవారికి ఇచ్చే రీతిలో గణనాథునికి అందించిన పంచహారతులు భక్తులను అమితంగా ఆకట్టు కున్నాయి. స్వామివారికి 108 రకాల స్వీట్లు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. భారీగా అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం స్వామివారి నిమజ్జనోత్సవం నిర్వహించారు. అదే విధంగా పలు గ్రామాలలో వినాయకచవితి వేడుకల్లో భాగంగా స్వామివారి నిమజ్జన కార్యక్రమాలను మేళతాళాలతో, చిత్ర విచిత్ర వేషాలతో వైభవంగా నిర్వహించారు.



కోతమిషన్ సెంటర్‌లో గణేశ్ యువసేన ఆధ్వర్యంలో వినాయకుడిని ఊరిగిస్తున్న దృశ్యం



కామవరపుకోటలో నిమజ్జనానికి తరలుతున్న గణనాధుడు

'పవర్ కోసం పరితపించే వ్యక్తి కాదు పవన్‌కల్యాణ్'

చింతలపూడి : పవన్ కల్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా పంచాయతీ కాంప్లెక్స్ వద్ద జనసేన సేవాదళ్ సభ్యులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన సభ్యుడు టి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ పవర్ కోసం కాదని, ప్రశ్నించడం కోసం అనే నినాదంతో పార్టీని పెట్టరన్నారు. ఆయన కార్యకర్తల ఎంపికలో వినూత్న విధానాన్ని అనుసరిస్తున్నారని, సామాజిక సమస్యలు, దేశభక్తి, సమాజం పట్ల అవగాహన ఉండి పోరాట పటిమ కలిగినవారినే జనసేన పార్టీలో సభ్యులుగా ఎంపిక చేసి దేశంలోనే ఒక నూతన అధ్యాయానికి నాంది పలికారని ఆయన అన్నారు. పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా చింతలపూడిలో 30 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.ముత్తయ్య, మల్లూరి రమేష్, డాక్టర్ పాషా, పోతుల శ్రీను, జోసెఫ్, నాగబాబు, యేసుబాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

150 ఇళ్ళు నిర్మించడమే లక్ష్యం

లింగపాలెం : 2017-18 ఏడాదికి సంబంధించి సుమారు 150 ఇళ్ళు లబ్ధిదారులు నిర్మించుకునేలా లక్ష్యంగా పెట్టుకున్నామని హౌసింగ్ ఈఈ ప్రసాద్ తెలిపారు. లింగపాలెం మం డలం యడవల్లి గ్రామంలో బుధవారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 సంవత్సరంలో సర్వే ప్రకారం సుమారు 444 లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకునేందుకు ఎంపిక చేశామని, దానిలో 2016-17 ఏడాదిలో సుమారు 150 మందికి ఇళ్ళు మంజూరు చేశామని, మిగిలిన 294 లబ్ధిదారులును విచారణ చేసి ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపిక చేసిన జాబి తాను ఉన్నతాధికారులకు నివేదిస్తామని, తద్వారా ఎంతమంది ఇళ్ళు నిర్మించుకునేందుకు ముందుకు వస్తే అందరికీ ఇళ్ళు మంజూరు చేస్తామన్నారు.



లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న హౌసింగ్ ఈఈ ప్రసాద్

సీపీఎస్ సదస్సుకు తరలిరావాలి

చింతలపూడి : విజయవాడలో సెప్టెంబరు 1న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తరలిరావాలని వీఆర్వోల ఏలూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహిస్తున్నామని, అన్ని శాఖల సీపీఎస్ ఉద్యోగులు సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేత్రదానం

చింతలపూడి : వెంకట్రామాబాద్‌కు చెందిన లోక్‌సత్తా సభ్యుడు ఎన్.రాధాకృష్ణ (75) గుండెపోటుతో మరణించారు. ఆయన కళ్లను కుటుంబ సభ్యులు మదర్‌థెరిస్సా ఫౌండేషన్‌కు దానం చేశారు. ఏలూరు రెడ్‌క్రాస్, బ్లడ్‌బ్యాంక్ నుంచి నిపుణులు వచ్చి ఆయన రెండు కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యదర్శి ఎ.అప్పారావు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 34 మంది నుంచి ఇప్పటి వరకు 66 కార్నియాలను సేకరించామని తెలిపారు.

అటూ..ఇటూ

వేలాదిగా అభ్యర్థులు : ఇంటర్వ్యూ వాయిదా

నిడమర్రు: బుధవారం డీసీసీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో 50 యూనిట్లకు సంబంధించి దరఖాస్తులు 4 వేలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులంతా ఉదయం 10 గంటలకే ఎంపీ డీవో కార్యాలయానికి రావడంతో నిబంధనలు ప్రకారం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో బయోమెట్రిక్ విధానంలో వేలి ముద్రలు వేసే అవకాశం కూడా లేకపోయిందని చెబుతు న్నారు. 3 వేల మంది అభ్యర్థులు ఒక్కసారిగా రావడంతో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పంపించారు. త్వరలోనే అభ్యర్థులకు మరో తేదీ ప్రకటిస్తామని తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి

దెందులూరు : ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా విధిగా మరుగుదొడ్డి కలిగి ఉండడంతోపాటు విధిగా వాడాలని, మరుగుదొడ్లలో ఎవైనా అవకతవకలు జరిగాయా అనే దానిపై కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని పెదవేగి తహసీల్దార్ నజీముల్లాషా అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అమలు, మరుగుదొడ్లు, అంగన్‌వాడీలు, ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక వసతులు, నిర్మాణాలు ఎలా ఉన్నాయనే అంశాన్ని పరిశీలించేందుకు బృందం సభ్యులతో సహా తహసీల్దార్ నజీముల్లాషా పర్యటించి పలుగ్రామాల్లోని మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రజలు పారిశుధ్య పరిరక్షణకు స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన సూచించారు.

ఉద్యోగి స్వరం



వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

పవిరిశెట్టి రామకృష్ణ, అధ్యక్షుడు, వీఆర్‌ఏల సంఘం, పెదవేగి మండలం

రెవెన్యూ వ్యవస్థలో క్షేత్రస్థాయిలో అత్యంత కీలకమైన గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్‌ఏ) సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారంగా మారింది. క్షేత్రస్థాయిలో అన్ని పనుల్లో కీలకంగా ఉండే వీఆర్‌ఏల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం న్యాయం కాదు. వీఆర్‌ఏలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, రూ.10,500 జీతం ఇవ్వాలి. ఇళ్ళ స్థలాలు ఇచ్చి, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో ఇల్లు కట్టుకోవడానికి రుణం అందించాలి.

● పెదవేగి

జల రవాణా కోసం భూమి సర్వే పనులు

పెదపాడు : కాకినాడ-విజయవాడ పట్టణాల మధ్య జల రవాణా ఏర్పాటుకు కృష్ణా కాలువ వెంబడి విస్తరణ పనులను చేపట్టేందుకు గాను భూమి సర్వే పనులను రెవెన్యూ, సర్వే అధికారులు బుధవారం నిర్వహించారు. హిమ్ లాండ్ వాటర్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ సర్వే పనులను చేపట్టారు. పెదపాడు మండల పరిధిలో ఉన్న మొత్తం ఎనిమిది గ్రామాల్లో ఈ సర్వే పనులు జరుగుతున్నట్లు పెదపాడు మండల సర్వేయరు పి.సత్యనారాయణమూర్తి తెలిపారు. వట్లూరు, కలపర్రు, గోగులపాడు, పునుకొల్లు, పెదపాడు, వసంతవాడ-1, వసంతవాడ-2, అమృతలింగపేట తదితర గ్రామాల్లో ఈ సర్వే పనులు జరుగుతున్నాయన్నారు. కాకినాడ నుంచి విజయవాడ వరకు విస్తరించి ఉన్న కాలువను విస్తరించి జల రవాణాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జల రవాణాను ఏర్పాటు చేయడం ద్వారా జల మార్గంలో సరుకుల రవాణా తక్కువ ఖర్చుతో సులభతరమవుతుందని అధికారులు చెబుతున్నారు. విస్తరణ జరగబోయే గ్రామాల్లో ఏ ఏ అంశాల ప్రాతిపదికన రైతుల నుంచి వివరాలు సేకరించాలి తదితర అంశాలపై ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులకు ఇప్పటికే ఉన్నతాధికారులు నిర్దేశించారు.



కాలువ విస్తరణ కోసం సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

సర్వేతో రైతుల్లో నెలకొన్న ఆందోళన...

జల రవాణా కోసం ప్రభుత్వం కాకినాడ నుంచి విజయవాడ వరకు కాలువను విస్తరించే పనుల్లో భాగంగా కాలువ వెంబడి ఉన్న భూములను తీసుకోనుండటంతో రైతులు, ఆయా భూముల యజమానుల్లో ఆందోళన నెలకొంది. కాలువ వెంబడి ప్రభుత్వం భూములను ఏవిధంగా, ఎంతమేర తీసుకుంటుంది, తీసుకున్న భూములకు ఏవిధంగా నష్టపరిహారం చెల్లిస్తారోనన్న చర్చ రైతుల్లో జరుగుతోంది. దీనిపై అధికారులు సరైన స్పష్టత ఇస్తే గాని తమలో ఆందోళన తొలగిపోదని, అధికారులు ఆ దిశగా సర్వేకు ముందుగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.



కుళ్ళిన నాసిరకం కోడి గుడ్లను ప్రభుత్వ విప్ ప్రభాకర్‌కు చూపిస్తున్న గర్భిణి

అంగన్వాడీ ద్వారా కుళ్లిన కోడిగుడ్ల సరఫరాపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం

ఏలూరుటూటౌన్ : కొప్పాక అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నాసిరకం కుళ్ళిన కోడిగుడ్ల పంపిణీపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం కొప్పాకకు చెందిన మెట్లపల్లి సంధ్య ప్రభుత్వ విప్‌ను కలిశారు. ఈ సందర్భంగా గర్భిణి మెట్టపల్లి సంధ్య తనకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా రెండు కోడిగుడ్లు ఇచ్చారని, అవి కుళ్ళిపోయి ఉన్నాయని ప్రభాకర్‌కు వివరించారు. దీనికి స్పందించిన ప్రభాకర్ కోడిగుడ్లు సరఫరా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే గ్రామంలో చాలా మంది మహిళలకు కూడా ఇలాగే కుళ్ళిపోయిన గుడ్లు ఇవ్వడం పట్ల చింతమనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తే ఎంతటివారినైనా సహించేదిలేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంపై విచారణ జరిపి త్వరలో నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు చింతమనేని ఆదేశాలు జారీ చేశారు.



వట్లూరులో గణపతి పూజలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ఘనంగా సాగుతున్న చవితి ఉత్సవాలు

వట్లూరు (పెదపాడు) : పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో జరుగుతున్న వినాయకచవితి నవరాత్రి సంబరాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణపతికి పూజలు నిర్వహించారు.

గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్‌కు గ్రామ సర్పంచ్ గంచిరీ దేవీకారాణి, వడ్డీకాసులు దంపతుల ఆధ్వర్యంలో పండితులు స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని దీవెనలు అందరికీ లభించి సంతోషంగా ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో వట్లూరు నీటి సంఘం అధ్యక్షుడు కొమ్మన లక్ష్మణమోహన్ (బుడ్డి), వట్లూరు సొసైటీ అధ్యక్షుడు కొమ్మన వెంకటశ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాగర్, విఘ్నేశ్వర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ సెమినార్‌లో అవార్డు అందుకుంటున్న గద్దె సతీష్‌బాబు

జాతీయ సెమినార్‌లో పాల్గొన్న రైతు గద్దే సతీష్‌బాబు

దెందులూరు : రోజులు ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మనుషులకు అవసరమయ్యేది మాత్రం రోగంలేని నాణ్యమైన మంచి ఆహారమేనని, అలాంటి ఆరోగ్యమైన ఆహారం కావాలంటే పశువులతో కూడిన సహజసిద్ధమైన సంప్రదాయ వ్యవసాయమే మంచిదని పశ్చిమగోదావరిజిల్లా దెందులూరు మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఆదర్శ రైతు గద్దె సతీష్‌బాబు అన్నారు. బుధవారం ఉత్తరాఖండ్‌లోని అగ్రికల్చర్ యూనివర్శిటీలో నేషనల్ సెమినార్‌లో ముఖ్యఅతిథిగా గద్దె సతీష్‌బాబు పాల్గొన్నారు. డాక్టర్ మనిషా తివారీతోపాటు పలు రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్న ఈ సదస్సులో పాల్గొన్న సతీష్‌బాబు లఘుచిత్రం ద్వారా శాస్త్రవేత్తలకు సంప్రదాయ వ్యవసాయంపై వివరించి వారి మన్ననలు పొందడంతోపాటు ప్రశంసాపత్రాన్ని డాక్టర్ మనిషాతివారీ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.

పెదవేగి ఎస్సైగా క్రాంతిప్రియ బాధ్యతల స్వీకరణ



ఎస్సై క్రాంతిప్రియ

పెదవేగి : పెదవేగి ఎస్సైగా వి.క్రాంతిప్రియ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 9.30గంటలకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆమె ఆపై రికార్డుల్లో తొలిసంతకం చేసి, బాధ్యతలు స్వీకరించారు. క్రాంతిప్రియ ఇప్పటివరకు ఏలూరు మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్సైగా పనిచేసి, బదిలీపై పెదవేగి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన వీరంకి రామకోటేశ్వరరావు ఏలూరు 1టౌన్ ఎస్సైగా బదిలీపై వెళ్ళారు. పెదవేగి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతిప్రియ మాట్లాడుతూ మండలంలో సమస్యల పరిష్కారంలో సామరస్య ధోరణితో వ్యవహరిస్తామన్నారు. చిన్న విషయాన్ని పెద్దదిగా చేసి, సమస్యగా భావించకుండా వివాదాలు పరిష్కారం కావడంలో ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

వైభవంగా ఉత్సవాలు

పెదవేగి : గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రతి గ్రామంలోనూ వాడవాడలా గణపతి నామజపం మారుమోగుతోంది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు ప్రత్యేకపూజలు చేసిన భక్తులు గణపతి నామ కీర్తనలతో విఘ్ననాయకుడ్ని కీర్తించారు. రోజుకో అలంకరణలో వినాయకుడ్ని అలంకరించి భక్తిని చాటుకుంటున్నారు.

భారీ ఊరేగింపులు, నిమజ్జనాలు

దెందులూరు : మండలంలోని పలు గ్రామాల్లో భారీ ఊరేగింపులు నిర్వహించారు. బ్యాండ్, సన్నాయిలతో చిత్రవిచిత్రవేషధారణలతో గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దెందులూరు, చల్లచింతలపూడి, రామారావుగూడెం, కొవ్వలి, పోతునూరు ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ఎంఆర్ టీకా లక్ష్యం

● **డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ తిరుమలరావు**

పెదవేగి : తట్టు(మీజిల్స్), రుబెల్లా(ఎంఆర్) టీకాతో పలు వ్యాధులనుంచి చిన్నారులకు రక్షణ లభిస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) కన్సల్టెంట్ డాక్టర్ బి. తిరుమలరావు తెలిపారు. 9 నెలల వయసున్న చిన్నారుల దగ్గరనుంచి 15 ఏళ్ళ లోపు పిల్లలకు పలు రకాల వ్యాధులనుంచి రక్షణగా వేస్తు న్న ఎంఆర్ టీకాలు సక్రమంగా వేస్తున్నారో, లేదో తెలుసుకోవడానికి గానూ డబ్ల్యూహెచ్‌వో కన్సల్‌టెంట్ తిరుమలరావు ఆధ్వర్యంలో పెదవేగి మండలం లక్ష్మీపురంలో బుధవారం ఇంటింటి సర్వే చేశారు. ప్రతి ఇంటికి వెళ్ళి 15ఏళ్ళలోపు చిన్నారులు ఉన్నారా, ఉంటే వారికి టీకా వేశారా లేదా అని తెలుసుకున్నారు. ఎంఆర్ టీకా వేసినట్లుగా పత్రం ఇచ్చారా, చేతికి ఇం కు మార్క్ వేశారా, లేదా అనికూడా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుమలరావు మాట్లాడుతూ తట్టు ఒక ప్రాణాంతక వ్యాధి అని, దీని కారణంగా చిన్నారులకు న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయన్నారు. అలాగే రుబెల్లా గర్భంతో ఉన్న మహిళకు సోకితే ఆ ప్రభావం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని చెప్పారు. కంటిలోపాలు, వినికిడి లోపాలు, మెదడు సంబంధ, గుండె సంబంధిత లోపాలు వస్తాయని, ఈ వ్యాధులనుంచి చిన్నారులను రక్షించడానికే ఎంఆర్ టీకా దోహదపడుతుందన్నారు. చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ టీకాలను వేయించాలని డాక్టర్ తిరుమలరావు సూచించారు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ కార్యాలయ పర్యవేక్షకుడు ప్రసాద్, పెదవేగి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ జి.రవికుమార్, లక్ష్మీపురం ఏఎన్ఎం ఎస్కే.సలీమా ఉన్నారు.



ఇంటింటి సర్వే చేస్తున్న డబ్ల్యూహెచ్‌వో కన్సల్‌టెంట్ బృందం



ముఖాముఖిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధి రుణాల దరఖాస్తుకు ముగిసిన గడువు

పెదవేగి : స్వయం ఉపాధి సోపానం పథకంలో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ముగిసింది. మండలంలోని అన్ని గ్రామాలనుంచి దరఖాస్తుదారులు రావడంతో మండల పరిషత్ కార్యాలయం కిక్కిరిసింది. ఏలూరు ఆర్‌ఆర్‌పేట, సత్రంపాడులోని సహకార సంఘ బ్రాంచిల పరిధిలో రుణాల మంజూరుకు అనువుగా దరఖాస్తులను పరిశీలించారు. వచ్చిన దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన వారిని ఎంపిక చేసి, రుణాలను అందిస్తామని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య తెలిపారు.



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటి పైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌరూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

ఎందుకీ గందరగోళం

(1వ పేజీ తరువాయి)
అవివాహితుల నివాసాలు గుర్తించడం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో వీరికి ఉన్న అర్హతలు నమోదు చేసే ప్రక్రియ చాలా వేగంగా సాగింది. కాని కొందరు కావాలని అధికారులను తప్పుదారిపట్టించగా, మరికొందరు ఉన్నవి లేనట్టుగా చూపారు. వీటినే నమోదు చేసుకున్నారుగాని సరైన రీతిలో ధృవీకరించలేకపోయారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో గడిచిన ఆరు నెలలుగా ఆర్‌అండ్‌ఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అప్పటి సబ్ కలెక్టర్ షాన్ మోహన్ విరామం లేకుండా పనిచేశారు. భూసేకరణపై ఎంత దృష్టి పెట్టారో పరిహారం చెల్లింపు విషయంలోనూ అంతకంటే రెట్టింపుగానే పనిచేశారు. దీంతో ఈ రెండు మండలాల్లో ఏళ్ళ తరబడి సాగిన ఉద్యమాలు సన్నగిల్లాయి. మరోవైపు ప్రశ్నించే వారి సంఖ్య తగ్గింది. ప్రభుత్వానికి తలనొప్పిగా మారి అనేక వివాదాలు మరుగున పడ్డాయి. ఒకవైపు జిల్లా కలెక్టర్ భాస్కర్, సబ్ కలెక్టర్ షాన్‌మోహన్ చొరవతోనే ఇదంతా సాధ్యమైందని నిర్వాసితులు కీర్తించారు. భూసేకరణ సవరణ చట్టం ప్రకారం ఎకరాకు 10.5 లక్షలు చెల్లించి నిర్వాసితులను కోటీశ్వరులను చేశారు. ఉన్న ఊరు, భూమి పోలవరం ప్రాజెక్టు నిమిత్తం వదులుకుని వెళ్తున్న వారికి తగిన న్యాయం చేసినట్టయ్యింది. కాని ఇదే క్షణంలో పరిహారం జాబితాలో తప్పులు దొర్లాయి. ఒకటికి రెండుమార్లు గ్రామసభలు నిర్వహించి అర్హత లేనివారిని తొలగించారు. రక్త సంబంధీకులు పలానా ఆస్తిపై తమకే హక్కు ఉందని కోర్టులకు ఎక్కారు. పదుల సంఖ్యలో ఇలాంటి కేసులు నమోదయ్యాయి. కాని మిగతా వారికి ఎలాంటి జాప్యం లేకుండా సుమారు 600 కోట్లకుపైగానే చెల్లింపులు జరిగాయి. అప్పట్లో అధికారులు కేవలం దళారుల మాటే నమ్మారని కొందరు విస్తృతంగా ప్రచారం చేశారు.

మరి ఇప్పుడో.. :

ఒకవైపు చెల్లింపుల వ్యవహారం ముగిసిందని అధికారులు ధీమాగా చెబుతుండగా ఇప్పుడు తాజాగా ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీలో తప్పులు దొర్లాయని విమర్శలు ప్రారంభమయ్యాయి. దీర్ఘకాలికంగా ఒకేచోట నివాసం ఉన్నవారి పేర్లు ఈ జాబితాలో కనిపించలేకుండా పోయాయి. మొదటి నుంచి ఇలాంటి వాటిని పరిశీలించే క్రమంలో క్షేత్ర స్థాయి అధికారులు తొందరపాటు వైఖరి ప్రదర్శించారన్న విమర్శ ఉంది. అంతకంటే మించి కావాలనే కొందరికి అనుకూలంగానే ఈ జాబితాలను సిద్ధం చేశారా అనే అనుమానాలు లేకపోలేదు. ఇదంతా ఇప్పుడు ఆందోళనకు దారి తీస్తుంది. కుక్కునూరు నిర్వాసితులు పోలవరం ఎమ్మెల్యే ముడియం శ్రీనివాసరావును కలిశారు. తమ గోడు వినిపించారు. అసలు ఎందుకిలా జరిగిందో తెలుసుకుని తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. ఇంకోవైపు ఆర్ అండ్‌ఆర్ కింద తమకు వచ్చే పరిహారం కోసం ఎదురు చూస్తున్న అనేక మంది జాబితాలో తమ పేర్లు లేవని తెలిసిన తరువాత మంచంపట్టారు. ఇప్పుడు కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నారు. ఇదే ఊళ్ళో ఎన్నాళ్ళ నుంచో ఉంటున్నాం. అందరికీ తెలిసిందే. కాని మా పేరు జాబితాలో లేకుండా ఎలా మాయమయ్యాయనే ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే ఈ వివాదాన్ని ఒక కొలిక్కితేవాలని అధికారులు భావిస్తున్నారు. సబ్ కలెక్టర్ షాన్‌మోహన్ బదిలీ కావడంతో ఐటీడీఏ పీఓగా జాయింట్ కలెక్టర్ కోటేశ్వరరావును ఇన్‌చార్జిగా నియమించారు. ఇప్పుడు భారమంతా జాయింట్ కలెక్టర్ కోటేశ్వరరావు మీద పడింది. క్షేత్ర స్థాయిలో పనిచేసిన అధికారులు ఇచ్చిన నివేదికల మేరకే జాబితాలు రూపొందించారు. కాని వీటిలో తప్పులు దొర్లడం, వీటిని సవరించడం, బాధితులకు న్యాయం చేయడం అధికారుల ముందు ఉన్న ప్రధమ కర్తవ్యం.

జాబితాలో పేరు లేదని మనస్థాపంతో వివాహిత మృతి

కుక్కునూరు : పోలవరం పరిహారం జాబితాలో తమ కుటుంబం పేరు రాలేదని ఉప్పెర్ల శిరివెన్నెల(35) అనే వివాహిత గుండెపోటుతో మృతి చెందింది. బంధువల కథనం మేరకు గుండంబోరు గ్రామానికి చెందిన ఉప్పెర్ల శిరివెన్నెల, సుధాకర్‌లు భార్యభర్తలు. అయితే బుధవారం ఉదయం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పోలవరం ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందుకోవడానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను చదవడం జరిగింది. ఈ క్రమంలో ఉప్పెర్ల శిరివెన్నెల కుటుంబానికి పరిహారం జాబితాలో చోటు లభించలేదు. స్థానికంగానే ఉంటూ అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ జాబితాలో పేరు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైంది. అసలే పేద కుటుంబం ఆపై పరిహారం కూడా రాకపోవడంతో తాము ఎలా బ్రతకాలని తోటి బంధువులతో చెప్పి తీవ్ర మనస్థాపానికి గురైంది. కాగా అప్పటికే గత రెండు రోజులుగా శిరివెన్నెల జ్వరంతో అనారోగ్యంతో బాధపడుతూ ఉంది. అంతలోనే పరిహారం రాలేదని బాధతో అక్కడే చాతి నొప్పంటూ కుప్పకూలింది. ఈ క్రమంలో బంధువులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు.


మృతి చెందిన శిరివెన్నెల (ఫైల్)


చాంపియన్‌షిప్ సీనియర్స్ టీమ్ విన్నర్‌గా నిలిచిన ఏపీ ఆటగాళ్ళకు ట్రోఫీని అందజేస్తున్న ఎంపీ మాగంటి బాబు

బ్యాడ్మింటన్ విజేతలు ఆంధ్ర, కేరళ

ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్

భీమవరం ఎడ్యుకేషన్ : భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్‌లో గోకరాజు గంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ అంతర్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు బుధవారం రసవత్తరంగా సాగాయి. పోటీల్లో ఛాంపియన్‌షిప్ సీనియర్ టీమ్ విన్నర్‌గా ఆంధ్రప్రదేశ్ నిలవగా, జూనియర్స్ టీమ్ విన్నర్‌గా కేరళ ఆటగాళ్ళు నిలిచారు. సీనియర్స్ టీమ్ రన్నర్‌గా కేరళ ఆటగాళ్ళు, జూనియర్స్ టీమ్ రన్నర్‌గా ఆంధ్రప్రదేశ్ ఆటగాళ్ళు నిలిచారు. ఫైనల్స్‌లో మెన్స్ సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా డేనియల్ ఫ్రెడ్(కర్ణాటక) నిలిచాడు. ఉమెన్స్ సింగిల్స్ విభాగంలో వైష్ణవి(తెలంగాణ) విజేతగా నిలిచింది. మెన్స్ డబుల్స్ విభాగంలో ప్రకాష్‌రాజ్, వైభవ్(కర్ణాటక)లు విజేతలుగా నిలిచారు. ఉమెన్స్ డబుల్స్ విభాగంలో వినీల, వర్షిణి(తమిళనాడు)లు విజేతలుగా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో గౌస్‌షేక్, సోనికాసాయి(ఏపీ) విజేతలుగా నిలిచారు. బాలురు సింగిల్స్ అండర్-19 విభాగంలో సతీష్‌కుమార్(కేరళ) ఆటగాడు విన్నర్‌గా నిలవగా, బాలికల సింగిల్స్ అండర్-19విభాగంలో కె.ప్రీతి(ఆంధ్రప్రదేశ్) విజేతగా నిలిచింది. బాలురు డబుల్స్ అండర్-19విభాగంలో బి అమ్రిత్, జాన్‌దయాన్(కేరళ) విజేతలుగా నిలిచారు. బాలికల డబుల్స్ అండర్-19విభాగంలో వి.నీల, వర్షిణి(తమిళనాడు) క్రీడాకారిణిలు విజేతలుగా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్ అండర్-19విభాగంలో అమ్రిత్, ఆర్.ఫర్హత్(కేరళ)క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. ఛాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్‌ను, ట్రోఫీలను ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) అందించారు. ముందుగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలు దేశంలో అందరికీ అవసరమని, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మరో ముఖ్యఅతిథి ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు(కలువపూడి శివ) మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఇండియా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కున్నయ్యచౌదరి, సెక్రటరీ అంకమ్మచౌదరి, జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సుబ్బారావు, సెక్రటరీ సోమరాజు, క్లబ్ గౌరవాధ్యక్షుడు కృష్ణప్రసాద్, క్లబ్ సెక్రటరీ తటవర్తి కృష్ణబాబు పాల్గొన్నారు.


ఛాంపియన్‌షిప్ జూనియర్స్ టీమ్ విన్నర్‌గా నిలిచిన కేరళ ఆటగాళ్ళకు ట్రోఫీని అందజేస్తున్న మాగంటి బాబు, ఎమ్మెల్యే శివ

పూర్వ వైభవం వచ్చేనా..!

అంధకారంతో చాగల్లు సుగర్స్ ఫ్యాక్టరీ - వేతనాల కోసం కార్మికుల ఆందోళన బాట

రైతులకు రూ.19.04కోట్లు.. కార్మికులకు పది నెలల వేతనాలు బకాయి పడ్డ సంస్థ

చాగల్లు : జైపూర్ సుగర్స్ కంపెనీ ఆరు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన చక్కెర కర్మాగారం. రాష్ట్ర స్థాయిలోనే అత్యధికంగా చెరుకు క్రషింగ్ చేసిన ఫ్యాక్టరీ. రైతులకు మద్దతు ధర ప్రకటించడంలో మిగిలిన ఫ్యాక్టరీల కంటే ముందుగా ప్రకటించి కర్మాగారం పరిధిలో రైతుల అభిమానం చూరగొన్నది.. అయితే నేడు ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆర్ఆర్ చట్టం ప్రకారం సీజ్ చేయగా, రైతులు, కార్మికులు తమ సొమ్ములు చెల్లించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తున్నారు. రైతులకు చెరుకు రవాణా చేసినందుకు రూ.19.04 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. కార్మికులకు 10 నెలల వేతనాలతో పాటుగా మూడేళ్లుగా ఇతర బకాయిలు చెల్లించాల్సి ఉంది. కార్మికులు తమ వేతనాలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 15వ రోజుకు చేరాయి. మంత్రి కేఎస్.జవహర్, పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ సహా అన్ని రాజకీయ పార్టీలు నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు కార్మికులకు తమ సంఘీభావం ప్రకటించారు.

నేడు అమరావతిలో కీలక సమావేశం..

రాజధాని అమరావతిలో గురువారం మధ్యాహ్నం 3గంటలకు కీలక సమావేశం జరుగుతుంది. ఫ్యాక్టరీ సమస్యల పరిష్కారం దిశగా చర్చలు జరిపేందుకు జైపూర్ సుగర్స్ యాజమాన్యం, కొత్తగా భాగస్వామి అవుతుందని భావిస్తున్న కేసీపీ సుగర్స్ యాజమాన్యం ప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులు, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, కమిషనర్‌లు పాల్గొని ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కోసం సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారని అందరు భావిస్తున్నారు.


చాగల్లు జైపూర్ సుగర్ కంపెనీ

● కార్మికులను ఆదుకోవాలి

- నీరుకొండ వెంకట కృష్ణారావు, కార్మిక సంఘం అధ్యక్షుడు



కార్మికులు 10నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు చెల్లించాలని కోరుతూ గత్యంతరం లేని స్థితిలో 15 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాం. దొరికిన చోటల్లా అప్పులు చేశాం. పీఎఫ్ ఫండ్ రుణంగా తీసుకుని అదీ ఖాళీ చేసేశాం. అప్పు పుట్టే పరిస్థితి లేదు. కార్మికుల ఆకలి బాధలు తీర్చే విధంగా వెంటనే తక్షణ సహాయం చేయాలని కోరుతున్నాము.

● ఫ్యాక్టరీని ప్రారంభించాలి

- కంకటాల బుద్ధుడు, కౌలురైతు సంఘం నాయకుడు



ఈ ప్రాంత అభివృద్ధిలో జైపూర్ సుగర్స్ కంపెనీని ఎవరు మరచిపోలేరు. రైతుల బకాయిలు చెల్లించాలి. ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి. రైతులను కార్మికులను ఆదుకోవాలి. ఫ్యాక్టరీ మూత పడడం వల్ల ఆర్థికంగా చాల కుటుంబాలు చితికిపోయాయి.

రెండు నెలల వేతనాలు చెల్లించేందుకు అంగీకారం

కేఎస్.జవహర్, రాష్ట్ర మంత్రి



ఫ్యాక్టరీ సంక్షోభం పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. ప్రైవేట్ యాజమాన్యం వల్ల ప్రభుత్వ పరంగా చేసేది నామమాత్రమే. యాజమాన్యంతో చర్చించగా రెండు నెలల వేతనాలు తక్షణం చెల్లించడానికి అంగీకరించారు. అమరావతిలో జరిగే సమావేశంలో సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని భావిస్తున్నాను. రైతులకు, కార్మికులకు న్యాయం చేయడానికి తన పరిధిలో కృషి చేస్తున్నాను.

పరిహార..ఆగ్రహం



పేర్లు తొలగింపుపై నిర్వాసితుల ఆందోళన

అన్యాయం చేశారంటూ అర్హుల ఆవేదన

ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమక

న్యాయం చేయాలంటూ డిమాండ్

ఐటీడీఏకు 1500 మంది నిర్వాసితులు

భూములున్నాయి.. ఊరు లేదు!

కుక్కునూరు : ఈ చిత్రంలో కనబడుతున్న గ్రామం రాజీవ్ నగర్. అమరవరం రెవెన్యూలో ఉంది. 25 ఏళ్ల కిందట గోదావరి వరదలతో వలస వచ్చిన ప్రజలు మెరక ప్రాంతంలో నిర్మించుకున్నారు. గ్రామంలో 317 ఇళ్లు ఉండగా 550 మంది జనాభా ఉన్నారు. ఇందులో 80 శాతం మంది కేవలం కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారు.ఇంత వరకు బాగానే ఉంది. అసలు సమస్య ఏంటంటే ఈ గ్రామంలో ఉన్న రైతుల భూములకు పరిహారం చెల్లించారు. అయితే ప్రస్తుతం ఆ గ్రామం ఫుల్ రిజర్వాయర్ లెవెల్ (ఎఫ్ఆర్ఎల్) ప్రకారం పోలవరం ముంపులో లేదని జాబితాలో చోటు కల్పించలేదు. అయితే ఉన్న భూములు మొత్తం ముంపులోకి వెళ్లిపోయిన తరువాత గ్రామానికి మాత్రం జాబితాలో చోటు కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం ఇవ్వకపోతే ఎలా బతికేదని ప్రశ్నిస్తున్నారు. దీంతో బుధవారం కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయానికి భారీగా గ్రామస్తులంతా వాహనాలపై తరలివెళ్లి మాకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. దీనిపై తహసీల్దార్ నాగరాజు నాయక్ స్పందించి జిల్లా అధికారులకు మీ సమస్యను తీసుకెళతానని తెలిపారు.అయినా శాంతించని గ్రామస్తులంతా కెఆర్‌పురం ఐటీడీఏకు తరలివెళ్లారు. అనంతరం పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ దగ్గరకు వెళ్లి తమ ఆవేదన వెలిబుచ్చారు.దీంతో ఎమ్మెల్యే స్పందించారు. కలెక్టర్ కె.భాస్కర్‌కి గ్రామస్థుల సమస్యను ఎమ్మెల్యేకి విన్నవించారు. సెప్టెంబరు 5న కుక్కునూరు మండలానికి కలెక్టర్ వస్తారని..మీ సమస్య పరిష్కారమవుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఐటీడీఏ ముట్టడి


జేసీ రాకపోవడంతో ఏపీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న నిర్వాసిత బాధితులు

బుట్టాయగూడెం : పరిహారం.. పరిహాసమవ్వడంపై పోలవరం ముంపు మండలాల బాధితులు బుధవారం ఆందోళనకు దిగారు. విలీన మండలాల్లో ముంపు బాధితుల పరిహారం జాబితా మంగళవారం విడుదల చేశారు. అయితే ఈ జాబితాలో చాలా మంది పేర్లు గల్లంతయ్యాయి. దీంతో కెఆర్ పురం ఐటీడీఏను బుధవారం బాధితుల ముట్టడించారు.వాహనాలపై తరలివచ్చి ఆందోళనకు దిగారు. బాధితుల తాకిడిని తట్టుకోలేక అధికారులు కార్యాలయా నికి తాళాలు వేశారు. అర్హులందరికీ ప్యాకేజీ అందజేయాలని బాధితులు కోరారు. చదువులకు, బతుకుదెరువుకు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రీ సర్వే చేసి అర్హులందరికీ ప్యాకేజీ అందజేయాలని డిమాండ్ చేశారు. బుట్టాయగూడెం మండలం దొరమామిడిలో బాధితులకిచ్చిన భూముల సర్వే చేసి హద్దులు చూపాలని, పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు.తాటుకూరికొమ్ము రెవిన్యూ పరిధిలో అవార్డు పాసైన సర్వే నెం.385 భూములకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్‌కె గౌస్, బి.సత్యనారాయణ,పి.లక్ష్మణ్, డి.సాయిబాబు, కె.ముత్యాలరావు,మండల కార్యదర్శి టి.బాబూరావు పాల్గొన్నారు.

1800 మంది పేర్లు తొలగింపు..


కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వాసితుల ఆందోళన

కుక్కునూరు : పోలవరం నిర్వాసితులకు లబ్ధిని చేకూర్చే ఆర్అండ్ఆర్ జాబితాలో వందలాది మంది నిర్వాసితులకు అన్యాయం జరిగిందని.ఎన్నో ఏళ్లగా స్థానికంగానే ఉంటున్నా జాబితాలో చోటు లేకపోవడంతో నిర్వాసితులు తీవ్ర ఆవేదనకు గురవు తున్నారు. స్థానికంగా అన్ని ఆధారాలు ఉన్నా జీవనం కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్నారంటూ దాదాపు 1800 మందిని తొలగించారు.ఇదే క్రమంలో పలువురిని తొలగించకుండా జాబితాలోనే ఉంచారు.ఇక పెళ్లయిన వారి విషయంలోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొందరికి జాబితాలో చోటు కల్పించారు. ఇక పెళ్లికాని యువతులకు పెళ్లయినట్టు చూపించిన సంఖ్య వందల్లో ఉంది.అలాగే చదువుకోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారిని నాన్‌రెసిడెన్షియల్ అంటూ రిజెక్ట్ చేశారు. దీంతో వారంతా తమ దగ్గర ఉన్న ఆధారాలు చూపిస్తూ మమ్మల్ని జాబితాలో ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. జాబితాలో గల్లంతైన వారు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎటువంటి దరఖాస్తులు తీసుకోకపోవడంతో దిక్కుతోచక ఆందోళన చెందుతున్నారు.

వివాదాస్పద భూములు కొనొద్దు..


ఐటీడీఏ వద్ద గిరిజనం ఆందోళన

బుట్టాయగూడెం : ఏజెన్సీలో వివాదస్పదమైన భూములను ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి కొనుగోలు చేయవద్దని ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. 1/70 చట్టాని, పీసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోలోజు నాగేశ్వరావు, తెల్లం రామకృష్ణ, ఎ.రవి, అందుగుల ప్రాన్సిస్, గుడెల్లి వెంకట్రావు, కోర్సా జలపాలు, చోడెం దుర్గ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీవో సిహెచ్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు.వినతులను అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. జేసీ ఇన్‌చార్జి పీవోగా ఐటీడీఏకు వస్తున్నారని తెలుసుకుని న్యాయం చేయాలని కోరేందుకు అధిక సంఖ్యలో బాధితులు, గిరిజనులు వచ్చారు. అయితే జేసీ రాకపోవడంతో నిరాశకు గురయ్యారు.

కొంపముంచిన వాట్సప్ మెసేజ్‌లు...

వాట్సప్ మెసేజ్‌లు నిర్వాసితుల కొంపముంచాయి.గ్రామంలో లేని వారు పరిహారం సమాచారానికి వాట్సప్ నెంబరు ఇస్తే పలువురు దుర్వినియోగం చేశారని తెలుస్తోంది. అక్కకు పెళ్లయితే చెల్లెలికి పెళ్లయినట్టు చూపడంతో 200 మంది పెళ్లి కాని యువతుల పేర్లు గల్లంతయ్యాయి. స్థానికంగా ఉండడం లేదనే ఆరోప ణలపై దాదాపుగా 1500పైగా చిరుద్యోగులను తొలగించినట్టు తెలిసింది.

భూములకు చెల్లించారు.. ఊరుని తొలగించారు : శ్రీనివాసరావు, రాజీవ్‌నగర్


గ్రామంలోని భూములకు పరిహారం పూర్తిగా చెల్లించేశారు. ఇప్పుడు మా గ్రామం ముంపులో లేదంటున్నారు.తొలి జాబితాలో చోటు కల్పించారు.ఇప్పుడు తొలగించారు.ఇదెక్కడి న్యాయం.. ఇప్పుడు పరిహారం ఇవ్వకపోతే మేం ఎలా బతికేది. అధికారులు న్యాయం చేయాలి. లేకపోతే ఆందోళనకు దిగుతాం.

భూములు ముంపులో ఉంటే..మేమెలా బతకాలి : వెంకటేశ్వర్లు, రాజీవ్‌నగర్


గ్రామంలో 80 శాతం మంది కూలీపైనే ఆధారపడి జీవిస్తున్నాం. ముందు జాబితాలో చోటు కల్పించారు.అందరికీ పునరావాసం కల్పిస్తామన్నారు.ఇప్పుడు లేదంటున్నారు.కూలీ లేకపోతే ఇక్కడ ఎలా బతకాలి.పస్తులుండాలా. అధికారులు ఏం ఆలోచించి చేస్తున్నారో అర్థం కావడంలేదు.

భూముల్లేకుండా ఎలా ఉంటాం : సీతారామయ్య, రైతు, రాజీవ్‌నగర్


ముంపు భూములకు పరిహారం భాగానే ఇచ్చారు. ఇక గ్రామంలో ఉండి మేం ఏంచేయాలి.ఎలా బతకాలి. పునరావాస ప్యాకేజీ ఇస్తే గ్రామం నుంచి వెళ్లిపోతాం. అంతే కానీ మునిగిపోయిన భూములను చూసుకుంటూ ఎలా ఉంటాం. ఒకసారి అధికారులు ఆలోచించాలి. పరిహారం అందించాలి.

గ్రామ పరిహారం కల్పించాలి : పెంటయ్య, రాజీవ్ నగర్


రైతులంతా వెళ్లిపోతే..మేము వెళ్లిపోవాలి.వట్టి చేతులతో మేం ఇక్కడ నుంచి వెళ్లాలి.ప్రభుత్వం మాకు పరిహారం కల్పిస్తామని చెప్పి ఇప్పుడు కాదంటుంది.తీరని అన్యాయం జరిగింది.ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. ఇప్పుడు ఇలా చేస్తే ఎలా.. ఇకనైనా మా గురించి ఆలోచించాలి.. జాబితాలో పేర్లు చేర్చాలి.


పోలవరంలో మంగళవారం కురిసిన వర్షానికి బుధవారం కూడా కొండవాగులు పొంగాయి. దీనిలో భాగంగా గుజ్జవరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పేట్రాల కాల్వ - పోలవరం

నా సినీ ప్రయాణం..అలా మొదలైంది!

చాగల్లు : చాగల్లు ప్రజలు కళలను ప్రోత్సహిస్తూ కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయించడం అభినందనీయమని ప్రముఖ హాస్యనటుడు తాగుబోతు రమేష్ అన్నారు. చాగల్లు తెలగా సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రమేష్‌ను ఘనంగా సన్మానించారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ దర్శకుడు వివివినాయక్ అంటే చాలా గౌరవం ఉందన్నారు. చాగల్లులో వినాయక చవితి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించగానే కాదనకుండా అంగీకరించాన్నారు. ఆరు దశాబ్దాలుగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం సాధారణ విషయం కాదన్నారు. మాది కరీంనగర్ జిల్లా గోదావరిఖని.. మా గ్రామంలో మద్యం సేవించే వారు అధికంగా ఉండడం వల్ల వారి ప్రవర్తన నిశితంగా పరిశీలించే వాడినని వారిని అనుకరించడం అలవాటు చేసుకున్నానన్నారు.అదే నాకు సినీ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు."అలా మొదలైంది" సినిమాలో పాత్రకు లభించిన ఆదరణతో తాగుబోతు రమేష్‌గా గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండ్రోతు సురేంద్ర కుమార్, ఉత్సవ కమిటీ సభ్యుడు జుట్టా ఏడుకొండలు, జగతా వీరభద్రం, పిండి మంగరాజు, మామిడిపల్లి చంటియ్య పాల్గొన్నారు.

చాగల్లులో తాగుబోతు రమేష్‌కు సన్మానం


తాగుబోతు రమేష్‌ను సన్మానిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

మాచేనమ్మ హుండీ ఆదాయం రూ.3 లక్షల 69 వేల 829

పెదమల్లం(ఆచంట) : పెదమల్లం మాచేనమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం తణుకు చెందిన దేవ స్థాన అధికారి బాలాజీ సమక్షంలో లెక్కించగా 64 రోజులకుగాను రూ.3 లక్షల 69 వేల 829 ఆదాయం వచ్చిందని ఆలయ మేనేజర్ ఆదిమూలం వెంకట సత్యనారాయణ తెలిపారు.లెక్కింపు కార్య క్రమంలో దేవస్థానం అధికారి మన్నే శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామస్థులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగి స్వరం



వీఆర్వోలకు ప్రమోషన్లు ఇవ్వాలి

బీహెచ్.రవీంద్రరాజు, అధ్యక్షుడు, జిల్లా వీఆర్వోల అసోసియేషన్

"ప్రభుత్వం అర్హత కలిగిన వీఆర్వోలందరికీ సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమో షన్లు ఇవ్వాలి. వీఆర్వోలకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. వీఆర్వోలు క్షేత్రస్థాయిలో ఎక్కువగా తిరగాల్సి ఉన్నందున బయోమెట్రిక్ హాజరు విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి. గ్రామ రెవెన్యూ కార్యాలయాలకు చాలా గ్రామా లలో స్వంత భవనాలు లేకపోవటం, సరైన వసతి లేకపోవటం వలన వీఆర్వోలు విధుల నిర్వహణలో ఇబ్బందులు పడుతున్నారు."

● పెనుమంత్ర

పోడూరు మండల పంచాయతీల ఫోన్ నంబర్లు

పోడూరు	08814-257142
కవిటం	08814-257961
పి పోలవరం	08814-233063
కొమ్ముచిక్కాల	08814-233754
వేడంగి	08814-224638
జిన్నూరు	08814-242121
మట్టపర్రు	08814-221265
పెనుమదం	08814-259105
గుమ్మలూరు	08814-250324
రావిపాడు	08814-259124
వద్దిపర్రు	08814 252755
మినిమించిలిపాడు	08814-257176
పండితవిల్లూరు	08819-246268
తూర్పుపాలెం	08819-235705

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	**లై**
వల్లూరు :	
విజయకృష్ణ	**జయ జానకి నాయక**
పెనుగొండ :	
వినర్వా	**డీజే**

అమలు కాని అన్న అమృత హస్తం పథకం

● అధికారుల నిర్లక్ష్యమే కారణమన్న సభ్యులు

● రసాభాసగా మండల పరిషత్ సమావేశం



సమావేశంలో ఐసీడీఎస్ అధికారిని నిలదీస్తున్న కొడమంచిలి సర్పంచ్ శ్రీను

ఆచంట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న అమృత హస్తం పథకం అధికారుల నిర్లక్ష్యం వలన నామమాత్రంగా అమలవుతోందని కొడమంచిలి సర్పంచ్ చిలుకూరి శ్రీను, మండల ప్రతిపక్ష నాయకుడు సుంకర సీతారామ్ వాపోయారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సాయంత్రం ఎంపీపీ మేకా పద్మకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల గర్భిణులు, బాలింతల కోసం ప్రవేశపెట్టిన అన్న అమృత హస్తం పథకం మండలంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నామమాత్రంగానే అమలవుతోందని, వంటలు రుచికరంగా లేక అనేక మంది భోజనాలు చేయడానికి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మండలంలో ఐసీడీఎస్ అధికారుల నిర్లక్ష్యం వలనే పథకం సక్రమంగా అమలవడం లేదని సర్పంచ్ శ్రీను, ఎంపీ టీసీ సుంకర సీతారామ్ సంబంధిత అధికారులను నిలదీశారు. కొడమంచిలిలో ఇటీవల నిబంధనలకు వ్యతిరేకంగా ఫీల్డ్ అసి స్టెంట్లను నియమించారని, మండలంలో ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరుగుతున్నాయని ఎంపీటీసీ సీతారామ్ ఆరోపించారు. ఎంపీపీ మేకా పద్మకుమారి మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు అంతంతమాత్రంగానే హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాల యంలో తనకు తెలియకుండా నిర్ణయాలు తీసుకోవడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. కొడమంచిలి ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంపై తనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకంలో ఎటు వంటి అవకతవకలు జరగడం లేదని, దీనిపై ఏమైనా అభ్యంత రాలు ఉంటే త్వరలో నిర్వహించే సోషల్ ఆడిట్‌లో అధికారు లకు చెప్పుకోవచ్చని తెలిపారు. అలాగే కొడమంచిలి ఫీల్డ్ అసి స్టెంట్ పోస్టు ఇంకా భర్తీ కాలేదని ఉన్నతాధికారులు, గ్రామ కమిటీ ఆదేశాలు మేరకే నియామకం జరుగుతుందని వివరిం చారు. వైస్ ఎంపిపి గెద్దాడ సన్యాసిరావు మాట్లాడుతూ మండ లంలో అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా ఉన్న ప్పటికీ వల్లూరులో మాత్రం విద్యుత్ సరఫరా సరిగా ఉండటం లేదని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఆర్వీ కృష్ణారావు మాట్లాడుతూ వచ్చే నెల నుంచి మండలంలో ఉన్న 1253 మంది అంత్యోదయ కార్డుదారులకు బియ్యంతోపాటు, కిలో పంచదార అందజేస్తామన్నారు. ఆర్అండ్‌బీ ఏఈ రవిబాబు మాట్లాడుతూ ప్రధాన రహదారుల మీద ఎటువంటి కంకర, ఇసుక, ఇటుక గుట్టలు వేయకూడదని, దీని వలన వాహనదారులు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని, గుట్టలు వేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మండల పరిషత్ గౌరవ సలహాదారుడు మన్నే మాధవరావు, ఎంఈవో షేక్ సాగన్‌సాహెబ్, ఐసీడీఎస్ పీవో సీహెచ్ సత్య కల్యాణిలతోపాటు వివిధ గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మేకా పద్మకుమారి

ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు

పోడూరు : రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారే తప్ప వైసీపీ నేత జగన్ చేస్తున్న అరాచకాలను కాదని పోడూరు మండల జడ్పీటీసీ బొక్కా నాగేశ్వర రావు అన్నారు. పోడూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ప్రజలు చంద్రబాబు సమర్ధతను గుర్తించా రన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు మాట్లాడుతూ చంద్రబాబుపై వ్యక్తిగత ధూషణలు చేసిన జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్పారన్నారు. సమావేశంలో జగన్నాధపురం సర్పంచ్ కొండేటి చల్లారావు మాట్లాడుతూ జగన్ చేసే ఆగడాలును ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. సమావేశంలో కవిటం ఎంపీటీసీ పిల్లా యామిని, పి.పోలవరం టీడీపీ అధ్యక్షుడు గుబ్బల రాంబాబు, మాజీ సర్పంచ్ కేతా సూర్యనా రాయణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బొక్కా సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు

చంద్రన్న బీమాతో ధీమా

పోడూరు : చంద్రన్న బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెనుమదం సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని పెనుమదం గ్రామానికి చెందిన దారపురెడ్డి శేషామణి(53) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతురాలు కుటుంబానికి చంద్రన్న బీమా పథకం నగదు పది వేల రూపాయలను సర్పంచ్ రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి పంపిణీ చేశారు. ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి మాటాడుతూ ప్రతీ ఒక్కరూ చంద్రన్న బీమాలో చేరితే ఆపద సమయంలో మృతుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు రాచకొండ విశ్వనాధం(పెదబాబు), టీడీపీ నాయకులు దేవరపు దొరబాబు, నామాల రవికుమార్, బీమా మిత్ర బుంగా శశికళ, ఐకేపీ గ్రామ అధ్యక్షురాలు దేవరపు పద్మావతి పాల్గొన్నారు.



బాధితులకు చంద్రన్న బీమా చెక్కు అందజేస్తున్న సర్పంచ్

వైభవంగా గణేశ్ నిమజ్జనం

పెనుగొండ:గణపతి నవరాత్రి పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి పితాని సత్యనారాయణ బుధవారం పెనుగొండలో గాంధీ బొమ్మల సెంటర్, చలుమూరి కాంప్లెక్స్, వేంద్రవారి వీధి, కంచి కామాక్షి ఆలయం వద్ద గణపతి పూజలు నిర్వహించారు. సిద్ధాంతం చింతలవారిపాలెంలో గణేష్ నిమజ్జ నాన్ని ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు, విచిత్ర వేషధా రణలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఘటాల దిబ్బలో శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. వడలి తూర్పు వీధి గౌడ రామాలయం వద్ద గణపతికి గ్రామోత్సవం నిర్వహించి సిద్ధాంతం వశిష్ఠ గోదావరిలోని నిమజ్జనం చేశారు. బుట్టబొమ్మలు, ప్రత్యేక అలంకరణలతో వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన నిమజ్జనోత్స వాల్లో జడ్పీటీసీ రొంగల రవికుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికిరెడ్డి నానాజీ, ఎంపీటీసీ పోడూరి సత్యనారాయణ, గాజులు పుల్లారావు, తిరుపతి వెంకటేశ్వరరావు, రొక్కాల సురేష్, దొంగ సత్యం, బొక్కా సత్తిపండు, కౌరు శ్రీరామమూర్తి, శీలం ఏడుకొండలు, కౌరు విష్ణుమూర్తి, కొప్పిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పెనుగొండలో గాంధీ బొమ్మల సెంటర్‌లో పూజలు నిర్వహిస్తున్న మంత్రి పితాని

నేటి సమాచారం..

నేడు మండల పరిషత్ సమావేశం

పెనుమంత్ర : పెనుమంత్ర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కె.సరోజిని అధ్యక్షతన నిర్వహిస్తామని, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావే శానికి హాజరు కావాలని ఎంపీడీవో బి.రాంప్రసాద్ కోరారు.

నేడు ఎమ్మెల్యేచే సీసీ రోడ్లకు శంకుస్థాపన

పోడూరు : పెనుమదం గ్రామంలో రూ.35లక్షలు వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు గురువారం శంకుస్థాపన చేస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు రాచకొండ విశ్వనాధం(పెదబాబు)బుధవారం విలేకరులకు తెలిపారు. అనంతరం అప్పన్నచెర్వు గ్రామంలో రూ.30 లక్షలు వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు కూడా ఎమ్మెల్యే నిమ్మల శంకుస్థాపన చేస్తారని వారు తెలిపారు.



ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

ఉపాధి సోపానం అభ్యర్థుల్లో మహిళలే అధికం

పోడూరు : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉపాధి సోపానం అభ్యర్థుల్లో అధిక సంఖ్యలో మహిళలే ఉన్నారు. కవిటం, పి.పోలవరం, కొమ్ముచిక్కాల గ్రామాల్లోని అభ్యర్థులకు ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, మండల జన్మ భూమి కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్రరాజు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు గ్రామాలకు చెందిన 170 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరవ్వగా వీరిలో 98 మంది మహిళలు ఉన్నారు. వీరు సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకున్నారు. కవిటం ఇండియన్ బ్యాంక్, ఎస్‌బీఐ శాఖల పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, కవిటం ఎంపీటీసీ పిల్లా యామిని, ఉపాధి సోపానం విభాగం ఆఫీసర్ బి.రాజారామ్మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.





ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :

రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావును సత్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులు తమ సమస్యలపై నిరంతరం పోరాడాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావ్

భీమవరం అర్బన్: విద్యార్థి సమస్యలపై నిరాంతరయంగా పోరాడి విజయం సాధించిన ఘనత అఖిలభారత విద్యార్థి సమాఖ్యదేనని ఏఐఎస్ఎఫ్ అని రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావ్ అన్నారు. భీమవరం గత ముడు రోజులగా జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. సుబ్బారావ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సమస్యలపై ముందుడి పోరాటం చేస్తుందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోను, ఆంధ్రప్రదేశ్ అవతరణలోను, విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు వంటి ఉద్యామాలలో కార్యకర్తల బలిదానం చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌దేనన్నారు. విద్యార్థులు తమ సమస్యలపై నిరంతరాయంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యాసంస్థలను భలోపేతం చేయకుండా కార్పోరేట్ విద్యాసంస్థలకు కోమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఈ సందర్బంగా సీపీఐ జిల్లా కార్యాదర్శి డేగా ప్రభాకర్, నెక్కంటి సుబ్బారావు, ఐఎయల్ ఉపాధ్యక్షడు చెల్లబోయిన రంగారావులు సుబ్బారావుని ఘనంగా సత్కరించారు.

ఇళ్ళు వద్దు.. స్థలమే కావాలి

పేదలు కోరుకుంటున్నారంటూ వైసీపీ డిమాండ్

ఇళ్ళ లబ్ధిదారుల్లో అనవసర అపోహలు సృష్టించొద్దు : చైర్మన్ చినబాబు

అమృత్ పథకం ఆపేందుకు ప్రయత్నాలు

వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం



కౌన్సిల్‌లో అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వాదాలు





సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చినబాబు, ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం టౌన్ : హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్‌పై కౌన్సిల్‌సమావేశంలో బుధవారం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడీవేడిగా సాగింది. దాదాపు గంటకు పైగా ఇదే అంశంపై చర్చించారు. పేదలకు స్థలమే ఇవ్వాలని కోరుతున్నారని డిమాండ్ చేశారు. అయితే స్థలం ఇవ్వడం కుదరదని, ఇప్పటికే 5,800 మంది దరఖాస్తు చేసుకున్నారని చినబాబు అన్నారు. చాలామంది స్థలమే కావాలని కోరుకుంటున్నారని ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు తాతరాజు వివరించారు. ఇళ్ళకోసం దరఖాస్తు చేసుకున్న వారిలో స్థలం కావాలని కోరుకుంటున్న వారు తమకు ఇల్లు వద్దు.. స్థలమే కావాలని దరఖాస్తు చేసుకుంటే ఇళ్ళ జాబితా నుంచి వారిని తొలగించి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు వారి వార్డులకు సంబందించి స్థలం కోరుకుంటున్న వారి వివరాలు ఇవ్వాలని కోరారు. ఇక నుంచి ఈ అంశంపై మాట్లాడటం ఉండదని, దీనిపై స్పష్టత ఇచ్చామని ఆయన ప్రకటించారు.

హౌసింగ్ స్కీమ్‌పై ఆందోళన

ముందుగా ప్రతిపక్ష కౌన్సిలర్ కొల్లి ప్రసాద్ హౌసింగ్‌స్కీమ్‌లో మంజూరులైన వారికి బ్యాంకుల ద్వారా రుణం మంజూరైతే సంబంధిత వ్యక్తి డిఫాల్టర్ అయితే మిగతా రుణాలు మంజూరు కావని ఆందోళన చెందుతున్నారని దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు. దీనిపై చైర్మన్ చినబాబు మాట్లాడుతూ ఒకటి, రెండు వాయిదాలు కట్టకపోతే ఇబ్బంది ఉండదని, దాటితేనే ఇబ్బంది వస్తుందని తెలిపారు. ఇదే సమయంలో తాతరాజు మాట్లాడుతూ పేదల విషయం ఏమిటని, వారు రుణం చెల్లించటం కష్టం కాబట్టి స్థలం ఇచ్చేలా చూడాలన్నారు. దీనిపై తీవ్రస్థాయిలో చర్చి జరిగింది. ప్రతిపక్ష సభ్యులు, అధికార పక్ష సభ్యులు వాగ్వాదం చేసుకున్నారు. వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, మెంటే గోపిలు మాట్లాడారు. చైర్మన్ చినబాబు కలగచేసుకుని మాట్లాడుతూ పేదలకు ఎంతో ఉపయోగపడే పథకంపై వారికి అవగాహన కల్పించాలని కానీ వారిలో అనవసర భయాలు కల్పించకూడదన్నారు. కరపత్రాన్ని పంపిణీ చేశారని తప్పుడు సమాచారంతో వారిని అయోమయానికి గురిచెయ్యటం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికే రెండు సమావేశాలల్లో ఇదే అంశంపై చర్చించామని ఇక అంశంపై చర్చలు ఉండవని స్పష్టం చేశారు.

అమృత్ పథకం ఆపడానికి ప్రయత్నాలు

పట్టణంలో చేపట్టిన అమృత్ పథకం పనులు ఆపటానికి కొన్ని దుష్టశక్తులు పనిచేస్తున్నాయని చైర్మన్ చినబాబు అన్నారు. తాతరాజు మాట్లాడుతూ అమృత్ పథకం పనులపై విజిలెన్స్ తనిఖీలు చేసినట్టుగా పత్రికల్లో వార్తలు రావడంపై వివరణ ఇవ్వాలని అనడంతో చినబాబు మాట్లాడారు. దీనిపై కలెక్టర్, విజిలెన్స్ ఎస్పీతో మాట్లాడామని పనులు మాత్రమ ఆగవని స్పష్టం చేశారు. అమృత్ పేజ్ -2 పనులకు టెండర్లు ఖారారు కానున్నాయని, త్వరలో పనులు కూడా ప్రారంభం అవుతాయని అన్నారు. ఇంకా పలువురు కౌన్సిలర్లు వార్డుల్లోని సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

బీజేపీ, వైసీపీ వాగ్వాదం

అమృత్ పథకంపై ఫిర్యాదులు వస్తున్నాయని, కొంత మంది ఫోన్‌లు చేసినట్లుగా అధికారులు తమకు చెప్పారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ శ్రీనివాసవర్మ అన్నారు. కొన్నిసార్లు కొంత మంది అడ్డు తగులుతున్నారని అన్నప్పుడు వైసీపీ కౌన్సిర్లు ఆయనతో వాగ్వాదం చేశారు.

పేదలకు వరం హౌసింగ్‌స్కీమ్ : ఎమ్మెల్యే అంజిబాబు

హౌసింగ్‌ఫర్ ఆల్ స్కీమ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఇందులో ఎవరికి ఎటువంటినష్టం జరగదని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణంలో కూడా రుణంతోనే నిర్మాణం చేశారని ఆయన గుర్తు చేశారు. అమృత్ పథకంపై ఫిర్యాదులు వస్తున్నాయని మంచి పథకంపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా అందరం ఖండించాలని వివరించారు. పట్టణంలో ఆక్రమణ తొలగింపు విషయంలో తాను స్పష్టంగానే ఉన్నాన్నారు. ఆక్రమణలకు తాను వ్యతిరేకమన్నారు.



యువకుల నృత్యాలతో నిమజ్జనోత్సవానికి సాగుతున్న వినాయకుడు



19వ వార్డులో ఊరేగింపుగా నిమజ్జనానికి వెళుతున్న యువకులు

సందడిగా వినాయక నిమజ్జనోత్సవాలు

భీమవరంటౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవం యువకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గణనాధుని విగ్రహాన్ని ఉంచి వివిధ రకాల వేషాధారణలు,డప్పులులతో ఊరేగింపు నిర్వహించారు. యువకుల డ్యాన్సులతో కోలాహలంగా సాగింది.

19వ వార్డులో ...

యువచైతన్య ఫ్రెండ్ సర్కిల్ నిమజ్జనోత్సవం నిర్వహించారు. వివిధ రకాల వాయిద్యాలతో వివిధ ప్రాంతాల మీదుగా గ్రామోత్సవం నిర్వహించి జీఎన్‌వీ కెనాల్‌లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మాదాసు రంగబాబు, శేషాద్రిహరి, దాసరి అప్పారావు, సుంకర కృష్ణ, ఆకుల గణేష్, తిరుమల రమేష్, సుంకర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమసీదు సెంటర్...

పట్టణంలోని పెద్దమసీదు సెంటర్‌లో బాల భక్త సమాజం ఆధ్వర్యంలో స్వామివారికి నిమజ్జనోత్సవం నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించి కాల్వలో నిమజ్జనం చేశారు.

16,17 వార్డుల నుంచి...

16,17 వార్డులకు సంబందించి గునుపూడిలోని యామిజాల వారి వీధిలో దాసాంజనేయ యూత్ ఆధ్వర్యంలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. గత ఐదు రోజులుగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం పూజలు చేసి పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి విగ్రహాన్ని ఉంచి గ్రామోత్సవం నిర్వహించి అనంతరం కాల్వలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వినాయక లడ్డూ రూ.89,999

భీమవరం టౌన్ : వినాయక స్వామి చవితి ఉత్సవాల సందర్భంగా మెంటేవారి తోట వండర్ కిడ్స్ స్కూల్ వద్ద మెంటే వారి యూత్ ఆధ్వర్యంలో స్వామివారి లడ్డు వేలంపాట నిర్వహించగా 89 వేల 999 రూపాయిలకు రావూరి వెంకట సత్య కృష్ణ అప్పారావు, అయితం శ్రీనివాస్‌లు దక్కించుకున్నారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు),యూత్ గౌరవాధ్యక్షుడు తోట భోగయ్య సమక్షంలో వేలంపాట నిర్వహించారు.



లడ్డు వేలంలో పాల్గొన్న భక్తులు



మావుళ్ళమ్మను దర్శించుకున్న ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పున్నయ్యచౌదరి

మావుళ్ళమ్మకు ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పున్నయ్యచౌదరి పూజలు

భీమవరం టౌన్ : మావుళ్ళమ్మను బుధవారం ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పున్నయ్య చౌదరి దర్శించుకుని పూజలు చేశారు. పట్టణంలోని ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయన కుటుంబ సభ్యుల పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం తరుపున శేషవస్త్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో దేవస్థానం ధర్మకడర్తల మండలి ఛైర్మన్ కార్మూరి సత్యనారాయణమూర్తి, ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకర గాంధీ, దేవరపల్లి వెంకటేశ్వరరావు, లంకి శ్రీనివాస్ గ్రంధి సురేష్ తదితరులు ఉన్నారు.

బంగారం వ్యాపారవేత్త బొండా రాజు మృతి



భీమవరంక్రైం : పట్టణలోని బంగారం వ్యాపారవేత్త, దివంగత బొండా నాగేశ్వరరావు రెండవ కుమారుడు రాజు(61) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.సుమారు 130 సంవత్సరాలుగా వీరి కుటుంబం బంగారం వ్యాపారంలో కొనసాగుతున్నారు. రాజు మృతికి పట్టణంలోని అనేక మంది సంతాపాన్ని వ్యక్తం చేశారు. మావుళ్ళమ్మ దేవస్థానం ఛైర్మన్ కారుమూరి సత్యనారాయణమూర్తి, వబిలిశెట్టి కనకరాజు, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, మెరగాని అప్పారావు, గమిని రాజు, గమిని వెంకట్రావు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ గురువారం పట్టణంలోని బంగారం దుకాణాలన్నీ సెలవు ప్రకటించాయి.



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు



ఆర్‌డబ్ల్యుఎస్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రాయలం సర్పంచ్ కోళ్ళ అబ్బులు

గ్రామాల అభివృద్ధికే ప్రాధాన్యం

మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు

- విద్యుత్, ఇతర శాఖల అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్‌ల మండిపాటు
- కొన్ని గ్రామాలకే నిధులు మంజూరు ఏమిటంటూ రాయలం సర్పంచ్ ఆగ్రహం
- విద్యుత్ అధికారులు అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్యే ఆరా

భీమవరం రూరల్ : అధికారుల నిర్లక్ష్య వైఖరిపై భీమవరం మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు రాకపోవడం వంటి వాటిపై చర్చ జరిగింది. ప్రధానంగా విద్యుత్ అంతరాయాలు, విద్యుత్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అధికారులు అందుబాటులో లేకపోవడంపై మండిపడ్డారు. బుధవారం ఎంపీపీ బండి సుజాత అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో వీటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) రూరల్ ఏఈని అంతరాయాలకు గల కారణాలను అడిగారు. అందుబాటులో ఉండకపోవడం సరైనది కాదంటూ సూచించారు. ఇదే తీరు కొనసాగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళవలసి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, 100 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యేలా కృషి చేస్తున్నానని, దానికి అందరూ సహకరిస్తే 2019 నాటికి మండలంలో అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయి సీసీ రహదారులు ఏర్పడతాయన్నారు. ఎన్టీఆర్ గృహాలు కూడా నిర్మించుకోవాలనుకున్న లబ్ధిదారులందరికీ అందుబాటులోకి వచ్చాయని సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు సామాన్య ప్రజలకు వివిధ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని అర్హుల కు చేరేలా చూడాలన్నారు. జడ్పీటీసీ విజయ పాల్గొన్నారు.

కొన్ని గ్రామాలకే నిధులా..

మండలంలో 25 గ్రామాలుండగా శ్రీరాంపురం, వెంప గ్రామాలకే నిధులు మంజూరు చేయడం ఏమిటని, మిగిలిన గ్రామాలకు నిధులు మంజూరు చెయ్యకపోవడం వల్ల ఆ గ్రామాలు అభివృద్ధి చెందేదెలా అంటూ రాయలం గ్రామసర్పంచ్ కోళ్ళ రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు గురించి ఎంపీటీసీలకు తెలపకపోవడంపై వివరణ కోరారు. దీనిపై ఎంపీడీవో పరదేశీకుమార్ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు ఏమీ లేవని, ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారానే ఉన్నంతలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిధులు మంజూరైన గ్రామాల్లో ఆయా గ్రామాలకు సంబంధించిన వారే నేరుగా నిధులు మంజూరు చేయించుకున్నారని తెలిపారు.



జొన్నలగరువు పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న సర్వస్య సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు

విద్యార్థులకు యూనిఫాం అందజేత

భీమవరం రూరల్ : విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టినప్పుడే మంచి భవిష్యత్ ఏర్పడుతుందని సర్వస్య సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు రౌతు విజయలక్ష్మి అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో జొన్నలగరువు పెదపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రెండుజతల యూనిఫాం అందించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, వారికి చదువులో సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో సొసైటీ తరుపున సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యాసామగ్రి అందిస్తూ వచ్చామని, ఇప్పుడు రూ.30 వేలు విలువ గల యూనిఫాం విద్యార్థికి రెండు జతల చొప్పున అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ రాజు, రేణుక, పెన్మెత్స ధనరాజు, కండిబోయిన శ్రీనివాస్, వేటుకూరి శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు లెనిన్, జోసఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సీహెచ్ ప్రసాద్

సరిహద్దుల సమస్యపై చర్చ

భీమవరం రూరల్ : కోమటితిప్ప నార్త్ గ్రామానికి సరిహద్దులు కేటాయించాలని 20 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామ సర్పంచ్ నాగిడి ధర్మరాజు, గ్రామస్థులతో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ ప్రసాద్, ఎంపీడీవో పరదేశీకుమార్ చర్చలు జరిపారు. గ్రామానికి సరిహద్దులు ఏర్పాటు చేయాలని, పంచాయతీ భవన నిర్మాణంలో కూడా మార్పులు తీసుకురావాలని, దానివల్ల ఎన్ని ఇబ్బందులు పడుతున్నామో అన్నది వారికి వివరించారు. సరిహద్దులపై ఓ నిర్ణయం తీసుకుంటామని వారికి తెలిపినట్లు సర్పంచ్ నాగిడి ధర్మరాజు, గ్రామస్థులు తెలిపారు.

అంబేద్కర్ సెంటర్‌లో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

భీమవరం : భీమవరం టూటౌన్ అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న విగ్రహాన్ని కాంస్య విగ్రహంగా మార్చాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం కన్వీనర్ పరువు ప్రభాకర్ బుధవారం ఎమ్మెల్యే రామాంజనేయులకు వినతిపత్రం సమర్పించారు.రెండేళ్ళ కిందట ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

భీమవరంక్రైం : పట్టణంలోని గులాబీ సెంటర్ వద్ద ఓ దుకాణంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని చెప్పారు.

మొక్కలతో పర్యావరణం..స్వచ్ఛభారత్

బీజేపీ రాష్ట్ర సమన్వయ కర్త పురిఘళ్ళ రఘురామ్



శ్రీరాంపురంలో మొక్కలు నాటుతున్న బిజెపి రాష్ట్ర సమన్వయకర్త రఘురామ్

భీమవరం రూరల్ : పచ్చని మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం ద్వారా గ్రామ పర్యావరణాన్ని మనమే కాపాడుకున్న వారమవుతామని బీజేపీ రాష్ట్ర సమన్వయకర్త పురిఘళ్ళ రఘురామ్ అన్నారు. శ్రీరాంపురం గ్రా మంలో బుధవారం గ్రామసర్పంచ్ తులసీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యవంతులుగా అందరూ ఉండాలనే ఉద్దేశంతో ప్రధాని మోదీ స్వచ్ఛభారత్‌ను అవలంభించారన్నారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచి కాలుష్యాన్ని నివారించవారమవుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లూరి సాయిదుర్గరాజు, అల్లూరి కృష్ణంరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి..

భీమవరంక్రైం : ప్రతీఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని, దాని కోసం బాధ్యతాయుతంగా ప్రతీఒక్కరూ ముందుకు వెళ్ళాలని భీమవరం ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు అన్నారు. భీమవరం టౌన్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ మొక్కలు నాటి ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.స్టేషన్ సూపరింటెంట్ దేవకుమార్ మాట్లాడుతూ 15 రోజులుగా టౌన్‌రైల్వేస్టేషన్‌లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగానే బుధవారం మొక్కలు నాటామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డి.కళ్యాణి

నివాసాల మధ్య మద్యం దుకాణాలు తొలగించాలి

మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమాలు

ఐద్వా జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి

భీమవరం అర్బన్: నివాస ప్రాంతాలలో ఉన్న మద్యం షాపులను ప్రభుత్వ హామీ మేరకు తొలగించాలని, బెల్టుషాపులను అరికట్టాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో జి.విజయలక్ష్మి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో కళ్యాణి మాట్లడుతూ మద్యంపై యుద్ధం పేరుతో రాష్ట వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల పోరాటం సాగించామన్నారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం నివాస ప్రాంతాలలో మద్యం షాపులు తొలగించాలని ప్రకటన చేశారన్నారు. ఇంకా అనేక చోట్ల నివాస ప్రాంతాల్లో మద్యం షాపులు నెలకొల్పరని మహిళలు పోరాటాలు, నిరసనలు తెలుపుతున్న వాటిని తొలగించడం లేదన్నారు. బెల్టు షాపులను రద్దు చేసినా విచ్చలవిడిగా మద్యం దొరుకుతోందన్నారు. ప్రభుత్వం మద్య నియంత్రణ దిశగా ఆలోచించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలను తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు. సమావేశంలో హరీఫాదుర్గ, పూర్ణ,నాగరత్నం, ప్రశాంతి, సుగుణ, నాగమణి, కె.గంగారత్నం, పెనుగొండ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

చాగల్లు షుగర్స్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి : సీఐటీయూ

భీమవరం అర్బన్: చాగల్లు షుగర్స్ కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించి వారికి ఇవ్వాల్సిన పదినెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ భీమవరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ డివిజన్, పట్టణ కార్యాదర్శులు బి.వాసుదేవరావు, బి.ఆంజనేయులు మాట్లాడుతూ చాగల్లు షుగర్స్ పరిశ్రమ కార్మికులు పది నెలలుగా తమ ఉపాధి కోసం పోరాటం చేస్తుంటే యాజమాన్యం మొండిగా వ్యవహరించడం దారుణమన్నారు.700 కార్మిక కుటుంబాల వారు అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతూ 15 రోజులుగా నిరాహర దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం మన్నారు. చాగల్లు షుగర్స్ కార్మికులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫ్యాక్టరీని తెరిపించి కార్మికుల వేతన బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యకర్తలు కలిపిండి సత్యనారాయణ, నారాయణ, గోపాలం,రంగారావు, సోమెశ్వరరావు, రామారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రామకృష్ణకు డాక్టరేట్



వీరవాసరం: వీరవాసరం డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న మైలాబత్తుల రామకృష్ణకు ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. వానపాము శరీర ధర్మక్రియలపై మోనోక్రోటోఫాస్ క్రిమిసంహారిని ప్రభావం అనే అంశంపై పరిశోధనకు ఆయనకు డాక్టరేట్ లభించింది. వానపాములు నశించి పోవడం వల్ల నేల ఫలవంత సామర్థ్యం తగ్గుతుందని తెలియచేశారు. పాలకొల్లు మండలంలోని లంకలకోడేరు పరిసర గ్రామాలలో ఈ పరిశోధన చేశారు. రామకృష్ణను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వర్ధినీడి సత్యనారాయణ (బాబ్జి) ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారావు, జువాలజీ హెడ్ గీతాకుమారి, అధ్యాపకులు డాక్టర్ గోదశి రామబాబు, కెవి కృష్ణమూర్తి, సుబ్బారావు అభినందించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	జయజానకీ నాయక
రామకృష్ణ (కొణితివాడ)	జయజానకీ నాయక

హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అయ్యప్ప ఎంపిక

గోపాలపురం : మండలంలోని చిట్యాలలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వేముల అయ్యప్ప రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో వచ్చే నెల 2,3వ తేదీల్లో కృష్ణా జిల్లా జి.కొండూరులో జరిగే పోటీల్లో పాల్గొంటాడని ప్రధానోపా ధ్యాయుడు ఎస్.బి.ఎల్.రత్తయ్య తెలిపారు. ఎస్ఎస్‌సీ చైర్మన్ షేక్ బాదుషా, పీడీ తదితరులు అయ్యప్పను అభినందించారు.


తల్లిదండ్రులతో విద్యార్థి అయ్యప్ప

ద్వారకా తిరుమల మండలంలో..

ఆస్పత్రి సమాచారం :
ద్వారకా తిరుమల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్యసేవలు అందిస్తారు. వైద్యాధికారిణి కె.కేథరిన్ ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారు. ఫోన్ : 9441718768

సంత మార్కెట్‌లు..
ఆదివారం ద్వారకా తిరుమల, బుధవారం జి.కొత్తపల్లి, గురువారం పంగిడిగూడెం, శుక్రవారం తిమ్మాపురం గ్రామాల్లో...

ధ్యాన, యోగా కేంద్రాలు :
దొరసానిపాడు గ్రామశివారులో శ్రీధ్యానమహా క్షేత్రంలో ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ గంటసేపు ధ్యానం చేసుకోవచ్చు.. ఈ ధ్యాన క్షేత్రంలో అమావాస్య, పౌర్ణమినాడు శిక్షణ ఇస్తారు.
ఫోన్: 99484 44455(కొండబాబు, గురువు)

అన్నదానం :
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. ఐదువేల మంది వరకు అన్నప్రసాదం అందజేస్తారు. శని, ఆది పర్వదినాల్లో మరింత ఎక్కువ మందికి అన్నప్రసాదం అందజేస్తారు..

ఫోన్ : 08829 271427

- ద్వారకా తిరుమల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	20.00	29.00
50 కేజీల బస్తా..		
	1000	1450

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	అర్జున్ రెడ్డి
రామనాథ్	జయ జానకి నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	అర్జున్ రెడ్డి

అనంతపల్లి :

అన్నపూర్ణ	అర్జున్ రెడ్డి


దేవరపల్లిలో వినాయకుడి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం


వినాయకుడి ఊరేగింపు నిర్వహిస్తున్న యువకులు

వైభవంగా వినాయకుడి నిమజ్జనాలు

ద్వారకాతిరుమల : మండలంలో వినాయక చవితిని పురస్కరించుకుని పలు గ్రామాల్లో విగ్రహాలు నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఐదో రోజు వినాయకుడి విగ్రహాలకు ఊరేగింపు కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా తిరుమలంపాలెం, పంగిడిగూడెం, ద్వారకా తిరుమల పసనకోనేరు వద్ద వినాయకుడి ఉత్సవాలను నిర్వహించారు. బుధవారం వినాయకుడి విగ్రహాలకు భారీ ఊరేగింపు నిర్వహించారు. విచిత్ర వేషధారణలు, బాణసంచాలు, తీన్‌మార్ డప్పులతో ఊరేగింపు సాగింది. గ్రామంలోని వీధులలో ఊరేగింపు అనంతరం స్థానిక నర్సింహ సాగర్‌లో వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ద్వారకా తిరుమల సంస్కృత పాఠశాల వద్ద వినాయకుడి గుడివద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగతడకల శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1500 మంది అన్నసమారాధనలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

దేవరపల్లిలో : స్థానిక మెరకవీధి వినాయకుడి ఆలయం వద్ద బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో లక్ష్మీగణపతుల హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 1100 ఉండ్రాళ్లు, కమలపువ్వులు,ఇతర ఇతర సామాగ్రితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు పుణ్య దంపతులు హోమంలో పాల్గొన్నారు. హోమాన్ని పెడసనగంటి సాయినాథ్ శర్మ, శశికాంత్ శర్మ, అప్పారావు శర్మ, రవికిరణ్ శర్మ, ప్రకాశ్, సోమయాజులు, శర్మ హోమాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు హోమాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవరపల్లి చంద్రబాబు కాలనీలోని వినాయకుడి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలు, తీన్‌మార్ వాయిద్యాలతో గ్రామమంతా తిరిగి గ్రామస్థులకు ప్రసాద వితరణ చేశారు.

నల్లజర్ల మండలంలో : వినాయక చవితి ముగింపు వేడుకలు నల్లజర్ల మండలంలో ఘనంగా జరిగాయి. చీపురుగూడెంలో గణేశ్ యూత్ అధ్యక్షుడు తలంశెట్టి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో వినాయక చవితి ముగింపు వేడుకల సందర్భంగా బుధవారం రాత్రి 1500మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గణేశ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. నల్లజర్ల సిద్ధ వినాయక ఆధ్వర్యంలో వినాయకుడి ఊరేగింపు నిర్వహించారు. తీన్‌మార్ డప్పులతో విచిత్ర వేషధారణలతో ఊరేగింపు ర్యాలీ జరిగింది. ఆవపాడులో ఆచ్యుత మహేశ్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

దేశ భవిత ఉపాధ్యాయుల చేతుల్లోనే

దేవరపల్లి : భావితరాలను ఆదర్శవంతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దగలిగే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లోకానందరెడ్డికి ఆయన జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ భవిత ఉపాధ్యాయుల చేతిల్లోనే ఉందన్నారు. ఒక వ్యక్తి పరిపూర్ణుడుగా తయారు కావాలంటే ఉపాధ్యాయుడు చేసే కృషి చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. అంకితభావంతో పనిచేసే వారికి ఏ రంగంలో ఉన్న ఉన్నత శిఖరాలకు వెళ్తారని, దీనికి లోకానందరెడ్డి ఒక ఉదాహరణ అని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


లోకానందరెడ్డికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే


నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నీటి శుద్ధి యంత్రం బహూకరణ

నల్లజర్ల : మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి, మండల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు ఎంపీపీ జమ్ముల సతీష్, జడ్పీటీసీ కొఠారు అనంతలక్ష్మి సంయుక్తంగా రూ.14వేలు విలువ చేసే మంచినీటి శుద్ధి యంత్రాన్ని మండల పరిషత్ కార్యాలయానికి బహూకరించారు. బుధవారం ఈ యంత్రాన్ని ఎంపీపీ జమ్ముల సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలకు మండల పరిషత్ సిబ్బంది, ఎంపీడీవో సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూచిపూడి ఉదయ భాస్కర్, సతీష్, కొఠారు గాంధీ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ

గోపాలపురం : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.1.07 కోట్లతో తలపెట్టిన నూతన వాటర్ ట్యాంకులకు ఆయన భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలు తీర్చడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు. అందులో భాగంగానే రోడ్లు, డ్రైన్లు, పింఛన్లు, ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్ష, కార్యదర్శులు మేణ్ణి సుధాకర్, ముప్పిడి అశోక్, జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆలపాటి దుర్గాభవాని, జడ్పీటీసీ ఈలి పద్మజా రాణి, ఎంపీటీసీ కొర్లపాటి జ్యోతి, సర్పంచ్ వెంటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఈలి శరత్‌బాబు, చదలవాడ ప్రసాద్, జిల్లా కార్యదర్శి వడ్లమూడి రమేష్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యేష్ఠ శ్రీనివాసరావు, జామి సూర్యచంద్రం పాల్గొన్నారు.

దివ్యాంగులకు అన్నదానం

దేవరపల్లి : పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని గొల్లగూడెం భారతీ దివ్యాంగుల సేవా శ్రమంలో దివ్యాంగులకు భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పవన్ కల్యాణ్, జనసేన కన్వీనర్ రెడ్డి, శివనాగప్రసాద్‌రాజు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నర్శింహస్వామి ఆలయంలో పూజలు

ద్వారకాతిరుమల : వేంకటేశ్వరస్వామి దత్తత దేవాలయమై ఐఎస్ జగన్నాథపురం గ్రామంలోని సుందరిగిరిపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల పుష్పాలతో అలంకరణలు గావించి ప్రత్యేక హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తరించారు.



కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నల్లజర్ల : మండల వ్యాప్తంగా కాపు కార్పొరేషన్ ద్వారా ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ జమ్ముల సతీష్ పేర్కొన్నారు.బుధవారం నల్లజర్ల మండల పరిషత్ కార్యాలయంలో కాపు యువతకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరాజుపాలెం, ఆవపాడు, మారెళ్లమూడి, జగన్నాథపురం, నల్లజర్ల గ్రామాల్లో ఉన్న కాపు సోదరులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేసినట్టు ఎంపీపీ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 20 గ్రామాల్లో ఉన్న కాపు, బీసీ, ఎస్సీలకు స్వయం ఉపాధి సోపానం ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. గురువారం మరో మూడు గ్రామాలకు ఇంటర్వ్యూలు నిర్వహించాల్సి ఉందన్నారు. శుక్రవారం తుది నివేదిక అందిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొఠారు అనంతలక్ష్మి, ఎంపీడీవో సత్యనారాయణ, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్, వల్లిరెడ్డి సతీష్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించాలి

గోపాలపురం : వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఒక్కరూ వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దేవరపల్లి ఈవోపీఆర్డీ ఈఎస్ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని సగ్గొండ, గుడ్డిగూడెం, గోపాలపురం, సంజీవపురం పంచాయతీల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో 670 మంది విద్యార్థులు ఉండగా బాలురకు మూడు, బాలికలకు రెండు మరుగుదొడ్లు మాత్రమే వినియోగంలో ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది వ్యక్తిగత మరుగుదొడ్లు సక్రమంగా వినియోగించుకోవడం లేదన్నారు. వారికి అవగాహన లేని కారణంగానే వారంతా రోడ్డు బహిరంగ మలవిసర్జనకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం నేరవేరాలంటే వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో వినియోగించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ రామారావు ఉన్నారు.

మూడేళ్ల తరువాత రాజుచెరువుకు జలకళ

గోపాలపురం : మండలంలోని గుడ్డిగూడెం గ్రామ శివారులో ఉన్న రాజుచెరువుకు జలకళ వచ్చింది. ఇటీవల ఏర్పడిన వాయుగుండం కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువు పూర్తిస్థాయిలో నిండింది. గత మూడేళ్ల నుంచి చెరువులోకి నీరు చేరక బీటలు వారింది. ప్రస్తుతం చెరువులో వర్షపునీరు రావడంతో దిగువ భాగాన్న ఉన్న రైతులు వరినాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు.

'యువత సన్మార్గంలో పయనించాలి'

నల్లజర్ల : యువత సన్మార్గంలో నడుచుకోవడం వల్ల మంచి సమాజం రూపొందుతుందని నవ సినీ హీరో అభినయ్ దర్శన్ అన్నారు. బుధవారం నల్లజర్ల బెత్లహేం ఉజ్జీవ ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ పలువురికి ఆదర్శంగా ఉండేందుకు మనం జీవనం సాగించాలన్నారు. విధేయత కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. చిన్నారులకు ఆధ్యాత్మికంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్ టి.సత్యప్రకాశ్, సిస్టర్లు సుజాత, మేరి విజయ్, విజయ వినోద్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న అభినయ్

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం టౌన్ : సినీ హీరో మహేష్ బాబు తనయుడు గౌతమ్‌కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంకె ఎంవై అధ్యక్షుడు బవిరిశెట్టి మురళీకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం స్థానిక రాములమ్మ చెలక గ్రౌండ్ నందు ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిబిరంలో ఏలూరు ఆశ్రం హాస్పటల్ వైద్య సిబ్బంది పాల్గొని పిల్లలకు, వృద్ధులకు, స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరం వాల్ పోస్టర్లను విడుదల చేశారు.

ఫ్యాక్టరీపై చర్యలేవి..!

- పట్టణంలో ఆగని వ్యర్థ రసాయనాలు.. చర్యలు శూన్యం
- నగర పంచాయతీ కార్యాలయం ఎదుట స్థానికుల ఆందోళన

జంగారెడ్డిగూడెం : పట్టణాన్ని ఆనుకుని ఉన్న నేషనల్ హైవే రోడ్డుపై ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ నుంచి ప్రమాదకరమైన వ్యర్థ రసాయనాల వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై పలు సార్లు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులకు ఆ ఫ్యాక్టరీపై ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదు. ఆర్థిక బలంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే అధికారులు చర్యలు తీసుకోకుండా దిష్టిబొమ్మల్లా వ్యవహరించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

రెండు నెలల క్రితం పట్టణంలోని ఫ్యాక్టరీ నుంచి వెలవడిన వ్యర్థ రసాయనాల వెళ్లే మార్గం లేక నేషనల్ హైవేపై చెరువుగా మారింది. అక్కడే చాలా రోజులు నిల్వ ఉన్న నీరు తీవ్ర దుర్వాసనలు వెదజల్లాయి. ఆ సమయంలో కురిసిన వర్షాలకు ఆ చెరువు పొంగి రోడ్లపై నుంచి పొంగిపొర్లాయి. ఈ క్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారులు అక్కడ నుంచి ఆ నీరు వెళ్ళేందుకు పట్టణంలోకి కచ్చా డ్రెయిన్‌ను నిర్మించారు. దీంతో శేషాద్రినగర్, శ్రీరామ్‌నగర్‌ల మీదుగా ఈ మురికి నీరు పారుతుంది. డ్రెయిన్‌లపై నుంచి పొంగి పొర్లుతున్న ఈ నీరు దుర్వాసనలతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ళ మధ్యలో లోతట్టు ప్రాంతాలకు వ్యర్థ రసాయనాలు చేరి అనారోగ్యాలకు నిలయాలుగా మారాయి. చివరకు బోర్ల నుంచి వచ్చే నీరు కూడా నల్లగా రసాయనాలతో కలిసి వస్తుందని స్థానికులు తెలిపారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడంపై అధికార యంత్రాంగంపైనా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రసాయనాలు ముంచెత్తుతున్నా..పట్టించుకోరే..!



నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్న నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని 13వ వార్డులోని శ్రీరామ్‌నగర్ కాలనీలోకి నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ వ్యర్థ రసాయనాలు ముంచెత్తుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ఆ ప్రాంత ప్రజలంతా బుధవారం నగరపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాలనీలోని అన్ని ఇళ్ళల్లో బోర్ల నుంచి నల్లని కెమికల్ నీరు వస్తుందని, దీని కారణంగా జ్వరాలు, వాంతులు, విరోచనాలు, కామెర్లు, ప్రమాదకరమైన అంటు వ్యాధులు ప్రభలుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇక్కడ పరిస్థితిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణను వివరణ కోరగా ఈ విషయంపై పొల్యూషన్ కంట్రోల్ అధికారులు వ్యర్థరసాయాల నమూనాలను సేకరించి లాబ్‌కు పంపారన్నారు. ఆ ఫలితాల ఆధారంగా వారు చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ వెంకటేశ్వరరావును వివరణ కోరగా కెమికల్ నీటిని విడుదల చేసే ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు ఒక కల్వర్ట్‌ను నిర్మించేందుకు ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మితో మాట్లాడామన్నారు. ప్రస్తుతం ఎక్స్‌కవేటర్‌తో పనులు చేపట్టామన్నారు.

ఉద్యోగి స్వరం



పూర్తి స్థాయిలో బయోమెట్రిక్ మిషన్లు అందజేయాలి

శ్యాంబాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి

" పాఠశాలలకు పూర్తిస్థాయిలో జీపీఎస్ బయోమెట్రిక్ మిషన్లను సరఫరా చేయాలి. ఐటీడీఏ యాజమాన్యాలు నిర్వహిస్తున్న పాఠశాలలకు 5 కిలో మీటర్లకు పైబడి దూరం ఉన్న కాంప్లెక్స్ హైస్కూల్ నందు బయోమెట్రిక్ వేయడం ఇబ్బందికరంగా ఉంది. పలు రూరల్ పాఠశాలల్లో ఇంటర్‌నెట్ తక్కువగా ఉండడం వల్ల బయోమెట్రిక్ మిషన్ పని చేయడం లేదు. వాటిలో లోపాలను సవరించి మిషన్లు పూర్తిస్థాయిలో పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. "

● జంగారెడ్డిగూడెం టౌన్

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	వివేకం
,, స్క్రీన్-2	అర్జున్‌రెడ్డి
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	ఆనందో బ్రహ్మ

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054

వేతనాలు చెల్లించి

కార్మికులకు న్యాయం చేయాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : చాగల్లు సుగర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించి, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని సీఐటీయూ డివిజన్ అధ్యక్షురాలు ఎస్‌కె. సుభాషిణి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కార్మికులు 15 రోజులుగా తమ జీవితాలకు దారి కల్పించమని ఆవేదన చెందుతూ నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. వీరి సమస్యను స్థానిక నాయకులు, మంత్రి దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం లేదన్నారు. ప్రభుత్వ అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్న కార్మికులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని కోరారు. మూసివేసిన ఫ్యాక్టరీని తెరిపించి బకాయి జీతాలను చెల్లించి కార్మికుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలన్నారు. సివిల్ సప్లయ్ కార్మికులు రాస్తారోకో చేసి, అనంతరం జంగారెడ్డిగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారన్నారు.కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు వంగా గోపి, సుభాని, సీఐటీయూ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



అన్నసమారాధన ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్

అన్న సమారాధన

జంగారెడ్డిగూడెం టౌన్ : మార్కెట్ యార్డులో మొదటి సారిగా వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని మార్కెట్ యార్డు చైర్మన్ పారేపల్లి రామారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు నందు నిమ్మకాయల యార్డులో సకల విఘ్నాల తొలగించే విఘ్నేశ్వరుని ఉత్సవాలను నిర్వహించామన్నారు. బుధవారం 6 వరోజు సందర్భంగా అన్నసమారాధన నిర్వహించామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, డీఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, కమిటీ సభ్యులు పెనుమర్తి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం గొప్పగా భావించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని డీఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ అన్నారు. చక్రదేవరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వందనపు చంద్రశేఖరరావు ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన వాడినేనన్నారు. విద్యాధికులైన ఉపాధ్యాయులచే బోధన, ఆటలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. అలాగే గుర్వాయిగూడెం సొసైటీ అధ్యక్షుడు కొలనువాడ సాయిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నత స్థితిలో భవిష్యత్తులో స్థిరపడాలని కోరారు. వందనపు చంద్రశేఖరరావు ట్రస్టు సభ్యులు చార్టెర్డ్ ఎకౌంటెంట్ రవికిరణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనివ్వడమే తమ ట్రస్టు ఉద్దేశ్యమన్నారు. కె.శ్రీనురాజు పాఠశాలకు కంప్యూటర్‌ను డీఎస్పీ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలీషాకు అందజేశారు. కార్యక్రమంలో రాజేంద్రకుమార్, ఆలీ, సుబ్రహ్మణ్యం, సుధాకర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ తరగతులు

జంగారెడ్డిగూడెం టౌన్ : ఉద్యోగంలో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని నోవా కళాశాల ప్రిన్సిపాల్ భీమయ్య అన్నారు. నోవా డిగ్రీ కళాశాల నందు 2రోజులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు బుధవారం 300 మంది పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

● బ్యారన్‌కు రూ.6లక్షలు రుణం ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం : పొగాకు సాగుకు బ్యారన్‌కు రూ.6లక్షలు రుణం ఇప్పించాలని ఆంధ్రాబ్యాంక్ డీజీఎం కె.భాస్కరరావును జంగారెడ్డిగూడెం రెండు వేలం కేంద్రాల పొగాకు రైతులు కోరారు. బుధవారం జంగారెడ్డిగూడెం ఆంధ్రబ్యాంక్‌కు వచ్చిన డీజీఎంను పొగాకు రైతులు కలసి వినతిపత్రం అందజేశారు. 2016-17 సీజన్‌లో ఒక్కొక్క బ్యారన్‌కు 30 క్వింటాళ్ళ పొగాకును పండించాలనే షరతు ఉండడంతో గతేడాది బ్యాంక్ నుంచి రూ.5.50లక్షలు రుణం ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది సీజన్‌లో ఒక్కొక్క బ్యారన్‌కు 33 క్వింటాళ్ళ పొగాకు పండించుకోవచ్చని బోర్డు నుంచి అనుమతులు వచ్చాయన్నారు. ఈ క్రమంలో బ్యారన్‌కు రూ.6లక్షల వరకు రుణం ఇప్పించాలని కోరారు.

● అధ్యాపకుడి దురుసు ప్రవర్తనపై విచారణ

జంగారెడ్డిగూడెం : పట్టణంలో సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక అధ్యాపకుడు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడనే ఫిర్యాదుపై బుధవారం కళాశాలల ఆర్‌జేడి కె.ప్రమీల విచారణ చేపట్టారు. కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి విచారించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థుల నుంచి వచ్చిన వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

● పాఠశాలకు గ్యాస్ పొయ్యి అందజేత

జంగారెడ్డిగూడెం టౌన్ : పరిశుభ్రమైన ఆహార పదార్థాల ద్వారా వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రోటరీ అధ్యక్షుడు చల్లారి మాణిక్యాలరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసన్నగూడెం ఎంపీయూపీ పాఠశాలలో ఏనుగుదాటి సీతమరాజు జ్ఞాపకార్థం కుమారుడు పవన్ వర్మ ద్రవ్య సహాయంతో పాఠశాలకు గ్యాస్‌పొయ్యిని అందించారని తెలిపారు.

● యూత్ కాంగ్రెస్ యువజన సమీకరణ యాత్ర

జంగారెడ్డిగూడెం టౌన్ : నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారని, రాష్ట్ర పీసీసీ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు అన్నారు. బుధవారం పట్టణంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం, రాజీవ్ యువజన సమీకరణ యాత్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలిండియా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్, గురునాథరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గురున్నాధరావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీపై వ్యతిరేకత్వాన్ని అధికార పార్టీకి ఓట్లు వేశారన్నారు. నిజమైన ప్రతిపక్షం కాంగ్రెస్ అని, నిరంతరం ప్రజల కోసం ప్రతిపక్షం పోషిస్తామన్నారు. వరప్రసాద్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దిన సుబ్బారావు, రాజాన రామ్మోహనరావు, ముప్పిడి శ్రీను, గౌతు సత్యేంద్ర బాబు, మద్దాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగి స్వరం



మరుగుదొడ్ల వినియోగంపై
గ్రామాల్లో ప్రత్యేక సర్వే

జ్యోతిర్మయి, ఎంపీడీవో, తాళ్ళపూడి

"మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగిస్తున్నారా లేదో తెలుసుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం. గ్రామాల్లో ఈ బృందం ఇంటింటా పర్యటించి సర్వే చేయాల్సి ఉంటుంది. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాలలో పరిశీలిస్తారు. ఇతర మండలం నుంచి వచ్చి సర్వే నిర్వహించే అధికారులకు స్థానిక కార్యదర్శులు సహకరించాలి. ప్రజలు సబ్బును వినియోగిస్తున్నారా లేదా, వ్యక్తిగత మరుగుదొడ్ల నుంచి మురుగును ఎవరైనా డ్రెయినేజీల్లోకి వదులుతున్నారా, అసలు దొడ్లు వినియోగిస్తున్నారా లేదా వంటి అంశాలపై సర్వే జరుగుతుంది. డ్రెయినేజీల్లోకి మురుగును వదిలిన వారిపై చర్యలు తీసుకుంటాం."

● తాళ్ళపూడి

నేడు మునిసిపల్ కౌన్సిల్
అత్యవసర సమావేశం

కొవ్వూరు టౌన్ : మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్టు మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు పట్టణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించనున్నామన్నారు. ఈ సమావేశానికి 23 వార్డుల కౌన్సిలర్‌లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	అర్జున్ రెడ్డి
అనన్య	ఆనందో బ్రహ్మ
చాగల్లు :	
వెంకటకృష్ణ	అర్జున్ రెడ్డి
వెంకట్రామా	ఆనందో బ్రహ్మ

ఆహ్లాదకర పట్టణంగా కొవ్వూరు

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, ఎంపీలు

కొవ్వూరు : గోదావరి బండ్‌ను సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదకర పట్టణంగా కొవ్వూరును తీర్చిదిద్దాలని మంత్రి కె.ఎస్.జవహర్, ఎంపీ మాగంటి మురళీమోహన్ అన్నారు. బుధవారం పట్టణంలో సుమారు రూ.65లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ఎంపీతో పాటు ఆంధ్రా సుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్చిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ గోదావరి మహా పుష్కరాల్లో గామన్ బ్రిడ్జి వరకు ఏర్పాటు చేసిన సుందరీకరణ పనులు పూర్తి చేసి ఆహ్లాదకరంగా తయారు చేయాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటులో కీలక భూమిక పోషించాయని, ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించామన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో క్యాన్సర్ బాధితులకు సరైన ఆసుపత్రి లేకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎంపీ నిధుల కోటి రూపాయలు, ద్వారకాతిరుమల దేవస్థానం సహకారంతో ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి క్యాన్సర్ స్కీనింగ్ వాహనం త్వరలో ఏర్పాటు చేయనున్నామన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయచౌదరి, వైస్ చైర్మన్ రాజా రమేష్, మాజీ చైర్మన్ చిన్ని, కంఠమని రామకృష్ణారావు, మద్దిపట్ల శివరామకృష్ణ, అనిపిండి చక్రధరరావు, వట్టికూటి వెంకటరమణ, చావా శ్రీనివాస్, కాకర్ల బ్రహ్మాజీ, పొట్రు శ్రీనివాస్, పాలడుగుల లక్ష్మణరావు, కమిషనర్ నాగేంద్ర కుమార్, బొడ్డు రాజు, కాగిత రఘు, మాజీ ఏఎంసీ చైర్మన్ బూరుగుపల్లి రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ, తదితరులు

అభివృద్ధికి అందరూ సహకరించాలి : జవహర్

కొవ్వూరు : నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. బుధవారం కొవ్వూరు కోర్టు సముదాయాల ప్రాంగణంలో బార్ అసోసియేషన్ నాయకులు టీఎన్‌వీ.రమణమూర్తి, కోడూరి సూర్యరాఘవులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ మాగంటి మురళీమోహన్, ఆంధ్రా సుగర్స్ జెఎండీ అచ్చిబాబు, మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోడూరి రాఘవులు మాట్లాడుతూ అదనపు జిల్లా కోర్టు భవనానికి ఎంపీ నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి జవహర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.650కోట్లతో అభివృద్ధిని చేపట్టామని, పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్‌లు, ట్రెజరీ కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. పాత రైలు వంతెన సమీపంలో ఉన్న ఎకరం స్థలంలో రూ.12 కోట్లతో శాశ్వత భవనాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరకున్న భవనాలు తొలగించి నూతన భవనాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆంధ్రా సుగర్స్ జెఎండీ అచ్చిబాబు మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రజలు సహకరించాలన్నారు. చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి మాట్లాడుతూ దాతలు అందించిన రూ.20లక్షలతో పట్టణంలోని ప్రభుత్వశాఖల ప్రహారీలకు పెయింటింగ్‌లు వేసి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజా రమేష్, మద్దిపట్ల శివరామకృష్ణ, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కంఠమణి రామకృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు అనిపిండి చక్రధరరావు, వట్టికూటి వెంకటరమణ, చావా శ్రీనివాస్, పొట్రు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో ఆధార్ నమోదు కేంద్రం

కొవ్వూరు : తపాలా శాఖను విస్తృతం చేసి అన్ని పోస్టాఫీసుల్లో ఏటీఎంలు ఏర్పాటు చేస్తున్నట్టు గూడెం పోస్టల్ సూపరింటెండెంట్ అహ్మద్‌బాషా తెలిపారు. బుధవారం కొవ్వూరు హెడ్ పోస్టాఫీసులో నూతనంగా ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. గూడెం డివిజన్ పరిధిలోని కొవ్వూరు, తాడేపల్లిగూడెం హెడ్ పోస్టాఫీసుల్లోనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కొవ్వూరు టౌన్ : ప్రజారోగ్యమే ధ్యేయంగా నియోజకవర్గంలో 900మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహకారం అందజేసినట్టు మంత్రి జవహర్ అన్నారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆరుగురికి 2.10లక్షలు రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల్లోని ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సమావేశంలో సుబ్బరాయ చౌదరి, వైస్ చైర్మన్ రాజా రమేష్, పొట్రు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వేగి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కొవ్వూరు : పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్టు మంత్రి కెఎస్.జవహర్ తెలిపారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు శిథిలావస్థకు చేరిన పాఠశాలలను తొలగించి నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను స్థానిక లిటరరీ క్లబ్ కల్యాణ మండపంలో సత్కరించనున్నామన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయచౌదరి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు విరాళం

కొవ్వూరు టౌన్ : మానవ జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైందని వశిష్ట పాఠశాల అధినేత జీఎస్ఎస్.రావు అన్నారు. బుధవారం పట్టణంలోని అల్లూరి బాపినీడు, పెండ్యాల రంగారావు, డిగ్రీ, పీజీ కళాశాలలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల నిమిత్తం ప్రిన్సిపాల్ నందిగం వెంకటసుబ్బారావుకు చెక్కుల రూపంలో ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా జీఎస్ఎస్‌రావు మాట్లాడుతూ కొవ్వూరు పరిసర ప్రాంత విద్యార్థులకు ఏబీఎన్ పీఆర్ఆర్ కళాశాల యాజమాన్యం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు ప్రాంగణ ఎంపికలు నిర్వహించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కళాశాల్లో ప్రతీ ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రూపంలో అందించడానికి తమవంతుగా ఆర్థిక సహకారం ప్రిన్సిపాల్ సుబ్బారావుకు అందజేశారు. పట్టణానికి చెందిన బూరుగుపల్లి వెంకటేశ్వరరావు రూ.15వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు.



ప్రిన్సిపాల్ సుబ్బారావుకు విరాళం అందజేస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మంత్రి జవహర్

ఉపాధ్యాయులకు సన్మానం

కొవ్వూరు : విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన ఉపాధ్యాయులకు ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని మంత్రి జవహర్ అన్నారు. మండలంలోని ఐ.పంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేస్తున్న నారాయణ మాస్టారుకు సర్పంచ్ పొట్రు సుజాత ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. సమావేశంలో మంత్రి జవహర్, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మాస్టారు దంపతులను సాలువాతో సత్కరించారు.

బహిరంగ మల విసర్జనరహిత గ్రామంగా కాపవరం

కాపవరం(కొవ్వూరు) : బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా కాపవరం గ్రామ పంచాయతీని తీర్చిదిద్దడానికి ప్రజల సహకారం తప్పనిసరని సర్పంచ్ అమర్ జహాబేగ్‌మహ్మద్ అన్నారు. బుధవారం బహిరంగ మల మూత్ర విసర్జన పరిశీలన బృందం గ్రామంలో పర్యటించింది. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన బహిరంగ మల విసర్జన నిషేధ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బహిరంగ మల విసర్జన నిర్మూలించడంలో విజయవంతమయ్యామన్నారు. కార్యక్రమంలో బహిరంగ మల మూత్ర విసర్జన పరిశీలన బృంద సభ్యులు చాగల్లు మండల గృహనిర్మాణ శాఖ ఏఈ వైవీఏజే.సత్యనారాయణ, ఈవోపీ ఆర్‌ఆర్‌డీ ఎన్.సరళకుమారి, గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, గ్రామంలో సర్వే నిర్వహించారు. బృందం వెంట వార్డు సభ్యులు కాట్రు మహీధర్, ఎండీ ఫసీయుల్లాబేగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బహిరంగ మల విసర్జన నిషేధం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



గోదావరిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

ఘనంగా గణేష్ నిమజ్జనం

కొవ్వూరు : పట్టణ, మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. స్థానిక సత్యవతి నగర్ ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా పట్టణ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గోష్పాద క్షేత్రంలోని ప్రధాన స్నాన ఘట్టానికి తీసుకువచ్చి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. పలు ప్రాంతాల్లో ఆరో రోజు వినాయకుడు పూజలందుకున్నాడు.



ఇంటర్వ్యూలకు పోటెత్తిన అభ్యర్థులు

తాళ్ళపూడి : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలకు అభ్యర్థులు పోటెత్తారు. బయోమెట్రిక్ ప్రామాణికంగా తీసుకుని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 117 యూనిట్లకు గాను బుధవారం తాళ్ళపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు గ్రామాల నుంచి వందలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపీడీఓ జీ.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూల్లో తాళ్ళపూడి ఆంధ్రాబ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు. గురువారం తాళ్ళపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు, రావూరుపాడు గ్రామాల అభ్యర్థులకు జరిగే ఇంటర్వ్యూలను డీసీసీబీ మేనేజర్ నిర్వహిస్తారన్నారు.

పరిశీలించాకే గుడ్లు వినియోగించాలి

చాగల్లు ఎంఈవో జె.కెంపురత్నం

తాళ్ళపూడి : మధ్యాహ్న భోజన పథకంలో అమలు చేసే కోడి గుడ్లను ఉపాధ్యాయులు పరిశీలించిన అనంతరం వినియోగించాలని ఎంఈఓ జే.కెంపురత్నం అన్నారు. బుధవారం స్థానిక మండల వనరుల కార్యాలయంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు క్లస్టర్ పరిధిలో ఇద్దరు ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గతేడాది పదో తరగతిలో సబ్జెక్టువారీగా విద్యార్థులు యావరేజ్ పాయింట్లు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికకు నివేదిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మూడు క్లస్టర్ పరిధిలోని నాలుగు పాఠశాలల్లో ఆటస్థలాలు మెరుగుపర్చడానికి పనులు ప్రారంభించామన్నారు. ఎక్కడైనా లోతట్టు పాఠశాలల ఆవరణలు ఉంటే తెలియజేయాలన్నారు. పాఠశాలలో పని చేసే పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఐకేపీ ద్వారా బ్యాంకులో జమ అవుతాయన్నారు. మెరుగైన పారిశుధ్యం నిర్వహణకు కృషి చేయాలన్నారు.

టీడీపీ నాయకుడు సత్యనారాయణ మృతి

ఉండ్రాజవరం : నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు చిట్టూరి సత్యనారాయణ(చంటి)(45) బుధవారం గుండెపోటుతో మరణించారు. ఈ మేరకు పలువురు నాయకులు విచ్చేసి పూలమాలలు వేసి, పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. జెడ్పీటీసీ కోమట్లపల్లి వెంకట సుబ్బారావు,ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరరావు, సర్పంచ్ గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, నీటి సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.



చాగల్లు నుంచి నందమూరు వెళ్లే మార్గంలో పేముల కాలువపై కొత్తగా నిర్మించిన వంతెన

తీరిన కష్టాలు..!

పేముల కాలువపై కొత్త వంతెనల నిర్మాణం

పరిసర ప్రాంతాల రైతుల్లో ఆనందం

చాగల్లు : వర్షాకాలం వచ్చిందంటే పేముల కాలువ పరిసర ప్రాంతాల రైతులు, స్థానికులు భయం..భయంగా ఉండేవారు. కాలువ అవతల ఉన్న తమ పొలాలకు వెళ్లాలన్నా.. అవతల ప్రాంతాలకు చెందిన ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలువ దాటి వెళ్లాల్సిందే.. భారీ వర్షాలకు ఉధృతి ఎక్కువగా ఉంటే పలువురు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి.. అయితే ప్రస్తుతం ఆ కష్టాలు తీరాయి.. కారణం చాగల్లు నుంచి నందమూరు వెళ్లే మార్గంలోను, నెలటూరు మీదుగా పశివేదలకు వెళ్లే మార్గంలోను పేముల కాలువపై సుమారు రూ.6 కోట్లకు పైగా నిధులు వెచ్చించి రెండు వంతెనలు నిర్మించారు. దీంతో ఆ ప్రాంత రైతులు, స్థానికులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెనలు నిర్మాణం కాక ముందు కాజ్‌వేలు ఉండేవి. వర్షాకాలంలో కాలువకు వరదలు వస్తే కాజ్‌వేలు పొంగి ప్రవహించేవి. ఫలితంగా వారాల తరబడి రాకపోకలు నిలిచిపోయేవి. కాలువకు అటు వైపున పొలాలు ఉన్న రైతులు తమ అవసరాల కోసం వరద ప్రవాహంలోనే సాహసం చేసి కాలువ దాటి వెళ్లేవారు. ఈ ప్రయత్నంలో కొందరు ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. పశువులు అనేకం చనిపోయాయి. వరద ఉధృతికి కాజ్‌వేల వద్ద గల గుర్రపు డెక్క వల్ల వరద ప్రవాహం నిలిచిపోయి పరివాహక ప్రాంత పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. ప్రతి సంవత్సరం కాలువ పరివాహక ప్రాంతంలో వేల ఎకరాల్లో పంటకు నష్టం జరిగేది. కొత్త వంతెనల నిర్మాణం వల్ల రైతులకు చాలా మేలు జరిగింది.

రైతులకు చాలా మేలు జరిగింది



ఈ వంతెనల నిర్మాణం కోసం ఈ ప్రాంత ప్రజలు మూడు దశాబ్దాల నుంచి నిరీక్షించారు. వంతెన నిర్మాణం జరగడం వల్ల రైతులకు చాలా మేలు జరిగింది. పంట నష్టం చాలా వరకు తగ్గింది. వరదల ఇబ్బంది తప్పింది. వంతెన నిర్మాణానికి సహకరించిన మంత్రి జవహర్‌కు కృతజ్ఞతలు.

- నందిగం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, నెలటూరు

వర్షాకాలంలో ఇబ్బందులు తీరాయి



వర్షాకాలం వస్తే పేముల కాలువకు వరదలకు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడేవారము. పిల్లలు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా వరదలు వస్తే కాలువ వద్ద కాపలా కాసేవారము. కొవ్వూరు వైపు వెళ్లాలంటే పంగిడి మీదుగా చుట్టూ తిరిగి వెళ్లేవారము.

- ఈడుపుగంటి నాగేశ్వరరావు, రైతు, చాగల్లు

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

ఉండ్రాజవరం : పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు సూచించారు. వేలివెన్నులో బుధవారం ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో సుమారు 1200లకు పైగా కొబ్బరి , మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతీ కుటుంబం మొక్కలను పెంచి పోషించాలన్నారు. ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు ప్రాణాధారమన్నారు. మొక్కల వల్ల పర్యావరణం పరిక్షించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండవల్లి సుబ్బారావు, కార్యదర్శి శేషు బాబు, ఎంపీటీసీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెమెంటో అందుకోవడం సంతోషం

తాళ్ళపూడి : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మెమెంటోను అందుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాని తెలుగు భాషోద్యమ సమాఖ్య ప్రచారకర్త లింగాల రామతీర్థ అన్నారు. గిడుగు వెంకటరామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంపై బెంగళూరు విశ్వ విద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసి 25 ఏళ్ళుగా రాష్ట్ర ప్రచారకర్తగా అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఏడు అకాడమీలకు చట్టబద్దత కల్పించినందుకు తెలుగు భాషాభిమానుల తరపున ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు రుద్రభూమి ప్రారంభం

ఉండ్రాజవరం : కాల్దరిలో రూ. 50 లక్షలతో నిర్మించిన రుద్రభూమి (స్మశాన వాటికను) గురువారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు జెడ్పీటీసీ కోమట్లపల్లి వెంకట సుబ్బారావు వివరాలను వెల్లడించారు.రుద్రభూమిని సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీ మాగంటి మురళీమోహన్, జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు , తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ,నిడదవోలు మునిసిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి తదితరులు హాజరవుతారని తెలిపారు.

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ



అన్నదేవరపేట(తాళ్ళపూడి) : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను జనసేన సేవా సమితి సభ్యులు ఆదుకోవడం అభినందనీయమని సత్యప్రసాద్ వికలాంగుల ఆశ్రమం నిర్వాహకురాలు అనూరాధ అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నదేవరపేట జనసేన యూత్ సభ్యుడు వి.సందీప్ తెలిపారు. సెప్టెంబరు 2న పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు. అన్నదేవరపేటలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్.రాము, వీ కోటి, ఏ.శ్రీను, టీ.నాగరాజు అచ్యుతరాయుడు, గంగుమళ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

తాళ్ళపూడి : గణపతి నవరాత్రి ఉత్సవాలు మండలంలో ఆయా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. నిత్య పూజలతో ఆయా పందిళ్ళు కళకళలాడుతున్నాయి. ప్రక్కిలంలో ఆటో ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చవితివేడుకను కమనీయంగా జరుపుకుంటున్నారు. ఉదయం సాయంత్రం వినాయకుడికి ప్రత్యేక పూజలందిస్తున్నారు. మహిళలు పాల్గొని విష్ణు, లలితా సహస్రనామాలు పటిస్తున్నారు. వినాయకుడికి నివేదించిన ప్రసాదాలను కమిటీ నిర్వాహకులు భక్తులకు అందజేస్తున్నారు. బుధవారం తాళ్ళపూడి, ప్రక్కిలంకలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి సన్నద్ధమయ్యారు. తాళ్ళపూడి కాళింగులపేటలో వినాయకుడిని, ప్రక్కిలంక పాత కాళింగులపేటలో రామాలయం వద్ద వినాయకుడిని పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. అనంతరం గోదావరి నదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

చాగల్లు : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చాగల్లులో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తెలగా సంఘం ఉత్సవ కమిటీ, వర్తక సంఘం ఉత్సవ కమిటీ పోటాపోటీగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు యువతలో ఉత్సహం, వినోదాన్ని కలిగిస్తున్నాయి. మంగళవారం రాత్రి తెలగా సంఘం కళా వేదికపై మోహన్ ఆర్కెస్ట్రా భీమవరం వారిచే ఏర్పాటు చేసిన సినీ మ్యూజికల్ నైట్ యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఆట, పాటతో పాటు వ్యాఖ్యానం చేస్తూ కార్యక్రమం సరదాగా సాగిపోయింది. వర్తక సంఘం కళావేదికపై మహానాటక త్రయం ప్రదర్శించారు. రామాంజనేయ యుద్ధం, గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్రలోని ఘట్టాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండ్రోతు సురేంద్రకుమార్, గ్రంధిరాంబాబు ఉత్సవ కమిటీ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



వెలగదుర్రులో ఊరేగింపు నిర్వహిస్తున్నదృశ్యం

నవరాత్రి వేడుకల్లో నేటి కార్యక్రమాలు..

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చాగల్లు, నెలటూరు వర్తక సంఘం కళావేదికపై గురువారం రాత్రి 8 గంటలకు శ్రీవిఘ్నేశ్వర నాట్యమండలి చాగల్లు వారిచే భక్త చింతామణి నాటిక ప్రదర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. తెలగా సంఘం కళా వేదికపై రాత్రి 8 గంటలకు టీవీ షోల్లో పాల్గొనే వారిచే సూరజ్ బాయ్స్ డాన్స్ హంగామా కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

ఉండ్రాజవరం : వెలగదుర్రులో కుమ్మరి , శాలివాహన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఊరేగింపు నిర్వహించారు. తొలుత స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. హంసవాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ఉండ్రాజవరం రామకృష్ణా నగర్‌కాలనీ వద్ద వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గొల్లేపల్లి వెంకటేశులు, మడిచర్ల శ్రీనివాస్, పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగి స్వరం



బయోమెట్రిక్ కష్టంగా ఉంది


పెద్దిరాజు, కార్యదర్శి, నిడదవోలు

‘ ఉదయం 5 గంటలకు బయోమెట్రిక్ హాజరువేసి విధులు ప్రారంభించాలి. సిగ్నల్ వ్యవస్థ పనిచేయక , విద్యుత్ సమస్యతో బయోమెట్రిక్ హాజరు ఆలస్యమైతే ఒక సెలవు కోల్పోవాల్సి వస్తుంది. వేరేపంచాయతీకి వెళ్లి హాజరు వేసేందుకు ప్రయత్నించినా అక్కడా అంతే. దాంతో హాజరు వేసేందుకే అత్యధిక సమయం కేటాయించాల్సి వస్తుంది. దానికి తోడు ఒక్కో కార్యదర్శికి మూడు పంచాయతీలకు పైబడి విధులు నిర్వహించాల్సి రావడంతో కార్యదర్శులపై పని ఒత్తిడి పెరిగింది. అధికారులు కార్యదర్శుల నియామకంపై దృష్టి పెట్టాలి. ’

● నిడదవోలు రూరల్

చినుకు.. చింత!

4 రోజులుగా ముంపులోనే ఉనకరమిల్లి ఎస్సీ కాలనీ



కాలనీ అంతా ఇలాగే: ముంపులో ఎస్సీ కాలనీ

ఉనకరమిల్లి (నిడదవోలు రూరల్) : చినుకు పడిందా.. చింతే.. ఎందుకంటే ఆ కాలనీ నీట మునిగిపోతోంది. నిడదవోలు మండలం ఉనకరమిల్లి ఎస్సీ కాలనీకి ఆనుకుని మలపలవారికుంట చెరువు పొంగి స్థానికంగా ఉన్న ఎస్సీ కాలనీని పలుమార్లు ముంచివేస్తోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గత నెలలో కాలనీ ముంపునకు గురికాగా మోటార్ల సాయంతో నీటిని తోడారు. అప్పుడే శాశ్వత పరిష్కారం చూపాలంటూ గ్రామస్థులు కోరినా అధికారులు చర్యలు చేపట్టలేదు. దీంతో మళ్లీ ముంపునకు గురైంది. చాగల్లు మండలంలోని కలవచర్ల, నిడదవోలు మండలంలోని ఉనకరమిల్లి, కాటకోటేశ్వరం సరిహద్దుల్లో మలపలవారికుంట చెరువు ఉంది. చాగల్లు మండలంలోని కలవచర్లతో పాటు పలు గ్రామాల్లోని మురుగునీరుతో పాటు ఎగువన కురుస్తున్న వర్షపు నీరు కుంట చెరువుకు చేరుతోంది. వేసవిలో పెద్దగా సమస్యలేకపోయినా వర్షాకాలంలో కురిసిన నీరు కుంట చెరువుకు చేరడంతో ఉనకరమిల్లిలోని ఎస్సీ కాలనీ గత 30 ఏళ్ళగా ముంపునకు గురవుతోంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఎక్కువగా రావడంతో కుంటచెరువు నిండుకుని కాలనీని ముంచెత్తింది. గతంలో కుంట నుంచి మురుగు నీరు పారేందుకు బోదెను తవ్వాలని అధికారులు ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. ఇరుగ్రామాల మధ్య వైషమ్యాలకు దారితీస్తున్న తరుణంలో ముంపు నీరును మోటార్లతో తోడించి చెరువుకు ఎస్సీ కాలనీకి మధ్య క్వారీ చట్రుతో అడ్డుకట్ట వేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. అయితే చెరువు పరిమాణం మేర గట్టు నిర్మించకపోవడంతో ముంపునీరు ఎస్సీ కాలనీకి చేరి గృహాలను ముంచెత్తుతోంది. గత నాలుగు రోజులుగా ముంపులోనే ఉన్నా అధికారులు పట్టించుకున్న జాడేలేదు. 30 ఏళ క్రితం నిర్మించుకున్న కాలనీ కావడంతో శిథిలావ్యవస్థకు చేరిన గృహాలు నీటమునగడంతో ఏ క్షణాన కూలతాయోనన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారాన్ని చూపి ముంపు నుంచి కాలనీ ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

కోట సత్తెమ్మ ఆలయానికి రూ. 10 వేల విరాళం

నిడదవోలు : కోటసత్తెమ్మ దేవాలయ ఆవరణలో దాతల సహకారంతో తలపెట్టిన రాజగోపుర నిర్మాణానికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఆనందం వెంకటేశ్వర్లు అన్నారు. నిడదవోలు పట్టణంలో గమిని సర్వేశ్వరరావు రాజగోపుర నిర్మాణానికి బుధవారం పది వేల నూట పదహారు రూపాయల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటసత్తెమ్మ దేవాలయానికి రోజు రోజుకు అనేక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారన్నారు. తొమ్మిది అంతస్తుల రాజగోపుర నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. దాతలు రాజగోపుర అభివృద్ధి పనులకు సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో గమిని నాగేశ్వరరావు,ఇందిర, ఆలయ సూపరింటెండెంట్ ఎల్.లోక్‌నాథ్, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు దొమ్మేటి విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సోపాన రుణాలు అందజేస్తాం

ఎంపీడీవో అబ్బిలి ఆంజనేయులు



ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగులు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : అర్హులందరినీ సోపాన రుణాలకు ఎంపిక చేశామని ఎంపీడీవో అబ్బిలి ఆంజనేయులు బుధవారం తెలిపారు. సమిశ్రగూడెంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కెనరా బ్యాంక్ సిబ్బంది బుధవారం సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 50 యూనిట్లకు 250 మంది దరఖాస్తు చేసుకోగా 160 మంది బుధవారం ఇంటర్వ్యూకు హాజరయ్యారని తెలిపారు.ఆగస్టు 16 నుంచి 14 బ్యాంక్‌ల సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా మండలానికి 515 యూనిట్లు మంజూరుకాగా 2913 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 1517 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్టు చెప్పారు. అర్హులందరినీ ఎంపిక చేశామని చెప్పారు. రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



తరలిన గణపతి...

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని కాకి వారి వీధిలో వినాయకుడు ఐదవ రోజు నిమజ్జనానికి తరలివెళ్లాడు. భక్తులు హారతులివ్వగా ఉత్సవ కమిటి తీన్‌మార్ డప్పులతో బాణసంచా కాల్పులతో పట్టణ పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. యువత ఉల్లాసంగా.. ఉత్సాహంగా గణపతిని నిమజ్జనానికి తరలించారు. పట్టణమంతా ఊరేగించి చినకాశీరేవులో నిమజ్జనం చేశారు.



శశి విద్యాసంస్థలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నిడదవోలు : ప్రమాద సమయాల్లో చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల మనలను మనం రక్షించుకోవడంతో పాటు తోటి వారిని రక్షించవచ్చని అగ్నిమాపక శాఖాధికారి జె.శ్రీనివాసరెడ్డి సూచించారు. పట్టణంలోని శశి విద్యా సంస్థల్లో బుధవారం అగ్ని ప్రమాదాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ప్రమాద సమయంలో అప్రమత్తంగా ఉండి.. ప్రశాంతంగా ఆలోచిస్తే ప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడవచ్చునన్నారు. ప్రత్యక్షంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



చివరి రోజు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

రుణాలు సద్వినియోగం చేసుకోండి

కమిషనర్ కృష్ణ మోహన్ - ముగిసిన ఇంటర్వ్యూలు

నిడదవోలు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులనే వివిధ కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేస్తామని కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. చివరి రోజు బుధవారం నిడదవోలు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసి, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు సంబంధించి ఎస్‌బిఐ గణేష్‌చౌక్ బ్రాంచి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



బ్రిడ్జి నిర్మాణానికి.. మట్టి పరీక్షలు..

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్‌లో ఉన్న రైల్వేగేటు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనల్లో భాగంగా రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు ఏజెన్సీ సాయిల్ టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి సంబంధించి నిడదవోలు సమిశ్రగూడెం ప్రాంతాల్లో ఆరు చోట్ల సాయిల్ టెస్టింగ్ చేశారు. క్షేత్రస్థాయిలో డిజైన్, ప్రతిపాదనలకు సంబంధించి ప్రైవేట్ ఏజెన్సీ ప్రాజెక్ట్ వర్క్‌ను ఆర్‌అండ్‌బీ శాఖాధికారులకు సమర్పించనున్నట్టు సమాచారం.



కాపు నాయకుల అరెస్టు.. విడుదల

నిడదవోలు : తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసీ సమావేశానికి వెళుతున్న కాపు నాయకులను బుధవారం అరెస్టు చేశారు. నిడదవోలు పట్టణ కాపునాడు అధ్యక్షుడు రంగా మధుసూదన రావును పట్టణ ఎస్‌ఐ జి.సతీష్ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియంతృత్వ దోరణి తగదన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వివేకం
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక



ఆర్టీసీ సమాచారం



నరసాపురం నుంచి ఇతర ప్రాంతాలకు

సర్వీసు పేరు	సమయం
హైద్రాబాద్	రాత్రి 7.15. 7.45, 8.00
విశాఖ	మధ్యాహ్నం 12.00, రాత్రి 8.00, 10.00
తిరుపతి	ఉదయం 10.30
భద్రాచలం	ఉదయం 6.15
పామర్రు	సాయంత్రం 2.45
కాకినాడ	ఉదయం 5.00, మధ్యాహ్నం 1.00
ద్వారకాతిరుమల	ఉదయం 5.30
అశ్వారావుపేట	ఉదయం 7.30
మచిలీపట్నం	ఉదయం 6.30, మధ్యాహ్నం 1.30
జంగారెడ్డిగూడెం	ఉదయం 5.00
కమలాపురం	ఉదయం 4.00, మధ్యాహ్నం 2.15
సత్తుపల్లి	ఉదయం 4.00, 5.15
నాగాయలంక	మధ్యాహ్నం 1.45

రాజమండ్రి (**ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్)**

ఏలూరు (**ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటలకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్)**



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు		సమయం
77265	నిడదవోలు	ఉ.	4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ.	6.05
77203	గుడివాడ	ఉ.	7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ.	10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ.	10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ.	12.40
77025	భీమవరం	మ.	3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా.	5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా.	6.55
77241	రాజమండ్రి	రా.	7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా.	11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం : 99854 08990
„ రూరల్ : 80087 07494
నరసాపురం అర్బన్ : 9491018919
మొగల్తూరు : 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	వివేకం
శ్రీదేవి జానకి మినీ	ఆనందో బ్రహ్మ

విద్యుత్ ఆధునికీకరణ పనులకు శ్రీకారం..

లో ఓల్టేజి సమస్య పరిష్కరించేందుకు చర్యలు - రెండు నెలల్లో పూర్తి చేస్తామంటున్న అధికారులు

పట్టణంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీల్ కింద రూ.1.07 కోట్లు వెచ్చించి ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈపనుల్లో భాగంగా పట్టణంలో అదనంగా 51 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇది కాకుండా 24 కిలోమీటర్ల మేర 11కేవీ విద్యుత్ వైర్లను మార్చనున్నారు. మరో 3 కిలోమీటర్ల మేర కొత్త కండెన్సర్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం కొత్తగా మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పట్టణంలో 24,134 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి రోజు 12 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. 200 ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. 33కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు రెండు 11కేవీ సబ్‌స్టేషన్లు ఉన్నాయి.అయినప్పటికీ పట్టణంలో చాల వార్డుల్లో లోఓల్టేజ్ సమస్య ఉంది. రాత్రి పది దాటితే గాని ఫ్యాన్లు, లైట్లు స్పీడ్‌గా తిరగని పరిస్థితి. చినుకు పడినా... గాలి వీసినా... విద్యుత్ సరఫరాకు అంతరాయం. ఈసమస్యకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతో ఈపీడీసీఎల్ ఐపీడీఎస్ స్కీల్ క్రింద నిధులు కేటాయించింది. **- నరసాపురం**



పనులు పూర్తయితే నిరంతర విద్యుత్



హేమంత్ కుమార్, ట్రాన్స్‌కో ఏడీఈ

పనులు పూర్తయితే పట్టణంలో ఎక్కడ లోఓల్టేజ్ సమస్య ఉండదు. నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించేందుకు అవకాశం ఉంటుంది. పాత లైన్లు మార్చడం వల్ల లోడ్ ఎక్కువైనా అంతరాయ సమస్య ఉండదు. రెండు నెలల్లో పనులను పూర్తి చేస్తాం.

ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు పనులు ప్రారంభం

నరసాపురం టౌన్ : లోఓల్టేజ్ లేని నియోజకవర్గంగా తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ఎమ్మెల్యే మాధవనాయుడు చెప్పారు. బుధవారం పట్టణంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు స్కీమ్‌ను ఆయన ప్రారంభించారు. 9, 13, 26, 28, 29 వార్డుల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి అదనంగా మరో 200 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు



పుస్తకాలను అందిస్తున్న శాస్త్రవేత్త, మత్స్యశాఖ అధికారులు

ముగిసిన ఆక్వా శిక్షణ తరగతులు

నరసాపురం రూరల్ : మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామంలో రెండ్రోజులుగా నిర్వహించిన ఆక్వా శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ముగింపు శిక్షణ కార్యక్రమానికి ఉండి శాస్త్రవేత్త ఎన్.వరభద్రరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. తీరంలో సమైక్యంగా పీతలు, పండుగొప్ప సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. కొంత మంది సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం నుంచి సబ్సిడీలను పొంది పంట సాగు చేసుకునేందుకు వీలుంటుందన్నారు. బాక్సుల్లో సాగు చేయడం వల్ల పీతలకు ఎటువంటి వైరస్ సోకదన్నారు. అంతేకుండా అధిక లాభాలను పొందవచ్చన్నారు. మత్స్యశాఖ భీమవర ఏడీఈ డాక్టర్ ఫణి ప్రకాష్ మాట్లాడుతూ సాగుపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో మూడ్రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సబ్సిడీలు, సాగు ఎలా చేపట్టాలి తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవోలు ఏడుకొండలు, అర్.అప్పలరాజు, వి.సత్యనారాయణ, సిబ్బంది సతీష్, శ్రీదేవి, స్వాతి, సత్యనారాయణ, చక్రవర్తి, నర్శింహరావు పాల్గొన్నారు.

వైద్యుడు ప్రకాష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నరసాపురం : ప్రముఖ వైద్యుడు ప్రకాష్‌ను బుధవారం ఎమ్మెల్యే మాధవ నాయుడు పరామర్శించారు. బాడవలోని ఆయన నివాసానికి వెళ్లి సంతాపం తెలిపారు. ఇటీవల ప్రకాష్ తల్లి లక్ష్మి రాఘవమ్మ మృతి చెందిన విషయం విదితమే. ఎమ్మెల్యే వెంట రాయుడు శ్రీరాములు, పులపర్తి ప్రతాఫ్, డాక్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.

టూరిజం పనులు పరిశీలన

నరసాపురం టౌన్ : లలితాంబ రేవు వద్ద ఏపీ టూరిజం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెస్టారెంట్ పనులను ఎమ్మెల్యే మాధవనాయుడు పరిశీలించారు. మరో నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రత్నమాల, వీసీ పొన్నాల నాగబాబు, అర్బన్ బ్యాంకు చైర్మన్ వెంకట నరసయ్య, డీఈ మూర్తి, కమిషనర్ రమణ, ఏడీఈ హేమంత్ కుమార్, ఏఈ మనోజ్ కుమార్, కౌన్సిలర్లు పెదసింగ్ మణి, అరేటి వేణు, అధికారి అనంతరామారావు, అబిదా సుల్తానా, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, కొల్లు పెద్దిరాజు, పతివాడ మార్కండేయులు, షేక్ హుసేన్, భూపతి నాయుడు, మల్లాడి మూర్తి, సిబ్బంది రాము, కుమార్, మోబీన్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న నాని

ఘనంగా నాని జన్మదిన వేడుకలు

నరసాపురం టౌన్ : మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తనయుడు నాని జన్మదిన వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. రుస్తుంబాదలోని గొగులమ్మ ఆలయం వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో పోలిశెట్టి దినేష్, భావిశెట్టి సురేష్, ఆనంద్, ఎం.రమేష్, గన్నాబత్తుల సత్య, కడలి నాగరాజు, ఎం.గోపి, పి.అబి, జి.రవి, సి.సందీప్, ఎస్.భార్గవ్, అకన ప్రసాద్, జి.రాజా, సి.రాజీవ్, జి.శంకరం, ఎం.ఫణిధర్, మల్లిపూడి రాకేష్, వి.దుర్గా, బి.మణి, జి.గణేష్ పాల్గొన్నారు.



వస్త్రాలు పంపిణీ చేస్తున్న పవన్ అభిమానులు

వృద్ధులకు పవన్ అభిమానులు వస్త్రాల పంపిణీ

నరసాపురం టౌన్ : పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం పట్టణంలోని బొండామ్మ వృద్ధాశ్రమంలో నిర్వహించారు.జనసేవ సేవదళ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు భవానీ విజయ కుమార్, గుగ్గిలపు శివరామకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పవన్ అభిమానులు ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పవన్ అభిమానులు కూనపరెడ్డి రామకృష్ణ, కొండేటి చిన్న నాగశ్రీను, ఎండీ సలీం, నల్లి ప్రసాద్, ఉప్పులూరి రాంబాబు, పరసా ముత్యం, కర్ర సత్యనారాయణ, దుర్గాజీ పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్‌పై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

నరసాపురం : మొగల్తూరు సబ్‌రిజిస్ట్రార్ పనితీరుపై బుధవారం సీతారాంపురం సొసైటీ అధ్యక్షుడు కలవకొలను తాతాజీ సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీకి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్లు కాలయాపన చేస్తున్నారంటూ, సరైన సమాధానం చెప్పకుండా రిజిస్ట్రేషన్లను వాయిదా వేస్తున్నారని, విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ డివిజన్ రిజిస్ట్రార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. విచారించి నివేదిక ఇవ్వాలన్నారు. ఆ తరువాత మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్‌తో కూడా ఫోన్‌లో మాట్లాడారు. పని తీరు మారకపోతే ప్రభుత్వానికి నివేదిస్తానని హెచ్చరించారు.

టూరిజానికి మంచి ఉపాధి అవకాశాలు

నరసాపురం టౌన్ : టూరిజం కోర్సుకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని వైఎన్ కళాశాల కోశాధికారి డాక్టర్ యర్రమిల్లి గోపాలకృష్ణ మూర్తి అన్నారు. టూరిజం, నన్నయా యూనివర్సిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోశాధికారి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పర్యటనరంగానికి మంచి భవిష్యత్ ఉందన్నారు. పర్యటర రంగం అభివృద్ధి చెందితే దేశ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈసందర్భంగా పోటీల కోఆర్డినేటర్ రమణ మాట్లాడుతూ ఐదు టీమ్‌లను ఏర్పాటు చేసి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, పీజీ డైరెక్టర్ చింతారావు, గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరావు, అధ్యాపకులు ఉభయ్ భాస్కర్, వెంకటేశ్వర్లు, బాలరాజు, యాకోబ్, నాగేశ్వరరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ తెరవాలి : సీఐటీయూ

నరసాపురం టౌన్ : చాగల్లు షుగర్ ఫ్యాక్టరీని తెరవాలంటూ బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 30 రోజులుగా కార్మికులు ధర్నా చేస్తున్న యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.తక్షణం పది నెలల జీతాలు చెల్లించి కంపెనీని తేరవాలన్నారు. అనంతరం డీటీ ఝాన్సీకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కవురు పెద్దిరాజు, పి.రాము, సత్తిబాబు, లక్ష్మణరావు, శంకరం, రాము పాల్గొన్నారు.



అధికారులకు వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు



వారికో న్యాయం.. మాకో న్యాయమా?



పింఛన్లు పొందేందుకు ఈ వివక్షేల? • వృద్ధుల ఆవేదన

యలమంచిలి: సంక్షేమ పథకం పింఛన్లు పొంద డానికి 65 సంవత్సరాలు నిండితేకాని మంజూరు చేయకపోవడం సరికాదని పలువురు వృద్ధులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు 60 సంవత్స రాలు నిండితే వృద్ధులు అయ్యారని వారితో పదవీ విరమణ చేయించి పింఛన్లు ఇస్తున్నారని, ఆర్టీసి, రైల్వేల్లో 60 సంవ త్సరాల వృద్ధులకు టిక్కెట్టులో రాయితీ కల్పిస్తున్నారని అటువంటిది ప్రభుత్వ సంక్షేమ పింఛన్లు పొందడానికి 65 సంవత్సరాలు నిండాలన్న నిబంధన సబబు కాదని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. 60 సంవత్సరాలు నిండిన పేద వృద్ధులు నడుం వంగి కాళ్లు చేతుల్లో సత్తువ పోయి పనిలోకి వెళ్ళలేక ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారికి సీఎం పింఛన్లు మంజూరు చేయడంలో సవతి ప్రేమ చూపుతున్నారని వాపోతు న్నారు. ప్రభుత్వం దృష్టి సారించి 60 ఏళ్లు నిండిన పేదవారికి సంక్షేమ పించన్లు పొందడానికి అర్హతయ్యేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతున్నారు.

ఈ వయస్సులోనూ తప్పని కష్టం



రేపు ఎలా ఉంటుందో ఎవ్వరూ చెప్పలేరు. నాకు 63 సంవత్సరాలు ఏరోజు కారోజు సోడాలు అమ్ముకుని జీవనం గడుపుతున్నాను. 60 సంవత్సరాలు వచ్చిననాటి నుంచి పింఛన్లు మంజూరు చేస్తే ఈ వయస్సులో నాకు ఈ కష్టం తీరుతుంది.

-కొండేటి ఆనందరావు, చిరువ్యాపారి, దొడ్డిపట్ల

మాకూ పింఛన్లు ఇవ్వాలి



రోజురోజుకు సత్తువ కోల్పోతున్నా. గతంలో మాదిరిగా కూలి పనులు చేయలేకపోతున్నా. నాకు వయస్సు 60 ఏళ్ళు దాటింది. రోజు గడవడమే కష్టంగా మారింది. 60 సంవత్సరాల నిండిన వారికి సంక్షేమ పింఛన్లు మంజూరుచేయాలి.

-కొండేటి చిన్నచంటి, కూలీ, బూరుగుపల్లి

ఉద్యోగి స్వరం



వైద్య ఆరోగ్య శాఖలో పోస్టులను భర్తీ చేయాలి

టి. నాగరాజు,
వైద్య ఆరోగ్యశాఖ, దొడ్డిపట్ల

వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు నర్సులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు వంటి పోస్టులను భర్తీ చేయాలి. అవకాశం లేని సమయంలో ఔట్ సోర్సింగ్ విధానంలో గాని, కాంట్రాక్టు పద్ధతిలోగాని సిబ్బందిని నియమించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది.

● యలమంచిలి

రేపటి నుంచి జ్ఞాన విజ్ఞాన మేళ

పాలకొల్లు అర్బన్: రైల్వేస్టేషన్ దగ్గర లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ హైస్కూల్‌లో సెప్టెంబర్ 1, 2 తేదీల్లో జ్ఞాన విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నట్టు స్కూల్ ప్రెసిడెంట్ తిరుపతిరాజు తెలిపారు. ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థులను పంపాలని హెచ్ఎంలు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



క్షీరపురి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం



స్నేహ ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన గణనాథుడిని నిమజ్జనానికి తీసుకువెళుతున్న దృశ్యం

వైభవంగా నిమజ్జనోత్సవాలు

పాలకొల్లు అర్బన్: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన పలు పందిళ్ళలోని గణనాథుల విగ్రహాలను బుధవారం భారీ ఊరేగింపులతో నిమజ్జనానికి తరలించారు. పట్టణంలోని ఛాంబర్స్ కళాశాల సమీపంలోని శ్రీ క్షీరపురి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని మేళతాళాలతో ఊరేగించి నరసాపురం కాలువలో సాయి బాబా గుడి వద్ద నిమజ్జనంగా గావించారు. అదే విధంగా బస్టాండ్ సమీపంలో స్నేహ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన గణనాధుడిని పట్టణంలో ఆటో వర్కర్స్, అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా ఊరేగించి నరసా పురం కాలువలో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రసాదం లడ్డూలను మూడింటిని భక్తులు రూ. 2, 3, 4 వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఊరేగింపులో భక్తులకు లడ్డు, పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు.



విద్యార్థినులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ నాగమణి

విద్యార్థినులకు వసుధా

నోట్ పుస్తకాల వితరణ

పాలకొల్లు అర్బన్: స్థానిక డీఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వసుధా ఫౌండేషన్ చైర్మన్ సౌజన్యంతో విద్యార్థినులకు ఉచితంగా నోట్ పుస్తకాలను ఏరియా కన్వీనర్ పీ బుద్ధరాజు అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నాగమణి అధ్యక్షత వహించారు. కళాశాలలోని 200 మంది విద్యార్థినులకు పుస్తకాలు అందించారు. బుద్దరాజు మాట్లాడుతూ వసుధా ఫౌండేషన్, చక్రా చారిటబుల్ ట్రస్టులు ద్వారా విద్యారంగం, వైద్యరంగాలకు ఎంతగానో సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డివిఎస్ లక్ష్మీ, ఎస్‌పి చంద్, కెఎస్‌వి రంగారావు, ఆర్ మేరీమోజెస్, పి అమిత, సిహెచ్ సుందర్‌సింగ్, హారతీ, రాధా దేవి, భాగ్యలక్ష్మీ, శైలజ, సుమ, లలిత, దీపిక, దేవిక, సునీత, దేవి, ప్రశాంతి, విద్యార్థినీలు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సత్కారం

యలమంచిలి: మండలంలోని కాజ(పడమర) పెచ్చెట్టివారి మెరక ఎంపీపీ పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం, బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత కార్యక్రమాలు బుధవారం సర్పంచ్ గుబ్బల నాగత్రిమూర్తులు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ అడవిపాలెం ఎంపీపీ పాఠశాల నుంచి మైలాబత్తుల శ్రీదేవి, గుమ్ములూరు ఎంపీపీ పాఠశాల నుంచి పి. సిలిజా కుమారిలు బదిలీపై వచ్చి పెచ్చెట్టి మెరక ఎంపీపీ పాఠశాలలో చేరినందున వారిని పూలమాలలతో స్వాగతించారు. అదేవిధంగా బదిలీపై గంగడపాలెం పాఠశాలకు వెళ్ళిన పోడూరు నాగరాజును దుశాలువాకప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగ త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ఎనలేని కృషిచేశారని నాగరాజును కొనియాడారు. అదేవిధంగా మరింత మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఎదిగేలా నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

లబ్ధిదారుని వాటా చెల్లింపునకు నేడు తుది గడువు

పాలకొల్లు టౌన్: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా పట్టణ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన దరఖాస్తులు చేసుకున్నవారు చెల్లించాల్సిన బ్యాంకు డీడీ లను గురువారం నాడు చెల్లించాలని పురపాలక సంఘ కమిషనర్ ఎ రామ్మోహన్‌రావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 31వ తేదీతో గడువు ముగుస్తున్నందున డీడీలు సమర్పించి తగిన రశీదులు పొందాలని కమిషనర్ తెలిపారు.



రిక్షా కార్మికులకు భోజన ప్యాకెట్లు అందజేస్తున్న జనసేన కార్యకర్తలు

జనసేన భోజనాల వితరణ

పాలకొల్లు టౌన్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మారుతీ థియేటర్ వద్ద 40 మంది రిక్షా కార్మికులకు భోజనాన్ని అందించారు. జనసేన సేవాదళ్ సభ్యులు ఇంటి ప్రవీణ్ నాయుడు, వాస్కూరి మంజునాథ్, వై రవీంద్రనాయుడు, షేక్ వలీ, తదితరులతోపాటు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల నుంచి అభిప్రాయ సేకరణ

సినీ హీరో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో మార్పులు తీసుకొస్తారని యువత అభిప్రాయ వ్యక్తం చేసినట్టు ఆ పార్టీ కార్యకర్తలు తెలిపారు. బుధవారం జనసేన పార్టీ విద్యార్థుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ విధానాలు, రాజకీయాలపైనా యువత అభిప్రాయాలను ప్రశ్నాపత్రంలో రూపొందించి అభిప్రాయాలను సేకరించారు. స్థానిక ఛాంబర్ కళాశాల వద్ద 400 మంది విద్యార్థుల నుంచి ఈ అభిప్రాయాలను సేకరించినట్లు నిర్వాహకులు పోలిశెట్టి నవీన్, యాతం సురేంద్ర, గమిడి సూర్యలు తెలిపారు.

'పాలంకి'కి ఎమ్మెల్యే నిమ్మల పరామర్శ

యలమంచిలి: మండలంలోని కాజా తూర్పు గ్రామానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు పాలంకి సత్యనారాయణ పెద్దమ్మ పాలంకి సీతామహాలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే రామానాయుడు బుధవారం సత్యనారాయణను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నాని, చిట్టూరి సీతారామాంజనేయులు, మాతా రత్నంరాజు, సర్పంచ్ సత్తినీడి రాజా, ఎంపిటిసి సర్వేశ్వరరావు, కాజ పడమర సర్పంచ్ గుబ్బల నాగత్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	వివేకం
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	అర్జునరెడ్డి
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మ
మారుతి	జయ జానకి నాయక


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవ నాయుడు

మాజీ సర్పంచ్‌కు పితృ వియోగం

మొగల్తూరు : పేరుపాలెం సౌత్ మాజీ సర్పంచ్, పేరుపాలెం సహకార సంఘ మాజీ అధ్యక్షుడు నరసాపురం మార్కెట్ యార్డ్ డైరక్టర్ సత్తినేని సిద్ధి సాయిబాబు తండ్రి సత్తినేని నాగేశ్వరరావు(80) బుధవారం మృతి చెందారు. ఈయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు సాయిబాబు సర్పంచ్‌గా పని చేయగా సోదరి కొప్పినీడి వెంకటలక్ష్మి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా పనిచేశారు. నాగేశ్వరరావు మృతివార్త తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవ నాయుడు పేరుపాలెం వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు ముదునూరి ప్రసాదరాజు, కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజులు సంతాపం తెలిపారు.

ఉపాధి పథకంలో పశుగ్రాసం పెంపకం

మొగల్తూరు : జాతీయ ఉపాధి హామీ పథకంలో పశుగ్రాసం పెంచుకుని విక్రయించేందుకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్టు మండల పశువైద్యాధికారి కె.విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాసం పెంచితే అందుకు అయ్యేపూర్తి ఖర్చు ఉపాధి నుంచి పొందవచ్చన్నారు. ఎకరా కౌలుకు ఏడాది రూ.25 వేలు, పెట్టుబడి ఖర్చులు ఏడాదికి రూ.40 వేలు, నీటిసదుపాయం ఉండి, వర్షం నీరు నిల్వ ఉండకూడదన్నారు. ఇదే పొలంలో కొబ్బరి, మామిడి ఫలసాయం ఉండని భూములను మాత్రమే ఎంపిక చేస్తామన్నారు. ఇప్పటి వరకు మండలంలో 35 ఎకరాలు ఈ పథకంలో నమోదు చేశామన్నారు. 15 ఎకరాల్లో గడ్డిమొక్కలు నాటడం జరిగిందన్నారు. ఏపీబీఎన్-2, సీవో-4, సూపర్ నేపియర్ వంటి రకాలను పెంచడం వల్ల ఏడాదికి 150 టన్నులు వరకు దిగుబడి వస్తుందని, కిలో రూపాయికి లబ్ధిదారులు విక్రయించుకోవచ్చన్నారు. ఇంకనూ ఆసక్తి ఉన్న రైతులు వెలుగు లేదా తమ కార్యాలయాలను సంప్రదించాలని ఆయన కోరారు.




మూసి ఉన్న ఏటీఎం, నగదు కోసం బ్యాంకులో ఖాతాదారులు

తీరని నగదు కష్టాలు

పనిచేయని దొడ్డిపట్ల ఇండియన్ బ్యాంక్ ఏటీఎం

బ్యాంకుల్లో నగదు దాచుకోలేమంటున్న ఖాతాదారులు

యలమంచిలి: మండలంలోని దొడ్డిపట్లలో ఇండియన్ బ్యాంక్ సౌజన్యంతో నెలకొల్పిన ఏటీఎం గత 8 నెలలుగా మూతపడి 20 గ్రామాల ప్రజలకు ఉపయోగంలేదని పలువురు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. తమ ఖాతాల్లో నగదు ఉన్నా అవసరానికి తీసుకుందామంటే అటు బ్యాంకులో అవసరానికి సరిపడ నగదు ఇవ్వడం లేదని, ఇటు ఏటీఎంలలోనూ నగదు ఉంచడంలేదని పలువురు ఖాతాదారులు వాపోతున్నారు. బ్యాంక్‌లో నగదు పూర్తిస్థాయిలో అందకపోయినా ఏటీఎం ద్వారానైనా పొందుదామంటే పెద్దనోట్లు రద్దు నాటి నుంచి నేటికీ ఏటీఎంలో నగదు పెట్టిన దాఖలాలు లేవని పలువురు వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బాధలు పడలేక ఉన్న కొద్దిపాటి నగదును తమ వద్దే దాచుకునే పరిస్థితికి వచ్చామని పలువురు ఖాతాదారులు చెబుతున్నారు.

నగదుకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం



ఖాతాదారులకు పూర్తిస్థాయిలో నగదు అందేందుకు చర్యలు తీసుకున్నాం. బ్యాంక్ సెలవు దినాల్లో నగదు పొందేందుకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కొత్త ఏటీఎం మిషన్‌ను రప్పించాం. ఇన్‌స్టాలేషన్ పూర్తికాగానే ఏటీఎంలో ఎప్పటికప్పుడు నగదు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం.

- నిరంజన్ కార్తిక్, సీనియర్ బ్యాంక్ మేనేజర్, దొడ్డిపట్ల, ఇండియన్ బ్యాంక్

మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి

యలమంచిలి : 2004 సంవత్సరం తరువాత నియమించిన ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే మిలియన్ మార్చ్‌కు ఎస్‌టియు మండల శాఖ పూర్తి మద్దతుని స్తుందని, అదే విధంగా మన మండలం నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు మిలీనియం మార్చ్‌లో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు ప్రేమ కుమార్, ప్రధాన కార్యదర్శి రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.


ఆట స్థలానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

దాతల సహకారం అభినందనీయం

సర్పంచ్ ఈతకోట లక్ష్మీ సుజాత

యలమంచిలి : క్రీడాభివృద్ధికి దాతలు స్థలాలు దానం చేయడం అభినందనీయమని సర్పంచ్ ఈతకోట లక్ష్మీసుజాత అన్నారు. బుధవారం గుంపర్రు జడ్పీ పాఠశాలకు దాత కందాళం నర్సింహాచారి అందజేసిన ఆటస్థలానికి సర్పంచ్ సుజాత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దాతలు విద్యాభివృద్ధికి, క్రీడాభివృద్ధికి సహకారం అందించడం వల్ల పేద విద్యార్థులు సైతం అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆటస్థలం దాత కందాళం నర్సింహాచారిను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కడలి సీతారామాంజనేయులు, గ్రామ రెవెన్యూ కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

యలమంచిలి : బడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయు డు అన్నారు. బుధవారం మండలంలోని కాజ (తూర్పు, పడమర), ఊటాడ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గావించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి ఆర్థిక సమస్యల్లో ఉన్నా సమర్థుడైన సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి సంక్షేమ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నంద్యాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం చేకూర్చాయని, తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కొంతేరులో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 60 లక్షలతో రెండు సీసీ రోడ్లుకు, రూ. 5 లక్షలతో మరో సీసీ రోడ్డుకు శంకుస్థాపన, రూ. 10 లక్షలతో పూర్తయిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల ప్రారంభించారు. అదేవిధంగా కాజ (పడమర)లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 50 లక్షలతో సీసీ రోడ్డుకు, రూ. 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, కాజ (తూర్పు)లో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన, రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఊటాడలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. సర్పంచ్‌లు నిమ్మకాయల హిమ బిందు, గుబ్బల నాగత్రిమూర్తులు, సత్తినీడి రాజా, ఎంపీటీసీ కొప్పినీడి సర్వేశ్వరరావు, తానింకి వెంకట కృష్ణారావు, ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నాని, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం..

ఇటీవల నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించినందుకు, అందుకు శ్రమించిన ఎమ్మెల్యే డాక్టర్ రామానాయుడుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొంతేరు తూర్పు గ్రామంలో టీడీపీ నాయకులు కేక్ కట్‌చేసి అభినందనలు తెలిపి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.


కొంతేరులో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల


నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న వినాయకుడి విగ్రహం

వేడుకగా వినాయకుడి నిమజ్జనాలు

మొగల్తూరు : వినాయక చవితి సందర్భంగా పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన గణనాథుడు విగ్రహలను పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. మొగల్తూరులోని ముక్కువారివీధి, వెలిదివారివీధి, లాకు, పేరుపాలెంకృష్ణాష్టమి గుడి ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయకుడు విగ్రహాలను భారీ బాణ సంచాకాలుస్తూ, తీన్మార్ డప్పులు, యువకుల చిందులతో గణనాథుడిని ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు.

మొగల్తూరు లాకు వద్ద వినాయకుడి ఆలయంలో కొప్పాడ గణపతి సమర్పించిన 151 కిలోల లడ్డూ ప్రసాదానికి వేలం నిర్వహించగా కుక్కలవారితోటకు చెందిన కడలి గోగులమ్మ కుమారుడు వెంకన్న రూ.25వేల 500లకు, ముక్కువారివీధిలోని వినాయకుడి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన లడ్డును రూ.12వేల 100కు, పేరుపాలెం కృష్ణాష్టమి గుడివద్ద ఏర్పాటు చేసిన 36కిలోల లడ్డూ ప్రసాదాన్ని రూ.36 వేలుకు వేలంలో భక్తులు దక్కించుకున్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవం

యలమంచిలి: గుంపర్రు కడిమిపుంతలో నెలకొల్పిన గణనాథుని బుధవారం దొడ్డిపట్ల వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు. ముందుగా స్వామివారిని ఇలపకుర్రు, కుమ్మరిపాలెం, దొడ్డిపట్ల, పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమాలు తుంగా నాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు.

ఘనంగా గణపతి హోమం, కలశపూజ

మొగల్తూరు : మండలంలోని రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారితోట శ్రీకృష్ణుడు ఆలయం వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా బుధవారం స్వామివారికి గణపతిహోమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కొట్టు సత్యనారాయణ అనంతలక్ష్మీ దంపతులు ఈ హోమాన్ని నిర్వహించారు. సాయంత్రం సమయంలో వినాయకుడుకి కలశపూజను గ్రామస్థులు నిర్వహించారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ మొడియం బాబూరావు రాజధానిలో బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యే ప్రతీ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. వంశదార ప్రాజెక్టులో పెళ్లయిన ఆడపిల్లలకు నష్టపరిహారం అందించారని, అదే విధంగా పోలవరంలో అందజేయాలని అన్నారు. ఆయన వెంట సంఘం సభ్యులు ఉన్నారు.

ఉద్యోగి స్వరం



పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కొనకళ్ల కృష్ణారావు, మండల పీఆర్‌టీయూ కార్యవర్గ సభ్యుడు, టి.నర్సాపురం

బయోమెట్రిక్ విధానంలోని సాంకేతిక కారణాల వలన ఉపాధ్యాయులు హాజరు విషయంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగులకు సీపీఎస్ పెన్షన్ విధానంలో ఉద్యోగ భద్రత లేని కారణంగా అభద్రతా భావానికి లోనవుతున్నారు. పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి. మధ్యాహ్న భోజన పథకంలో సరఫరా చేస్తున్న కోడిగుడ్లు నాణ్యమైనవి కాకపోవడం వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. రిలీవర్ లేకపోవడంతో కోరుకున్న స్థానంలో బదిలీలు జరగక పనిచేయలేకపోతున్నాం.

● టి.నర్సాపురం

మీరే మాకు న్యాయం చేయాలి

- ఎమ్మెల్యేను కోరిన పోలవరం నిర్వాసితులు
- సమస్యను ఫోన్‌లో కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే
- సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని సూచన
- రీసర్వే చేసి ఆదుకోవాలని కోరిన ఎమ్మెల్యే



ఏపీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు

బుట్టాయగూడెం : 'మీరే మాకు న్యాయం చేసి ఆదుకోవాలి' అని కుక్కునూరు ముంపు మండలం అమరవరం పంచాయతీ రాజీవ్‌నగర్ గ్రామానికి చెందిన వందలాది మంది ముంపు బాధితులు మండల పార్టీ అధ్యక్షుడు వంటిపల్లి గంగరాజు, గోలమూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రాజానగరంలో ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావును కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. అధికారుల చర్యల పుణ్యమాని తాము ఆరు నెలలుగా పిల్లపాపలతో పస్తులుంటున్నామని, తమరైనా న్యాయం చేయాలని కోరారు. తమకు కూడా ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించేలా చూడాలని వేడుకున్నారు. అందరిలాగానే తమకు కూడా ప్రభుత్వం నుంచి ప్యాకేజీ వస్తుందని ఆశించామని, ఈ నెల 29న ప్రకటించిన ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ జాబితాలో తమ ఆశలు అడియాశలయ్యాయని బోరున విలపించారు. తమకు న్యాయం జరిగేంతవరకు ఇక్కడ నుంచి కదలమని ఎమ్మెల్యేకు తేల్చిచెప్పారు. బాధితుల గోడు విన్నా ఎమ్మెల్యే వెంటనే ఫోన్‌లో విషయాన్ని జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. కుక్కునూరు మండలం అమరవరం పంచాయతీ రాజీవ్ నగర్ గ్రామంలో 514 గృహాలు, 350 కుటుంబాలకు చెందిన సుమారు వెయ్యి మంది వరకు ఉంటున్నారని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపునకు గురయ్యే గ్రామాలలో రాజీవ్‌నగర్‌ను కూడా మొదట్లో అధికారులు గుర్తించారని, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, అవరణాలు, చెట్లు తదితర వాటిని సర్వే చేసి నష్టపరిహారం ఎంత వస్తుందో కూడా ప్రకటించారని కలెక్టర్‌కు తెలిపారు. ఈ నెల 29న ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీలో విడుదల చేసిన జాబితాలో 1 నుంచి 513 వరకు రాజీవ్ నగర్‌కు చెందినవారి పేర్లు లేకపోవడంతో వారు అధికారులను అడుగగా ఉన్నతాధికారులను అడగాలని వారికి చెప్పగా తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్‌కు ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కాంటూరు లెవల్ వరకు మాత్రమే అవార్డు పాస్ చేసినట్టు స్పష్టం చేశారు. బాధితుల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేకు సూచించారు. అవసరమైతే ఇరిగేషన్‌వారితో రీసర్వే చేయించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గురువారం గ్రామంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, ఈలోపుగా ముఖ్యమంత్రి దృష్టికి బాధితుల సమస్యను తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్‌కు తమ గోడును వెళ్లబోసుకుంటున్న ముంపు బాధితులు

భూములను స్థానిక గిరిజనులకే ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ ప్రకటించినట్టుగా బుట్టాయగూడెం మండలంలో ముంపు మండలాల నిర్వాసిత గిరిజనులకు పంపిణీ చేసిన భూములను స్థానిక గిరిజనులకే కౌలుకు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఐటీడీఏలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కౌలు పేరుతో గిరిజనేతరులకు ఇవ్వడాన్ని ఆయన వ్యతిరేకించారు. అలా చేయడం వలన గొడవలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలుకు ఇచ్చినా, తీసుకున్న చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారని, స్థానిక గిరిజనులకు ఇవ్వడం వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. కౌలుకు ఇవ్వని పక్షంలో నిర్వాసితులే సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందల సంఖ్యలో ఐటీడీఏకు వచ్చిన బాధితులు, గిరిజనులు వివిధ సమస్యలపై సుమారు 1450 వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ముఖ్యంగా ముంపు మండలాలకు చెందిన బాధితుల వినతులే అధికంగా ఉన్నాయి. వీట న్నింటిని అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఏపీవో శ్రీనివాసరావు గిరిజనులకు తెలిపారు.

పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలి

బుట్టాయగూడెం : ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోడెం రాజు, సరియం నాగేశ్వరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జలగం పాల్గొని మాట్లాడారు. 2004 తర్వాత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను అమలు చేస్తోందని, దీని వలన ఉద్యోగులంతా నష్టపోతున్నారని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కుంజా రమేష్, మొడియం దుర్గారావు, కుంజా ముత్యాలరావు, శ్రీను, రాజు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

కలప స్వాధీనం

పోలవరం : అక్రమంగా తరలిస్తున్న విరిగిన మంచం కోడ్ ముక్కలను స్వాధీన పర్చుకున్నామని పోలవరం అటవీశాఖాధికారి దావీదు రాజు తెలిపారు. సింగన్నపల్లి చెక్‌పోస్టు వద్ద గోదావరిలో తరలిస్తుండగా టేకు జాతికి చెందినవి 99, రోజ్‌ఉడ్‌కు చెందిన 4 కోడ్ ముక్కలను స్వాధీన పర్చుకోగా వాటి పరిమాణం 624 సీఎం వచ్చిందని, వాటి విలువ రూ.31,575 ఉంటుందని తెలిపారు. కలప స్వాధీన పరుచుకున్న వారిలో సింగన్నపల్లి చెకింగ్ అధికారి సోమరాజు, నరసింహం తదితరులు ఉన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

టి.నర్సాపురం : మూసివేసిన చాగల్లు షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు బకాయిల వేతనాలు వెంటనే ఇప్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి పి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. టి.నర్సాపురం అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ చాగల్లు షుగర్ ఫ్యాక్టరీలో వేలాది మంది కార్మికులు పనిచేస్తూ జీవనం సాగించారని, 2017 జనవరి 20వ తేదీన ఫ్యాక్టరీని మూసివేశారని, 2016 నవంబర్ నెల నుంచి వేతనాలు ఇవ్వకపోయినా ఫ్యాక్టరీ నడిపేందుకు కార్మికులు కృషి చేశారన్నారు. పది నెలలుగా వేతనాలు ఇవ్వక ఫ్యాక్టరీ మూసివేయడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు రెండు సంవత్సరాలుగా బోనస్ ఇవ్వడం లేదని, గతంలో రైతుల బకాయిలు కూడా సంవత్సరాల తరబడి చెల్లించలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను అర్థం చేసుకుని కార్మికులకు రావాల్సిన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.వెంకటేశ్వరరావు, ఎ.మురళీ, వి.రాము, ఎం.కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఆర్.ఐ దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పోలవరం : జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు పురస్కరించుకుని నాలుగు రోజులుగా ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలవరంలో ఉన్న వృద్ధాశ్రమాల్లో బుధవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినాయకుల ఆదేశాల మేరకు పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ రోజు ఒక సేవా కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తాడి మంగారావు, గుణపర్తి సత్యనారాయణ(చిన్ని), బెజవాడ కృష్ణారావు, కృష్ణ, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

జీలుగుమిల్లి : తాటిఆకులగూడెం, జీలుగుమిల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహాల నిమజ్జనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జీలుగుమిల్లి వినాయక ఆలయం వద్ద గణేశునికి సహస్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు కె.చిరంజీవి శర్మ గరిక, వివిధ రకాల పుష్పాలతో కోలా దర్మరాజు, హేమ దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో కొప్పుల అన్నవరం, రూప సత్యనారాయణ, గంగుల రమేష్, వీరబాబు, మురారి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టి.నర్సాపురంలో...

టి.నర్సాపురం : మండలంలోని గ్రామాల్లో గణేశ్ నవరాత్రుల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టి.నర్సాపురం బస్టాండ్ సమీపంలోని వినాయక మండపం, చిన్న గుర్వాయిగూడెం, శ్రీరామవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించి విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించారు. రాజుపోతేపల్లి గ్రామంలో లడ్డు పాటను అదే గ్రామానికి చెందిన ఉండవల్లి వీరభద్రరావు రూ.1.09 లక్షలకు దక్కించుకున్నాడు. శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ ఉత్సవాల్లో ఉంచిన తొమ్మిది కేజీల లడ్డూను ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం వేలం పాట నిర్వహించారు. పాటలో లడ్డూను రైతు దక్కించుకోగా ఆ సొమ్మును శివాలయం అభివృద్ధికి వినియోగిస్తామని ఆలయ కమిటీ తెలిపింది.



రైతుకు లడ్డు అందజేస్తున్న దృశ్యం



రేపల్లేవాడ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కొవ్వాడ కాలువ

పొంగి పొర్లుతున్న కొండవాగులు

పోలవరం : పోలవరం మండలంలో రెండో రోజు కూడా కొండ వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈనెల 29వ తేదీన కురిసిన భారీ వర్షానికి పొంగి పొర్లిన కాలువలు బుధవారం కూడా ఉధృతంగా ప్రవహించాయి. అధిక వర్షాల కారణంగా కొండలపై నుంచి వాగులు ప్రవహిస్తూనే ఉన్నాయి. పేట్రాల, కొవ్వాడ కాలువలు తగ్గినా ముందుకు సాగుతున్నాయి. వరద నీరంతా పట్టిసీమ అవుట్ పాల్ స్లూయిజ్ ద్వారా గోదావరిలో కలుస్తోంది. గోదావరికి నెమ్మదిగా వరద పోటెత్తుతోంది.



ఉద్యోగి స్వరం



బయోమెట్రిక్ కష్టంగా ఉంది

వెంకటేష్, కార్యదర్శి, ఇరగవరం

పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరుగుతుంది. ముఖ్యంగా సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్నాం. మండలంలో 21 గ్రామాలకు కేవలం 9 మంది మాత్రమే పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. దీంతో ఒక్కొక్కరు రెండు, మూడు గ్రామాలు చూసుకోవాల్సిన పరిస్థితి. అంతే కాకుండా ఉదయం 5.30 గంటలకే బయోమెట్రిక్‌లో అటెండెన్స్ వేయడం కష్టంగా ఉంది. ఇరగవరంలో ఆరు గురు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు ముగ్గురు విధులు నిర్వర్తిస్తున్నారు.

● ఇరగవరం

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 22వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 31న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 24,25 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 31న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 24,25 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 31న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	అర్జున్ రెడ్డి
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	వివేకం
శ్రీచిత్ర	వివిపీ -2
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	అర్జున్ రెడ్డి

అత్తిలి :

వెంకట్రామ	వివేకం
కనకదుర్గ	జయ జానకి నాయక





ఉత్సవాలకు హాజరైన అధ్యాపకులు, యువత, మాట్లాడుతున్న చిట్టూరి



యువజనోత్సాహం..

తణుకు : విద్యార్థులలో ఉన్న అంతర్గత నైపుణ్యం వెలికితీయడానికి యువజన సాంస్కృతిక ఉత్సవాలు దోహదపడతాయని కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు అన్నారు.స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ బుధవారం నిర్వమించిన ఏలూరు, కొవ్వూరు డివిజనల్ స్థాయి యువజన సాంస్కృతిక ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు.చదువుతో పాటు యువత అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. ఏపీ సెట్‌వెల్ మేనేజర్ కె.సూర్య ప్రభాకరరావు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో మనకు గుర్తింపు ఇవ్వడమే కాక మనకు మానసిక ఆనందం కలగజేస్తాయన్నారు. కోశాధికారి నందిగం సుధాకర్ మాట్లాడుతూ ఇటువంటి అవకాశాలు యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ, ఏవో డాక్టర్ జె.చంద్రప్రసాద్, సెట్‌వెల్ సభ్యులు పీవీ సత్యనారాయణ, పట్టాభిరామన్న, షేక్ జమా, దుర్గారావు, డాక్టర్ డిఎం నీరజ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.నాగ పద్మావతి,ప్రిన్సిపాల్ ఎం.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డి.కుమారస్వామి, జి.అమృతవల్లి, వి.వెంకటేశ్వరరావు, కెవీ శ్యామలాదేవి, దుర్గా కల్యాణి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులు విజేతలు..

యువజనోత్సవాల్లో పలువురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో కె. సింధూజ(ఎస్‌కెఎస్‌డీ), ఫోక్ డ్యాన్స్ గ్రూప్‌లో ఎస్‌డీఎన్ జ్యోతి గ్రూప్, ఫోక్ సాంగ్ సోలో విభాగంలో సాయి శ్రీప్రియ, ఫోక్ సాంగ్ గ్రూప్ విభాగంలో వి. శ్రావ్య అండ్ గ్రూప్, మోడరన్ డ్యాన్స్ గ్రూప్ విభాగంలో జి.శ్రీదివ్య అండ్ గ్రూప్, మోడరన్ డ్యాన్స్ సోలో విభాగంలో పి.దివ్య, ఎలోకేషన్ విభాగంలో కె.లక్ష్మీప్రసన్న, క్లాసికల్ వాకల్ సోలో విభాగంలో కె.సింధూజ, ఒన్‌యాక్ట్ ప్లే విభాగంలో ఎం.హేమభవాని అండ్‌గ్రూప్,తబల విభాగంలో పి. వాసంతి,హార్మోని విభాగంలో పి.వాసంతి, కీ బోర్డు విభాగంలో ఎస్సీఐఎం ప్రభుత్వ కళాశాల విద్యార్థి టి.పాల్‌సందేష్, ఫ్లూట్ విభాగంలో డి.రమేష్, ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో సీహెచ్ నవ్యశ్రీ(ఎస్‌కెఎస్‌డీ),మోడరన్ సాంగ్‌లో ఎస్.మేఘన విజేతలుగా నిలిచారన్నారు.



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఏపీఎన్‌జీవోస్ నాయకులు

రేపు మిలియన్ మార్చ్‌కు మద్దతు

తణుకు : విజయవాడలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు మద్దతు తెలుపుతున్నట్టు తణుకు తాలూకా ఏపీ ఎన్‌జీవోస్ సంఘ కార్యదర్శి కేవీ సత్యనారాయణ తెలిపారు.స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు.సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు నష్టపోతున్నందున పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు.అనంతరం మిలియన్ మార్చ్ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు, కోశాధికారి కె.ఉమా మహేశ్వరరావు, సహాధ్యక్షుడు కెఎన్‌వీ నరసరాజు,ఉపాధ్యక్షుడు వైవీఎస్‌బీ రాయుడు,ఎన్.సీతారామయ్య,కె.సురేష్, సంయుక్త కార్యదర్శి వెంకటలక్ష్మి,తుమ్మన్న, కె.కరుణాకరరావు, కృష్ణమూర్తి, రాంబాబు, భానుప్రకాష్,ఉషదీప్తి, వెంకటరాజు, మూర్తి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

తణుకు : సైన్స్ అండ్ టెక్నాలజీ టాలెంట్ టెస్ట్‌లో భాష్యం విద్యార్థులు స్టేట్ 4వ ర్యాంక్, జిల్లా ప్రథమ స్థానం సాధించినట్టు ప్రిన్సిపాల్ ఎ. శ్రీమన్నారాయణరెడ్డి తెలిపారు. స్కూలు ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు వారు జనవరిలో నిర్వహించిన 12వ మాథ్స్ అండ్ సైన్స్ స్టేట్ టాలెంట్ టెస్ట్‌లో పీటీఎన్ శ్వేత స్టేట్ 4, ఎ. సాయి ఈశ్వర్ జిల్లా ప్రథమ స్థానం సాధించారన్నారు. విద్యార్థులను స్కూల్స్ డైరెక్టర్ భాష్యం రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ జీవీ పాండురంగారావు, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణరెడ్డి



మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులు

14 మంది క్రీడాకారులకు మెడల్స్

తణుకు : పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో ఈ నెల 18,19,20 తేదీల్లో ఎస్‌ఆర్ రిసార్ట్స్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పెన్‌కాన్ సిలాట్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పట్టణ క్రీడాకారులు ప్రతిభ సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 50 మంది క్రీడాకారులు పాల్గొనగా 14 మంది తణుకు పట్టణానికి చెందిన క్రీడాకారులు మెడల్స్ సాధించారు. తణుకుకు చెందిన డీడీ సత్య, పి.రాకేష్, జీబీ ఎన్‌ఎల్ మంగతాయారు, ఎ.జాస్మిన్, వి. కృపానందం సిల్వర్ మెడల్స్. ఎస్. కనకశ్రీ, జీబీబీ శంకర్, జానుప్రియ, టి.శివరామకృష్ణ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. క్రీడాకారులను తణుకు రామకృష్ణ సేవా సమితి సభ్యులు డాక్టర్ రామబ్రహ్మం, మల్లిన రామచంద్రరావు, సీహెచ్ రామకృష్ణ, కె.గిరీశ్వరరావు, విజయవాడ రామకృష్ణ మిషన్ శశికాంత్‌నంద మహారాజ్ అభినందించారు.

రిటైర్డ్ టీచర్ హెచ్‌వీ రమణమూర్తి మృతి



తణుకు : తణుకులో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేసిన హోతా వెంకట రమణ మూర్తి (75) బుధవారం తెల్లవారుజామున పాలంగి గ్రామంలో ఉన్న స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.ఆయన భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నటుడిగా, రచయితగా, దర్శకుడిగా కళకు మంచి సేవ చేశారు. పెండింగ్ ఫైల్‌లో గుమస్తాగా, ఉత్తరాలకే ఊపిరొస్తే (స్వీయరచన) నాటికలో పోస్టు మాస్టారుగా అద్భుత హస్యాన్ని పంచేవారు. కళాంజలి సంస్థలో అనేక నాటికలలో నటించారు. ఇటీవల దుర్యోధనుని ఏకపాత్ర ధరించి అనేక మంది కళాప్రియులను ఆనందింపజేశారు. హెచ్‌వీ రమణమూర్తి మరణం తీరని లోటని పలువురు పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన పార్థివదేహానికి కెజెఎస్ రామారెడ్డి, సుశర్మ, రసరాజు, కోసూరి గాంధీ, సి.రామ్మోహన్, డాక్టర్ జీఎస్‌వీ ప్రసాద్, డాక్టర్ వి.వెంకటరాజు, దాట్ల సత్యనారాయణ రాజు, ఎన్‌కె ప్రభు, జెఎస్ సుబ్రహ్మణ్యం, వానపల్లి పుల్లంరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

'ఫంక్షన్లలో ఆహారం మిగిలితే సమాచారమివ్వండి'

తణుకు : ఆకలితో ఉన్న వారిని అన్న పెట్టడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని ఉందుర్తి పాల్ ఫౌండేషన్ ఛైర్మన్ ఉందుర్తి ప్రసన్నకుమార్ అన్నారు. తణుకు పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మురికివాడల్లో జీవిస్తున్న వారికి పట్టణం లోని వివిధ కళ్యాణ మండపాల వద్ద జరిగే వివాహ వేడుకల్లో మిగిలిన ఆహారాన్ని సేకరిం చి బుధవారం పేదలకు అందజేశారు. ఫంక్షన్ల లో ఏమైనా ఆహారం మిగిలిపోతే పారవే యకుండా 7036370363 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. వెంటనే వచ్చి పేదలకు అందజేస్తామని తెలిపారు.

నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

తణుకు అర్బన్ : తణుకు పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం 11.30 గంటలకు నిర్వహిస్తామని మునిసిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు తెలిపారు. కౌన్సిల్ సాధారణ సమావేశానికి సభ్యులు హాజరుకావాలన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

ఇరగవరం: ప్రభుత్వం అందజేస్తున్న స్వయం ఉపాధి సోపానం రుణాలు నిరుద్యోగులు సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఇరగవరం ఎంపీడీవో కార్యాలయంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ అభ్యర్థులకు 2 యూనిట్లకు గాను ఆరుగురిని, బీసీ 2 యూనిట్లుకు ఐదుగురిని, ఓసీ అభ్యర్థులకు 13 యూనిట్లకు గాను 23 మందిని ఇంటర్వ్యూలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఆర్టీసీ సమాచారం

- ❖ విశాఖపట్టణం వెళ్లే సూపర్ లగ్జరీ - 9.15, 9.30 గంటలకు.
- ❖ తణుకు -బిహెచ్ఈఎల్ వెళ్లే సూపర్లగ్జరీ -రాత్రి 8.30, అదే విధంగా 9.00
- ❖ బిహెచ్ఈఎల్ వెళ్లే ఇంద్ర ఏసీ రాత్రి. 11.15
- ❖ తణుకు -విశాఖపట్టణం (సూపర్లగ్జరీ) ఉ.9.30
- ❖ తణుకు -బిహెచ్ఈఎల్ గరుడ ఏసీ రా. 9.50
- ❖ తణుకు -సింధనూరు వెళ్లే సూపర్ లగ్జరీ మధ్యాహ్నం 12.15
- ❖ తణుకు -తిరుపతి సూపర్ లగ్జరీ రాత్రి 6.45 గంటలకు

పేకాట స్థావరంపై దాడి

నలుగురి అరెస్టు

అత్తిలి: తిరుపతిపురం ఏటిగట్టు ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు అత్తిలి ఎస్ఐ వీఎస్ వీరభద్రరావు తెలిపారు. పేకాట ఆడుతున్న సమాచారం మేరకు దాడి చేసినలుగురు జూదరులను అరెస్టుచేసి 9 వేల 800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

వానొస్తే నరకమే...

వాహనాలతో కాదు.. నడవాలంటేనే హడల్

బురదమయంగా సత్యవాడ డ్రైన్ రోడ్డు

మరమ్మతులకు ప్రజల వినతి


వర్షపు నీరుతో ఛిద్రంగా మారిన రహదారి

తణుకు: వెంకట్రాయపురం పరిధిలోని సత్యవాడ డ్రైన్ను ఆనుకుని ఉన్న రోడ్డు వర్షం వస్తే ఛిద్రంగా తయారవుతుంది. వార్డులో వచ్చిన చెత్తను కాలువ పక్కన వేస్తున్నారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలు వెళ్లడం వల్ల రోడ్డు మరమ్మతులకు గురైంది. వెంకట్రాయపురంనకు చెందిన వారు మండపాకకు ఈ రోడ్డు మీదే వెళ్లవలసి ఉంటుంది. మామూలు రోజుల్లో ఎలా ఉన్నా వర్షం వచ్చినపుడు మాత్రం బురదగా ఉండటం వల్ల రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

కార్మికుల జీతం బకాయిలు చెల్లించాలి

సిటూ జిల్లా అధ్యక్షుడు రాజా రామ్మోహన్

చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని వినతి


తహసీల్దార్ సత్యవతికి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అంద జేస్తున్న దృశ్యం

తణుకు: చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు 10 నెలల జీతం బకాయిలు చెల్లించి మూసి వేసిన ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు కె. రాజా రామ్మోహన్ రాయ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడుతూ జిల్లాలో చాగల్లు సుగర్స్ పరిశ్రమలో వెయ్యి మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. 1961లో ప్రారంభమైన ఈ ఫ్యాక్టరీ అభివృద్ధికి వేలాది మంది కార్మికులు ఎనలేని సేవలందించారన్నారు. అనేక లాభాలు గడించిన యాజమాన్యం 2017 జనవరి 20న మూసి వేసిందన్నారు. గత 2 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఇవ్వాల్సిన బోనస్ ను సైతం ఇవ్వడం లేదన్నారు. పది నెలలుగా వేతనాల కోసం యాజమాన్యానికి విన్నవించినా పట్టించుకోడం లేదన్నారు. సీఐటీయు డివిజన్ కార్యదర్శి పీవీ ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం, కార్మిక శాఖ జోక్యం చేసుకుని చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ సత్యవతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. అజయకుమారి, పి. దక్షిణామూర్తి, వీఏ రాజు, నాగరత్నం, ఐ. సత్యవతి, టి.సుమ, డీవీఎన్ వేణు, ఎస్. రామకృష్ణ, ఎం. గోవిందరాజు, గార రంగారావు పాల్గొన్నారు.


గుణ్ణం సుధాకర్ను సన్మానిస్తున్న దృశ్యం

డాక్టర్ గుణ్ణం సుధాకర్కు వైద్య రత్న అవార్డు

తణుకు: డాక్టర్ గుణ్ణం సుధాకర్కు వైద్యరత్న అవార్డు హర్షణీయమని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొడ్డు విక్టర్బాబు అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన నక్షత్ర డెంటల్ వైద్యులు డాక్టర్ గుణ్ణం సుధాకర్కు వైద్యరత్న అవార్డును నెగ్గిపూడికి చెందిన మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు సాకా రాజు, సంస్థ అధ్యక్షుడు కర్రి మురళీ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు నక్కా నరేష్ కుమార్ల ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలు సందర్భంగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు సుధాకర్ను అభినందించారు.

తహసీల్దార్కు కార్మికుల వినతిపత్రం

అత్తిలి: చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు తక్షణం చెల్లించి ఫ్యాక్టరీ తిరిగి తెరిపించాలని సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ కనకరాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎన్. రామకృష్ణ, టి. సత్యనారాయణ, నాగరాజు, త్రిమూర్తుల పాల్గొన్నారు.

ఆ మందులు వాడితే దోమలు పెరుగుతాయి..

మండల వ్యవసాయాధికారి కరుటూరి


తూర్పువిప్పర్రులో రైతులకు అవగాహన కల్పిస్తున్న రాజేంద్రప్రసాద్

ఇరగవరం: ప్రస్తుతం రైతులు అధిక మోతాదులో ప్రొఫినోపాస్, క్లోరిపైరిపాస్-50సీసీ, సైపర్మిత్రైన్ వంటి సింథటిక్ పైరత్రోయడ్ మందులను వాడుతున్నారని వీటి వల్ల రాబోయే రోజుల్లో దోమ ఉధృతి అధికమవుతుందని మండల వ్యవసాయాధికారి కరుటూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని తూర్పువిప్పర్రు, సూరంపూడి గ్రామాల్లో ఆయా సర్పంచ్లు ఆకేటి నర్సింహా రావు, బొల్లా వెంకటలక్ష్మి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయట కలుపుని పంట పొలాల్లోకి రాకుండా చూసుకోవాలన్నారు. ఈ విధంగా కలుపు లేతగా ఉన్నపుడు మెట్ఆల్మిక్స్ అనే కలుపు మందును 8 గ్రాములు ఒక ఎకరం పొలంలో పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు పద్మారావు, సైపురెడ్డి కోదండరామారావు, రాము, ఏడుకొండలు, సుబ్బారావు, సత్యనారాయణ, ఎంపీఈవో ధనరాజు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్కాలర్షిప్ను అందజేస్తున్న దాసం బాబ్జి

లక్ష్య సాధనకు విద్యార్థులు పాటుపడాలి

అత్తిలి: విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఎంచుకుని అది సాధించేవరకు శక్తి వంచన లేకుండా పాటుపడాలని ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జి అన్నారు. అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1968-69 ఎస్సెల్సీ చదివిన విద్యార్థులు అసోసియేషన్ విద్యార్థులకు మెమెంటోల, నగదు బహుమతులు అందజేశారు. అత్తిలి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టాపర్లుగా నిలిచిన సాయిమురళి, ఈడూరి సుదర్శనమూర్తి, బాలికల ఉన్నత పాఠశాలలో కె. చాందిని, దేవిశ్రీలకు 4 వేలు చొప్పున నగదు అందజేశారు.

ఆంధ్రజ్యోతి

తాడేపల్లిగూడెం టౌన్

5 | గురువారం 31 ఆగస్టు 2017 | తాడేపల్లిగూడెం | తాడేపల్లిగూడెం టౌన్ | తాడేపల్లిగూడెం అర్బన్



ఉద్యోగి స్వరం



క్షేత్ర స్థాయి సిబ్బందిపై ఒత్తిడి

రాయపాటి వీరబ్రహ్మం,
కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు

"గ్రామాల్లో పనిచేసే క్షేత్ర స్థాయి సిబ్బందికి ఒత్తిడి రోజురోజుకు పెరిగిపోతోంది. దీనికి తోడు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, పారిశుధ్యం, యాజమాన్యం తదితర అంశాలతో ఒత్తిడి మరింత పెరుగుతోంది. దీంతో కార్యదర్శులంతా నిస్సహాయ తకు లోనవుతున్నారు. దీనికి ఉన్నతాధికారుల నుంచి కొంత స్వాంతన అవసరం. ఇలా చేయడం వల్ల ప్రజలకు చేరువగా ఉండి మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు అవకాశం ఉంటుంది."

● తాడేపల్లిగూడెం రూరల్

బకాయి జీతాలు చెల్లించాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయి పడిన 10 నెల జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక క్రెడిట్ సొసైటీకి యాజమాన్యం చెల్లించాల్సిన రూ.70లక్షలు విడుదల చేయాలన్నారు. 2 సంవత్సరాల బోనస్‌ను కూడా ఇవ్వాలని కోరారు. అనంతరం తహసీల్దార్ పాశం నాగమణికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, కండెల్లి సోమరాజు చిటికిన రాము, సత్తి శ్రీనివాసరెడ్డి, త్రిమూర్తు, శిగిరెడ్డి శేషు, వెంకట్రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీకాలనీ వాసులకు దుప్పట్లు పంపిణీ

తాడేపల్లిగూడెం టౌన్ : పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ జన్మదిన వారోత్సవాలు జిల్లా జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిన్వహిస్తుండడం అభినందనీయమని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దూసనపూడి సోమసుందర్ అన్నారు. జిల్లా జనసేన సేవాదళ్ పిలుపు మేరకు పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో నాలుగోరోజు బుధవారం స్థానిక లెప్రసీకాలనీ వాసులకు, రిక్షా పుల్లర్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అతిథులుగా సోమసుందర్‌తో పాటు గూడెం ఏరియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు యడ్లపల్లి మురళి, సీనియర్ జర్నలిస్ట్ వానపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సేవాదళ్ కోఆర్డినేటర్ మారిశెట్టి పవన్‌బాలాజీ ఆధ్వర్యం వహించగా, నీలం సురేష్ తదితరులు హాజరయ్యారు.

భవిష్యత్‌లో నీటి ఎద్దడికి చెక్

పదేళ్ల ప్రణాళిక సిద్ధం
రెండవ సమ్మర్ స్టోరేజ్‌తో తీరనున్న కల
మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్



సమావేశానికి హాజరైన కౌన్సిల్ సభ్యులు, అధికారులు, (ఇన్‌సెట్‌లో) చైర్మన్ బొలిశెట్టి

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణంలో రెండవ సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటుతోను ప్రజల కల తీరుతుందని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. దీని కోసం పది సంవత్సరాల వరకు నీటికి ఎలాంటి భవిష్యత్ ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించామన్నారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ కుంచనపల్లిలో ఉన్న కడియపు చెరువు 110 ఎకరాల్లో విస్తరించి ఉందన్నారు. అయితే ఇప్పుడు మాత్రం చెరువు రూపంలో 53 ఎకరాలు అందుబాటులో ఉందని, దీనిలో ప్రస్తుతం రెండవ సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. నిధుల కోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించామని చైర్మన్ తెలిపారు. ఇది వేసవినాటికి పూర్తి చేసి పట్టణ ప్రజలకు అంకితమిస్తామని వెల్లడించారు.

60 అడుగులు రోడ్డు వెడల్పు ఉండాల్సిందే..

పట్టణంలో గాంధీ బొమ్మసెంటర్ నుంచి కొండాలమ్మగూడెం నిట్ వరకు వెళ్లే రోడ్డు 60 అడుగుల వెడల్పులో ఏర్పాటు చేయాలని కౌన్సిల్ ముక్తకంఠంతో తీర్మానించింది. కౌన్సిల్‌లో ఈ రోడ్డు విషయం అజెండాలో ప్రస్తావించిన సందర్భంలో కౌన్సిలర్లు అందరూ మద్దతు తెలిపారు. 4, 6 వార్డులో విస్తరించిన ఈ రోడ్డుకు ఆ పరిధిలోని కౌన్సిలర్ల సమక్షంలో విస్తరించే కార్యక్రమం నిర్వహించాలని చైర్మన్ ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూధనరావులను దగ్గరుండి రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షించి కౌన్సిలర్లకు సహకరించాలని చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాలు ఇచ్చారు.

33 అడుగులు ఉంటే ప్లాన్ ఇవ్వండి..

నాన్ లేఅవుట్లలో కూడా 33 అడుగుల రోడ్డు ఉంటే ప్లాన్ ఇచ్చే విధంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు సహకరించాలని మునిసిపల్ కౌన్సిల్ కోరింది. 15 నుంచి 25 అడుగుల మధ్య రోడ్లు ఏర్పాటు చేసి ప్లాన్ కోసం ప్రయత్నిస్తే ఇవ్వవద్దని సూచించారు. 33 అడుగుల రోడ్డు ఉన్నా ఇండస్ట్రియల్ ఏరియా అంటూ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని కౌన్సిలర్ గొర్రెల శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 33 అడుగుల రోడ్లు ఉంటే తప్పని సరిగా నిబంధనల మేరకు అనుమతి ఇవ్వాలని చైర్మన్ తెలిపారు.

8.25 ఎకరాల చెరువు పాట రూ.2,05,000..!

పట్టణంలోని జువ్వలపాలెంలో ఉన్న 8.25 ఎకరాల మునిసిపాలిటీ చెరువుపాట కేవలం రూ.2,05,000కు కేటాయించడం పట్ల 4వవార్డు కౌన్సిలర్ పట్నాల రాంపండు ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఇంత విస్తీర్ణంలో ఉన్న చెరువు ఇంత తక్కువ ధరకు ఎందుకు వెళ్లిందని, తిరిగి పాట నిర్వహిస్తే ఎక్కువకు వెళ్లేదన్నారు. దీంతో చైర్మన్ బొలిశెట్టి జోక్యం చేసుకుని చెరువు పరిధి ఆక్రమణలకు గురైందని, సర్వే చేయించి మున్సిపల్ ఆధీనంలోకి తీసుకోవాలని అధికారులకు చైర్మన్ ఆదేశించారు. రైతులు ఈ చెరువునీటిని వినియోగించి వ్యవసాయం చేసుకోవడం వల్ల నీరు ఉండటం లేదన్నారు. దీనివల్లే పాట తక్కువగా వెళ్లిందని ఆవార్డు కౌన్సిలర్ పెండ్యాల చంద్రశేఖర్ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.

తహసీల్దార్ సూచిస్తేనే తీర్మానం చేస్తారా?

ఈఎస్ఐ ఆసుపత్రి కోసం కడకట్ల పరిధిలోని విమానాశ్ర భూముల్లో 2.15 ఎకరాలను కేటాయిస్తూ తీర్మానించాలనే ప్రతిపాదనపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. కౌన్సిల్‌కు తెలియకుండానే తహసీల్దార్ సూచిస్తే అజెండా అంశంగా చేరుస్తారా..అని చైర్మన్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి కౌన్సిల్ దృష్టికి తీసుకురాని అంశాలను అజెండాలో చేర్చవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవాలు



టాక్సీస్టాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక ఊరేగింపు

తాడేపల్లిగూడెం టౌన్ : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆరోరోజు బుధవారం పలు కమిటీల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కేఎస్‌ఎన్ కాలనీ యూత్, కుమ్మరి శాలివాహన సంఘం, టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్, బాలగణేష్ యూత్ తదితర కమిటీల ఆధ్వర్యంలో సుమారు 15కు పైగా నిమజ్జనోత్సవాలు జరిగాయి. స్థానిక ఏలూరురోడ్డులోని కొన్ని రేవులవద్ద నిమజ్జనాలను పురస్కరించుకుని పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక బీవీఆర్ కళాకేంద్రంలో హరికథా కథకురాలు నిరాఘాటం పద్మావతికి సన్మానం చేశారు. కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బాల గణేష్‌యూత్ ఆధ్వర్యంలో..



కేఎస్ఎన్ కాలనీ యూత్ భారీ ఊరేగింపు

ఘనంగా యాలి నాని జన్మదిన వేడుకలు

తాడేపల్లిగూడెం టౌన్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన మాజీ ఎమ్మెల్యే యాలి నాని మరిన్ని ఉన్నత పదవు లను అధిరోహించాలని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆకాంక్షించారు. తెలుగు దేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే యాలి వెంకట మధుసూదనరావు (నాని) 57వ జన్మదిన వేడుకలు స్థానిక కొబ్బరితోటలోని ఆయన నివాసం వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ, యాలి నాని మిత్రబృందం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తమిళనాడులోని ప్రఖ్యాత దేవాలయానికి నాని తమ కుటుంబ సభ్యులతో తరలి వెళ్లడంతో వేడుకలను టీడీపీ, నాని మిత్రబృదం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి కేక్ కట్ చేశారు. స్థానిక వినాయకుడి ఆలయం, బలుసులమ్మ గుడి తదితర ప్రాంతాల్లో నాని పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు రొట్టెలు, పండ్లు పంపిణీ, పడాల వృద్ధాశ్రమ వాసులకు అన్నదానం నిమ్మకాయల యూత్ ఆధ్వర్యంలో చేశారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, మునిసిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ చైర్మన్ కరణం అప్పారావు, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తాటికాయల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



నాని జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు



ఎంపీ మాగంటి బాబుతో మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు

2019లో టీడీపీ విజయమే ధ్యేయం

ఎంపీ మాగంటి బాబు పిలుపు

తాడేపల్లిగూడెం అర్బన్ : 2019లో టీడీపీ విజయమే లక్ష్యంగా తెలుగుదేశం కౌన్సిలర్లు, కార్యకర్తలు పనిచేయాలని ఏలూరు ఎంపీ మాగంటి బాబు కోరారు. మునిసిపల్ చైర్మన్ ఛాంబర్‌లో బుధవారం కౌన్సిలర్లతో పార్టీ విషయాలపై సమీక్షించారు. ఎంపీ బాబు మాట్లాడుతూ స్మార్ట్ సిటీల ఏర్పాటుకు కేంద్రం ఎంతో సుముఖంగా ఉందన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో తనకు ఎప్పటి నుంచో ఉన్న అనుబంధాన్ని తెలిపారు. కౌన్సిలర్లు వారి పరిధిలోని అవసరాలను నివేదిక రూపంలో తయారు చేసుకుని ఢిల్లీ వస్తే అక్కడ నిధుల విషయంలో లోటు ఉండదన్నారు. ఇక ఒకటిన్నర సంవత్సరం మాత్రమే ఎన్నికలకు సమయం ఉందని ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పక్షనేతగా జగన్ విఫలమైయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ, కౌన్సిలర్లు ఎంపీని కలిసి ఘనంగా సన్మానించారు.

గల్ఫ్ బాధిత కుటుంబాలకు సహకరిస్తా...

తాడేపల్లిగూడెం టౌన్ : గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులకు తనవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు గల్ఫ్ హెల్ప్ సెంటర్ అధ్యక్షుడు గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. స్థానిక కైండ్‌నెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు మాణిక్యాలరావుకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సుంకర దొరబాబు, శివ, ప్రశాంత్, బాదిత బంధువులు పాల్గొన్నారు.

నేడు మాజీ సైనికోద్యోగులకు అవార్డులు

తాడేపల్లిగూడెం రూరల్ : మొదటి ప్రపంచ యుద్ధం నుంచి వివిధ యుద్ధాల్లో పాల్గొని వీరోచితంగా పోరాడిన మాజీ సైనికులకు మిలటరీ మాధవరం పంచాయతీ ఆధ్వర్యంలో అవార్డుల కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్టు కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన మాజీ సైనికులు ఎన్. లక్ష్మీనారాయణ, ఎన్.శ్రీరామ్‌మూర్తి, వి.సుబ్బయ్య, ఎస్. పెదవెంకటస్వామి, కె.కృష్ణమూర్తి, ఎన్.రామయ్యలకు ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కౌలూరి పరిమళ, మాజీ సైనికోద్యోగుల సంఘ అధ్యక్షుడు బొల్లం వీరయ్య తదితరులు పాల్గొంటారన్నారు.

ముగిసిన ఏఎంసీ పాలకవర్గం పదవీ కాలం


పాలకవర్గ సభ్యులతో ఏఎంసీ చైర్మన్ పాతూరి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ పదవీ కాలం బుధవారంతో ముగిసింది. ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి నేతృత్వంలోని పాలకవర్గం రెండేళ్లపాటు బాధ్యతలు నిర్వహించింది. రెండేళ్ల కాలంలో ఏఎంసీ ఆదాయం పెంపొందించేందుకు చర్యలు తీసుకున్నారు. గతంలో ఏడాదికి రూ. రూ.3 కోట్లు ఆదాయం మాత్రమే వచ్చేది. రాంప్రసాద్ చౌదరి పాలకవర్గంలో కొత్త చెక్‌పోస్టలను ఏర్పాటు చేశారు. మార్కెట్‌లో ప్రత్యేక బృందాలను నెలకొల్పారు. తద్వారా రెండేళ్ల కాలంలో ఏఎంసీకి అదనంగా రూ.1.60 కోట్ల ఆదా యాన్ని సమకూర్చారు. కొన్నేళ్లుగా పుంతరోడ్ల నిర్మాణంపై నిషేధం అమలులో ఉంది. గడచిన ఏడాది తాడేపల్లిగూడెం ఏఎంసీలో సుమారు రూ. 2కోట్లు విలువైన పుంతరోడ్లను నిర్మించారు. రైతుబంధు పథకంలో జిల్లాలోనే అత్యధికంగా రుణాలు ఇవ్వగలిగారు. బడ్జెట్ కేటాయింపు రూ. 3 కోట్లు అయినప్పటికీ రైతు బంధులో రూ. 4.39 కోట్లు మేర 225 మంది రైతులకు రుణాలు కల్పించారు. దాతల ద్వారా పెద్ద సంఖ్యలో కొబ్బరి చెట్లను ఏఎంసీలో నాటారు. ఈ పాలకవర్గ హయాంలోనే 5వేల టన్నుల సామర్థ్యం ఉన్న గోదామును పూర్తి చేయగలిగారు. రెండేళ్లు పదవీ కాలం ముగియడంతో కొత్త పాలకవర్గం వచ్చేంత వరకు మార్కెటింగ్ అధికారి ప్రత్యేక అధికారికి కొనసాగుతారు.

అందరికీ అందుబాటులో ఉన్నా... రాంప్రసాద్ చౌదరి

రెండేళ్ల పదవీకాలంలో కార్యాలయంలో ఉంటూ అందరికీ అందుబాటులో ఉన్నాను. ప్రతి వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాం. ఏఎంసీ ఆదా యం పెంచాం. ఏఎంసీ సిబ్బందికి ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాం. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గురుతర బాధ్యతగా నిర్వహించడంతో మంచి సంతృప్తినిచ్చింది. గుర్తింపు తెచ్చిపెట్టింది.

రుణాలను సద్వినియోగించుకోండి : ఎంపీపీ


అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేస్తున్న ఎంపీడీవో మల్లికార్జునరావు, మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు

పెంటపాడు : ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా రాణించాలని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అన్నారు. కొన్ని రోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, తదితర కార్పోరేషన్ రుణాలకు సంబందించిన ఇంటర్వ్యూలు బుధవారంతో ముగిసాయి. ఆఖరి రోజు పెంటపాడు ఆంధ్రాబ్యాంక్ పరిధిలోని పెంటపాడు, కెపెంటపాడు, జట్లపాలెం, మౌంజీపాడు తదితర గ్రామాలకు చెందిన రుణాల ధరఖాస్తుదారులకు ఎంపీడీవో మల్లికార్జునరావు, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు లు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిపారు. ఇంటర్వ్యూలకు సుమారు 350 మంది హాజరైనట్లు ఎంపీడీవో మల్లికార్జునరావు తెలిపారు. కార్యక్రమంలో జన్మభూమి కమటిసభ్యులు దాసరి కృష్ణవేణి, మద్దుకూరి రామకృష్ణ, దత్తు ప్రసాద్, గారపాటి భాస్కరరావు, ఈ వోపీఆర్‌డీ ఎస్వీ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న బాపిరాజు

• బాధితులకు ప్రభుత్వ సాయం

తాడేపల్లిగూడెం రూరల్ : ఆరోగ్యశ్రీలోకి రాని వ్యాధులకు గురైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రభుత్వ సాయం ఎల్లప్పుడూ అందిస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. స్థానిక ఆయన క్యాంపు కార్యాలయంలో జువ్వలపాలెంకు చెందిన పాలూరి చంద్రావతికి సంబంధించి బంధువులకు రూ.లక్ష ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్‌ను ఆయన బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా బాధితులందరికీ ప్రభుత్వ సాయం అందిస్తున్నామన్నారు. ఎవరైనా ఆరోగ్యశ్రీలోకి రాని వ్యాధులకు సంబంధించి బిల్లులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే వారికి ఖర్చు చేసిన సొమ్ము వస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముళ్లపూడి కృష్ణమోహన్, పెదతాడేపల్లి సొసైటీ అధ్యక్షుడు చింతా సుధాకర్, టీడీపీ నాయకులు బొడపూడి రఘు తదితరులు పాల్గొన్నారు.

200 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

తాడేపల్లిగూడెం రూరల్ : స్వయం ఉపాధి సోపానం ద్వారా దరఖాస్తు చేసుకున్న 200 మంది అభ్యర్థులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ, వికలాంగ కార్పొరేషన్‌ల ద్వారా దరఖాస్తు చేసుకున్న రామన్నగూడెం, పెదతాడేపల్లి గ్రామాల అభ్యర్థులకు పెదతాడేపల్లి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో ఎంపీడీవో వీవీ రామాంజనేయ శర్మ, టీడీపీ మండలాధ్యక్షుడు కొరశిఖ మునేశ్వరరావు, సర్పంచ్‌లు ముళ్లపూడి కృష్ణమోహన్, కొండేపూడి బుజ్జియ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయొద్దు

పెంటపాడు ఎస్ఐ సుబ్రహ్మణ్యం


సమావేశంలో మాట్లాడుతున్న పెంటపాడు ఎస్ఐ సుబ్రహ్మణ్యం

ప్రత్తిపాడు (పెంటపాడు) : ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేసుకోకుండా సక్రమంగా వినియోగించుకోవాలని ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రత్తిపాడు ఎస్సీ కాలనీలో బుధవారం పౌరహక్కుల సమావేశాన్ని సర్పంచ్ వీర్లవెంకట పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతీ ఒక్కరూ చదువుపై ప్రత్యేక శ్రద్ధను కనపర్చాలన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, డీటీ అనురాధ, గూడెం తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల కృష్ణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి రమేష్, బండి బలుసులరావు, వీఆర్వో పద్మ తదితరులు పాల్గొన్నారు.

• పరిటాల రవి సేవలు మరువలేనివి

ప్రత్తిపాడు (పెంటపాడు) : రాష్ట్రమంత్రిగా, తెలుగుదేశంపార్టీ నాయకుడిగా పరిటాల రవి చేసిన సేవలు మరువలేనివని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. ప్రత్తిపాడులో బుధవారం పరిటాల రవి 60వ జయంతి సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గూడెం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల కృష్ణ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్నా రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

'పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

మౌంజీపాడు (పెంటపాడు) : పాడి రైతుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. మౌంజీపాడులో బుధవారం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాతూరి మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు సలహాలు పాటించి అధిక పాలదిగుబడి సాధించాలన్నారు. క్రమం తప్పకుండా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు కిషోర్, వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ

తాడేపల్లిగూడెం రూరల్ : సేంద్రియ వ్యవసాయంపై చినతాడేపల్లిలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఏవో బి.రాజారావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహణ, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమం, తాడేపల్లిగూడెం డివిజన్‌లో ఎంపీఈవోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని వివరించారు. కార్యక్రమానికి ఏలూరు రైతు శిక్షణ కేంద్రం ప్రతినిధులు, ఏడీఏ మురళీ కృష్ణ హాజరవుతారని తెలిపారు.


సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, ఎంపీటీసీ సతీష్‌కుమార్

చిన్నారులను అంగన్‌వాడీలకు పంపించాలి

పెంటపాడు : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకోవాలని తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్ అన్నారు. పెంటపాడులోని 113 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణవేణి, సతీష్‌కుమార్ మాట్లాడుతూ 3 సంవత్సరాలు దాటిన చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరుణకుమారి, ఆయా నీరజ తదితరులు పాల్గొన్నారు.

• వైభవంగా జ్యోతిర్లింగార్చన

తాడేపల్లిగూడెం రూరల్ : లక్ష్మీపుర అగ్రహారంలో ఏర్పాటు చేసిన గణనాథుడి ఉత్సవ పందిట్లో బుధవారం జ్యోతిర్లింగార్చన వేడుకగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని దీపాలంకరణ చేశారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని అలంకరించారు. కార్యక్ర మంలో మైలవరపు సత్యనారాయణ, నాగాబత్తుల సుబ్రహ్మణ్యం, బసివిరెడ్డి శ్రీనివాసరావు, ఇనుకుర్తి రమేష్, పొప్పొ పృల వెంకటేష్, బసివిరెడ్డి పాండురంగ, మంచాల శివయ్య ఆధ్వర్యం వహించారు.


జ్యోతిర్లింగార్చన దృశ్యం

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
„ అర్బన్	: 9912838999
„ టౌన్	: 9966977066
„ రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	అన్నాబెల్లీ
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	ఆనందో బ్రహ్మ
వెంకట్రామా	అర్జున్‌రెడ్డి
శ్రీపద్మజ	నక్షత్రం



ఆదమరిస్తే ఇక అంతే సంగతి....

కాళ్ళ : దొడ్డనపూడి ఆర్ అండ్ బీ రోడ్డు పలుచోట్ల ప్రమాదభరితంగా మారింది. కల్వర్టులు ఉన్న చోట రోడ్డు కోతకు గురవుతున్నా ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయాల్లో ఏ మాత్రం వాహనం అదుపు తప్పి బోదెలోకి పడిపోవలసిందే. కాళ్ళ నుంచి దొడ్డనపూడి గ్రామం వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం సమీపంలో కల్వర్టు కోతకు గు రైంది. అండఅండలుగా కాలువలోకి జారిపోతుంది. ఇటీవల పలువురు వాహనదారులు రాత్రి సమయాల్లో ఈ కల్వర్టు వద్ద పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రమాదభరితంగా ఉన్న కల్వర్టుల వద్ద ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలని గ్రామప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.



కోతకు గురవుతున్న దొడ్డనపూడి ఆర్ అండ్ బీ రోడ్డు

కాళ్ళకూరు వేంకన్న హుండీ ఆదాయం రూ. 12.91 లక్షలు



కాళ్ళ : జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన కాళ్ళకూరు గ్రామంలోని స్వయంభూ శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం నాడు హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు, ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధరరావులు హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈ హుండీ లెక్కింపులో రూ.12,91,404 ఆదాయంగా వచ్చిందని ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

ఉద్యోగి స్వరం



ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

ముక్కు సత్యనారాయణ, హెచ్‌ఎం, జడ్పీ హై స్కూల్, ఎన్‌ఆర్‌పీ అగ్రహారం

'నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలి. ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి. ఉపాధ్యాయులకు పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు తక్షణమే చెల్లించాలి. వారి సమస్యలను పరిష్కరించాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదు. ఈ ప్రభావం విద్యాబోధనపై పడకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంకోసం నాణ్యత కలిగిన బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారి కోసం ప్రత్యేకంగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకోవాలి.'

● కాళ్ళ



సిద్ధాపురం గ్రామంలో బలరాముని జయంతి సందర్భంగా నాగలికి, ఆవులకి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా బలరామ జయంతి

సిద్ధాపురం (ఆకివీడురూరల్) : బలరాముని జయంతి సందర్భంగా సిద్ధాపురం గ్రామంలోని శ్రీకోదండ రామస్వామి వారి ఆలయంలో బలరాముని చిత్ర పటానికి, నాగలి, ఆవులకు ఆలయ అర్చకుడు త్రినాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయానికి అత్యవసరమైన నాగలి, ఆవులను పూజించడం ప్రస్తుతం గ్రామీణులు కూడా మరిచి పోయారని, కనీసం బలరాముని జయంతి సందర్భంగా వాటికి పూజలు చేయడం ద్వారా ప్రజలకు, వ్యవసాయానికి మేలు జరుగుతుందని ఉద్దేశ్యంతో పూజలు నిర్వహిస్తున్నట్లు రైతులు చిదానంద మూర్తిరాజు, కలిదిండి సీతాపతిరాజు, చెంపాటి సత్యనారాయణరాజు తదితరులు పేర్కొన్నారు.

పెన్నాడ ఆలయంలో చోరీ

పాలకోడేరు : పెన్నాడ గ్రామంలోని వరాల నాగకన్యమ్మ అమ్మవారి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో చోరీ జరిగిందని స్థానికులు బుధవారం తెలిపారు. అమ్మవారి హుండీలో ఉన్న సుమారు రూ.8వేలు నగదు, ముక్కుపుడక, నొత్తు, శఠగోపం, పూజా సామాగ్రి వస్తువులను అపహరించుకుపోయారని స్థానికులు తెలిపారు.



శృంగవృక్షంలో చంద్రన్న రైతుక్షేత్రంలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

జీవరసాయన ఎరువుల వాడకం మేలు

● ఏడీఏ ఎన్. శ్రీనివాసరావు సూచన

పాలకోడేరు : జీవరసాయన ఎరువుల వాడకం అటు రైతులకు, ఇటు ఆహార ధాన్యాల వినియోగదారులకు ప్రయోజనకరమని ఏడీఏ ఎన్. శ్రీనివాసరావు అన్నారు. శృంగవృక్షం గ్రామంలో సర్పంచ్ దుర్గాదీప్తికృష్ణంరాజు అధ్యక్షతన గ్రామంలో చంద్రన్న రైతుక్షేత్రం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఐదు రకాల జీవరసాయన ఎరువులను రైతులకు రాయితీతో అందిస్తున్నట్టు తెలిపారు. రైతులంతా వాటిని సద్వినియోగపరుచుకుని ప్రయోజనం పొందాలన్నారు. ఈ ఎరువులు పంటపొలాల్లో తగిన పోషకాలను అభివృద్ధి చేస్తాయని, తద్వారా దిగుబడి పెరుగుతుందన్నారు. అలాగే వేపపిండి, వేపనూనె, సూడోమోనాస్ తదితర జీవరసాయన ఎరువులు రైతులకు మేలు చేకూరుస్తాయని, అధికారుల సూచనలతో పంట సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు కనకరాజు, వ్యవసాయాధికారి జయవాసుకి పాల్గొన్నారు.



గరగపర్రు దళితులతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ

దళితులకు న్యాయం చేయాలి

పాలకోడేరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అధికారికంగా ప్రభుత్వ అధికారులు ప్రతిష్ఠించడానికి ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ ప్రశ్నించారు. గరగపర్రులో న్యాయపోరాటానికి దళితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం దీక్షా శిబిరానికి చేరుకుని మద్దతును తెలియచేశారు. ఈ సందర్భంగా జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దళితులందరూ సాంఘిక బహిష్కరణకు గురైతే కొంతమందికి మాత్రమే నష్టపరిహారం చెల్లించి అధికారులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మిగిలిన 45కుటుంబాల వారికి తక్షణ నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు కోలమూరులో ఉచిత వైద్య శిబిరం

ఉండి: ఉండి మండలం కోలమూరు గ్రామంలో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత చెవి ముక్కు గొంతు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు హరినాథ్‌రాజు, కాగిత మహంకాళి, మాజీ అధ్యక్షుడు రుద్రరాజు నరసరాజు తెలిపారు. గురువారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గణపవరం, నిడమర్రు మండల పీఎంపీ యూనిట్ ఆధ్వర్యంలో ఉండి లయన్స్ క్లబ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రముఖ ఈఎన్‌టీ వైద్యుడు ఎం. రామకృష్ణ వైద్యసేవలను అందిస్తారని తెలిపారు.

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	అర్జున్ రెడ్డి
వెంకటలక్ష్మి	ఆనందోబ్రహ్మ
సంగీత	వి.ఐ.పి
శ్రీవెంకట గంగారత్నం	ఫిదా



జక్కరంలో వినాయకుని ఊరేగిస్తున్న దృశ్యం

వైభవంగా చవితి ఉత్సవాలు

కాళ్ళ : వినాయకచవితి సందర్భంగా పలు గ్రామాల్లో ఊరేగింపులు, నిమజ్జనాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. చిన్నలు, పెద్దలు కూడా వినాయకుని ఊరేగింపులో పాల్గొనడంతో పాటు ఉత్సాహంగా చిందేశారు. జక్కరం, దొడ్డనపూడి, కాళ్ళ, పెదఅమిరం గ్రామాల్లో వినాయకుల ఊరేగింపులతో పాటు వివిధ విచిత్రవేషధారణలు, శక్తివేషాలు, తీన్‌మార్ డప్పులతో నిర్వహించారు. ఇవి పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామాల్లోని మహిళలు వినాయకులకు పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు రాకుండా పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు.



గొల్లలకోడేరులో నిమజ్జనోత్సవాలు

పాలకోడేరు : వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని 5వ రోజైన బుధవారం నాడు వినాయకుడిని ఘనంగా నిమజ్జనాలు చేశారు. ఐదు రోజుల పాటు వినాయకుడికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామమంతా వినాయకుడిని ఊరేగించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అందరం ఒక్కటే అన్నట్టుగా ఒకరికొకరు రంగులు చల్లుకుని, మొహాలకు రంగులు అద్దుకుని గణేష్ మహరాజ్‌కి జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. గొల్లలకోడేరు గ్రామంలో ఈ సందడి మరింత ఎక్కువగా ఉంది. గొల్లలకోడేరులో బీడులో ఏర్పాటు చేసిన వినాయకుడికి వార్డు మెంబర్లు ఖాజా వీరాస్వామి, కొల్లి దుర్గసాయికుమార్, కరోతి సత్యనారాయణ తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం చేశారు. కోయడ్యాన్స్‌లు, బుట్టబొమ్మలు, కాళిక వేషధారణ, డప్పుల వాయిద్యాల నడుమ గ్రామాల్లో యువత సందడి చేశారు.

కలువపూడి సొసైటీకి వరుసగా ఎనిమిదోసారి జిల్లాస్థాయి సహకార అవార్డు

కాళ్ళ : కలువపూడి సొసైటీకి జిల్లాస్థాయి సహకార అవార్డు గత 8సంవత్సరాలుగా వరుసగా సాధించడం విశేషం. సహకార సిబ్బంది సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. కలువపూడి సొసైటీలో 2016-17సంవత్సరానికి సంబంధించి సహకార బ్యాంకు ద్వారా ఇచ్చిన అప్పులు నూరు శాతం వసూలు చేసింది. దీనితో జిల్లా సహకార బ్యాంకుకు అన్నిరకాల అప్పులు నూరు శాతం చెల్లించారు. అదే విధంగా సొసైటీ ద్వారా తీసుకున్న బకాయిలను నూరు శాతం వసూలయ్యాయి. దీంతో జిల్లాస్థాయి సహకార అవార్డును కలువపూడి సొసైటీ సొంతం చేసుకుంది. 8సంవత్సరాలుగా కలువపూడి సొసైటీ సహకార జిల్లాస్థాయి అవార్డును అందుకోవడం అభినందనీయమని సొసైటీ అధ్యక్షుడు మంతెన రామరాజు(రాంబాబు), కార్యదర్శి కనుమూరి నరసింహరాజు(మణి) తెలిపారు.

వైభవంగా ఉత్సవాలు

ఉండి:ఉండి సాలిపేటలో కొలువైయున్న శ్రీసిద్ధివినాయక స్వామివారి 55వ వార్షిక మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం స్వామివారిని హంసపై ఊరేగింపు జరిపారు. ఈ నెల 25నుంచి స్వామివారి కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు తెలిపారు



ఉండిలో గణపతిని హంస వాహనంపై ఊరేగిస్తున్న చిత్రం

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు





కట్లా-బొచ్చె	రూ.104=00	వనామి రొయ్య ధర కేజీలో	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే ధ్యేయం..

● పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే శివరామరాజు

ఉండి: తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకం నియోజకవర్గంలోని ప్రతీ కుటుంబం అందుకోవాలని ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. బుధవారం ఉండి మార్కెట్ యార్డులో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నవ్యాంధ్రప్రదేశ్ అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. సీఎంను స్ఫూర్తిగా తీసుకుని ఉండిని స్మార్ట్ నియోజకవర్గంగా అన్ని రంగాల్లోను అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. దీనిపై రాజధానిలో రెండురోజులపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని, ఆ సమావేశానికి హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతమయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని శివరామరాజు సూచించారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో వచ్చే నెల 3వ తేదీనాటికి ప్రత్యేక సర్వే పూర్తవుతుందన్నారు. అలాగే ఇప్పటికే సుమారుగా 2లక్షల మొక్కలను ప్రజలకు అందించామని, పచ్చదనం పరిశభ్రత, ఆరోగ్యమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివరామరాజు



హాజరైన నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు

స్వచ్ఛందంగా ప్రజలు జెండాలతో ఆహ్వానించాలి

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ప్రతీ ఇంటికి వెళ్ళి వారి సమస్యలను తెలుసుకుంటామని ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇష్టపూర్వకంగా ప్రజలు ఇంటి వద్ద జెండా పెట్టుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో ఉండి, ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు మండలాల పార్టీ అధ్యక్షులు జుత్తుగ శ్రీను, మోటుపల్లి ప్రసాద్, గుండాబత్తుల నాగేశ్వరరావు, కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివ రాజు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, ఉండి, ఆకివీడు జడ్పీటీసీలు కరిమెరక తులసి, మన్నె లలితాదేవి, ఎంపీపీ తాతపండు, వైస్ చైర్మన్ జుత్తుగ నాగరాజు, రామరావు, అడ్డాల పద్మావతి, పొత్తూరి వెంకటేశ్వరరాజు, గ్లోరి బాబు, కట్టా గంగాదరరావు, కాగిత మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ..

ఆకివీడు : ప్రస్తుతం విద్యార్థులకు ప్రభుత్వ పథకాలతో పాటు దాతల సహకారం మెండుగా ఉందని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల రాజరాజేశ్వరి అన్నారు. స్థానిక పదిహేనో వార్డులోని ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు సంబంగి జగన్ (డీలక్స్) ఆర్థిక సహకారంతో బుధవారం నోట్ పుస్తకాలను అందజేశారు. రాజేశ్వరి మాట్లాడుతూ పూర్వం విద్యార్థులు చదువుకోవడానికి చాలా ఇబ్బందులెదుర్కొనేవారని, పాఠశాలలు కూడా తక్కువ సంఖ్యలో ఉండేవన్నారు. నేడు ప్రతీ గ్రామంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్య నందిస్తున్నారన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భావి భారత పౌరులుగా ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది చేబ్రోలు శ్రీనివాసు, పెద్దిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న చిత్రం

ముగిసిన ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

ఉండి: నిరుద్యోగ యువతకు ప్రత్యేకంగా ఉపాధి అందించాలనే ధ్యేయంతోనే ప్రభుత్వం ఉపాధి సోపానం ద్వారా వివిధ లోన్లు మంజూరు చేస్తోందని మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు జుత్తుగ శ్రీను అన్నారు. బుధవారం ఉండి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు ముగిశాయి. చివరిరోజు ఆకివీడు డీసీసీబీ వారి ఆధ్వర్యంలో రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జుత్తుగ శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా యువతను, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రుణాలు అందిస్తోందన్నారు. వీటిని అర్హులైన వారంతా తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉండి నియోజకవర్గంలోని ఉండి, ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు మండలాలకు అవసరమైన సోపానం రుణాలను ఎమ్మెల్యే శివరామరాజు తీసుకునిరావడం జరిగిందన్నారు. ఆయా బ్యాంక్ మేనేజర్లు సహకరించాలని ఆయన కోరారు.



ఉండిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న చిత్రం

'మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలి'

ఉండి : ఈనెల 31న విజయవాడలో సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలినీయం మార్చ్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జీవీ రామారావు పిలుపునిచ్చారు. గురువారం ఉండిలోని శ్రీవెంకటేశ్వర మండల పరిషత్ పాఠశాలలో పీఆర్‌టీయూ ఉండి మండల శాఖ కార్యవర్గం సమావేశం పి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రామారావు మాట్లాడుతూ 10వ పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎం. మధుసూదనరావు మాట్లాడుతూ 398 సర్వీసుకు సంబంధించి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవు సర్వీసు రూల్సు అమలు తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. బదీలీపై వెళ్ళిన ప్రకాశరావును ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు పి. డేనియల్, గుబ్బల నాగేశ్వరరావులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉండిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రామారావు

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆకివీడు : రాష్ట్ర సమస్యలు పరిష్కరించడానికే జనసేన ఉద్భవించిందని జనసేన సేవాదళ్ నియోజకవర్గ నిర్వాహకుడు జిమ్ అనిల్ అన్నారు. పవన్‌కల్యాణ్ జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకుని చేస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం గంగానమ్మకోడు వీధిలో అనాథలకు దుప్పట్లు అందజేశారు. అనిల్ మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ వద్దకు వెళితే.. ఎలాంటి సమస్యలైనా పరిష్కారం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, బాలు, సుబ్బారావు, చరణ్, బాబి, సాయి పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న జనసేన సేవాదళ్ సభ్యులు

ఘనంగా నిమజ్జనాలు

ఆకివీడు: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిమజ్జనాలు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిర్వాహక కమిటీలు డప్పులు-గరకలతో ఊరేగింపులు నిర్వహించి వెంకయ్య వయ్యేరు కాలువలో నిమజ్జనాలు నిర్వహించారు. స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానం వీధిలో పదమూడో వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన గణేశుడి ప్రతిమను భారీగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. కమిటీ నిర్వాహకులు జంగారెడ్డి సుబ్బారెడ్డి, సుదర్శన్ చక్రధర్, ఆచార్యులు, రాకుర్తి హరనాథ్, వూరా శ్రీను, సన్నిధి కృష్ణ, పంచకర్ల రఘురాం, మణికంఠ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో కొనసాగుతున్న పందుల నిర్మూలన చర్యలు

ఆకివీడు: గ్రామ పంచాయతీ పరిధిలో రెండవ రోజు పందులను నాటు తుపాకులు-కర్రలతో హతమార్చారు. కార్యదర్శి ఎన్. ఠాగూర్ మాట్లాడుతూ గ్రామంలో పందుల పెంపకం దారులు ఉండడంతో, కొన్ని ప్రాంతాల్లో అవి పెరిగిపోయి విచ్చలవిడిగా తిరుగుతూ పారిశుధ్య సమస్యకు కారణమవుతున్నాయన్నారు. పెంపకం దారులను హెచ్చరించినా పరిస్థితి మారకపోవడంతో... గ్రామాభివృద్ధి-శానిటేషన్-ఆరోగ్యాలపై దృష్టిసారించి పందులను నిర్మూలిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో పందులు కనబడకుండా చేయాలనే ఉద్ధేశంతో కనిపించితే కాల్చివేత కార్యక్రమం చేపట్టామన్నారు. మంగళవారం-340, బుధవారం-355 పందులను హతమార్చడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అంతా సహకరించాలన్నారు.

'దళితపేటలో సమస్యలను పంచాయతీ పట్టించుకోవడంలేదు..'

ఆకివీడు : దళితపేటలో సమస్యలు పంచాయతీ పట్టించుకోవడంలేదని ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ అన్నారు. స్థానిక పెదపేటలోని ప్రజలు బుధవారం తన దగ్గరకు వచ్చి సమస్యలు తెలపడంతో వెళ్ళి పరిశీలించానన్నారు. పాలకవర్గం చేపట్టి నాల్గు సంవత్సరాలు దాటుతున్న పేటలో రహదారి వేయలేదని, తాగునీరు, కరంటు, శానిటేషన్, డ్రైనేజీ తదితర సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ఎస్సీ-ఎస్టీ నిధులు దారిమళ్ళిస్తున్నారన్నారు. సమస్యలు శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్ళతానన్నారు.

ఉచిత దంత వైద్య పరీక్షలు

నిడమర్రు: దంతాలను పరిరక్షించుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె. రవిబాబు పేర్కొన్నారు. బుధవారం పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విష్ణు దంత వైద్య కళాశాల ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గణపవరం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 400 మంది పిల్లలకు దంత వైద్యులు పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు బ్రెష్‌లు, టూత్‌పేస్ట్ అంద జేశారు. లయన్స్ రీజనల్ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్, ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. హెచ్ఎం శ్రీరామచంద్రమూర్తి, ఉప సర్పంచ్ సింహాచలం, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగి స్వరం



కార్యదర్శులకు 'ఇన్‌చార్జి'ల భారం తగ్గించాలి

డి. సునీల్‌రాజు, ఉపాధ్యక్షుడు, మండల కార్యదర్శుల సంఘం

గ్రామ పంచాయతీల వ్యవస్థ నిర్వీర్యం అయిపోతోంది. ఒక్కో గ్రామానికి ఒక్కో కార్యదర్శి ఉండాల్సి ఉండగా ఒకే కార్యదర్శి 3 లేక 5 పంచాయతీలకు ఇన్‌చార్జులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల పని భారం పెరిగి, విధి విధానాలలో చురుగ్గా పనిచేసేందుకు ఇబ్బంది కరంగా మారింది. తక్షణం ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టులను భర్తీ చేస్తే పంచాయతీలు కూడా అభివృద్ధి పథంలో సాగుతాయి. కార్యదర్శులకు కూడా అధిక శ్రమ నుంచి విముక్తి లభించి వారి బాధ్యతలు సక్రమంగా నెరవేర్చగలుగుతారు.

● గణపవరం

పంచాయతీ కార్యాలయంలో చోరీకి యత్నం

గణపవరం: వెంకట్రాజపురం పంచాయతీ కార్యాలయంలో చోరీకి యత్నం జరిగింది. మంగళవారం రాత్రి తాళాలు పగుల కొట్టి లోనికి ప్రవేశించి కార్యాలయలో నగదు, విలువైన వస్తువులు లభించకపోవడంతో కంప్యూటర్‌ను నాశనం చేసినట్టు గణపవరం పోలీసులు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఆనందో బ్రహ్మ
కుమారి	అర్జున్

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక



యథేచ్ఛగా కంకర తరలింపు...

కాలువ గట్టుపై కంకర చోరీ
తాడిపూడి కాల్వ ప్రారంభమైతే ముప్పే అంటున్న రైతులు

భీమడోలు: మండలంలోని అంబరుపేట పంచాయతీ పరిధిలో కొండ్రెడ్డి నగర సమీపంలోని తాడిపూడి కాలువగట్టుపై నిబంధనలకు విరుద్ధంగా కంకర తవ్వుకుపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అంబరుపేట, కొండ్రెడ్డి నగర్‌లో కంకర వ్యాపారం చేసే ఒక వర్గం దీనికి పాల్పడుతోందన్న ఆరోపణలున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తాడిపూడి కాలువగట్టు తవ్వి సంబంధిత వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో కాలువగట్టు బలహీన పడి ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని అంబరుపేట వద్ద తాడిపూడి కాలువ ప్రారంభమైతే గండ్లు పడి ఆ నీరంతా తమ పొలాలపైకి వచ్చి ముంపునకు గురవుతాయని ఇక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గతంలో రైతులు మీ కోసంలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. బుధవారం ఈ మేరకు గ్రామస్తుడు రుద్రబాబు అనే రైతు కాలువగట్టును తవ్వుతున్న విషయాన్ని భీమడోలు తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళారు. తహసీల్దార్ రవికుమార్, వీఆర్వోలు తాడిపూడి కాలువ సమీపంలోకి చేరుకుని పరిశీలించగా సమాచారం తెలుసుకున్న సంబంధిత వ్యక్తులు వాహనాలతో పరారైనట్లు అధికారులు తెలిపారు.

కఠిన చర్యలు తప్పవు: తహసీల్దార్ రవికుమార్

అంబరుపేట కంకర క్వారీల్లో, తాడిపూడి కాలువతోపాటు పోలవరం కుడికాలువ గట్లపై ఉన్న గ్రావెల్‌ను నిబంధనలకు విరుద్ధంగా తరలించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలు సీజ్ చేస్తామని తహసిల్దార్ రవికుమార్ హెచ్చరించారు.



నారాయణపురంలో విఘ్నేశ్వరుని దర్శించుకున్న మంత్రి మాణిక్యాలరావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం



ఉంగుటూరులో స్వామివారి ఊరేగింపు

విఘ్నేశ్వరునికి మంత్రి మాణిక్యాలరావు పూజలు

ఉంగుటూరు: మండలంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు నారాయణపురంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న చవితి పూజలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఉంగుటూరులో చవితి ముగింపు ఉత్సవాల్లో భాగంగా పలు చోట్ల స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా బాణా సంచా, మేళతాళాలతో స్వామివారిని ఊ రేగించారు. కైకరం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలలో బాగంగా 21 రకాల పండ్ల రసాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యశ్య సంఘం జిల్లా అదనపు కార్యదర్శి కోనా శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

గణపవరం: గణపతి మహోత్సవాల సందర్భంగా గణపవరంలో బుధవారం ఊరేగింపు నిర్వహించారు. గణపవరం బస్టాండ్ సమీపంలో చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా తీన్‌మార్ డప్పులు, బాణాసంచాతో స్వామివారిని ఊరేగించి వెంకయ్య వయ్యేరులో నిమజ్జనం చేశారు.

నిడమర్రు: చవితి ఉత్సవాలు మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సిద్ధాపురంలో చవితి ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహించడం బాగుందని గ్రామసభ్యులు చెబుతున్నారు. బుధవారం జరిగిన అన్నసమారాధనలో 2 వేల మంది పాల్గొని స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించారు.



స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులు

వేలాదిగా అభ్యర్థులు : ఇంటర్వ్యూ వాయిదా

నిడమర్రు: బుధవారం డీసీసీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో 50 యూనిట్లకు సంబంధించి దరఖాస్తులు 4 వేలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులంతా ఉదయం 10 గంటలకే ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో నిబంధనలు ప్రకారం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో బయోమోట్రిక్ విధానంలో వేలి ముద్రలు వేసే అవకాశం కూడా లేకపోయిందని చెబుతున్నారు. 3 వేల మంది అభ్యర్థులు ఒక్కసారిగా రావడంతో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పంపించారు. త్వరలోనే అభ్యర్థులకు మరో తేదీ ప్రకటిస్తామని తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తగిన ఏర్పాట్లు చేయలేదని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేశారు.

కాపులను బీసీల్లో చేరిస్తే నష్టపోతాం
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

ఉంగుటూరు: కాపులను బీసీల్లో చేరిస్తే తాము ఆర్థికంగాను, సామాజికంగాను నష్టపోతామని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు అన్నారు. బుధవారం చేబ్రోలులో జరిగిన బీసీ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపులు బీసీలకంటే ఉన్నత స్థాయిలో ఉన్నారని, అందుకే వారు రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదంటున్నారని, దీనివల్ల బీసీ రిజర్వేషన్‌లకు విఘాతం కల్గుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వర్ధనపల్లి కాశి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఈడు మురళీకృష్ణ, ఉంగుటూరు నియోజవర్గ బీసీ విభాగం అధ్యక్షుడు నల్లా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వాసుబాబు పరామర్శ

నిడమర్రు: వైసీపీ నిడమర్రు మండల కన్వీనర్ శంకు శశి కుమార్ నాయనమ్మ శంకు మంగతాయారు గ్రామానికి పలు సేవలందించారని వైసీపీ సమన్వయకర్త పుప్పాల వాసుబాబు నివాళులర్పించారు. మంగతాయారు ఇటీవల మృతి చెందడంతో బుధవారం ఆమె కుటుంబ సభ్యులకు వైసీపీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగతాయారు గ్రామ ఉప సర్పంచ్‌గా వార్డు మెంబర్‌గా పని చేశారు. గ్రామ సర్పంచ్‌గా పని చేసిన శంకు శేషగిరిరావు ఈమె కుమారుడు.

గాయపడిన బాలుడి మృతి

ఉంగుటూరు: జాతీయ రహదారిపై చేబ్రోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లపాడు గ్రామానికి చెందిన లంకా వెంకటేష్ అతని పిల్లలు మొయ్యేరు నుంచి స్వగ్రామం వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌ను ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీ కొంది. వెంకటేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆతని కుమారుడు సుమంత్ (13) చికిత్స పొందుతూ మృతి చెందాడు. చేబ్రోలు ఎస్ఐ తాడి నాగ వెంకట్రాజు ఆధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సుమంత్ మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబీకులకు మృతదేహాన్ని అప్పగించారు. కాగా సుమంత్ కైకరం ఎస్టీ బాలుర వసతి గృహంలో ఉంటూ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్నాడు. అతని మృతికి సంతాప సూచకంగా బుధవారం కైకరం హైస్కూల్‌కు సెలవు ప్రకటించినట్లు హెచ్ఎం ఎస్. మోహన్‌రెడ్డి తెలిపారు.

అందరూ మొక్కలు నాటాలి

అప్పన్నపేట(గణపవరం): స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములులై మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏళ్ళ సుబ్బారావు అన్నారు. మంగళవారం అప్పన్నపేట, మల్లపురాజుపేట గ్రామాల్లో మొక్కలు నాటారు. సర్పంచ్ ఏళ్ళ కళ్యాణి, కార్యదర్శి జి.వీరభద్రరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జనసేన సేవాదళ్ దుప్పట్ల వితరణ

సీహెచ్ అగ్రహారం(గణపవరం): గణపవరం మండల జనసేన సేవాదళ్ వారోత్సవాలలో భాగంగా బుధవారం చిలకంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో జనసేన కార్యకర్తలు, సేవాదళ్ సభ్యులు ప్రజల్లో మమేకమై ముందుకు సాగుతున్నామన్నారు. సీహెచ్ అగ్రహారంనకు చెందిన జనసేన కార్యకర్తల సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల సేవాదళ్ కార్యకర్తలు, నాయకులు తోట పవన్, చెన్నెం ఆనంద్, సర్పంచ్ ఏసు తో పాటూ సిహెచ్ అగ్రహారంనకు చెందిన కార్యకర్తలు, తాటిపాక విష్ణు, టి.కొండయ్య, అడ్డగర్ల అన్నమయ్య, కత్తి శ్రీను, ఎం.బాలాజీ, ప్రసాద్, తోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.